సమావేశము - III
వాల్యూము - II
నెం. 1

వెల : రూ. 8-50
17 మార్చి , 2015
మంగళవారము,
(శక సం. 1936,
ఫాల్గుణం - 26)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

### <u>విషయ సూచిక</u>

పేజి నెం.


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వా|గ్రూప సమాధానములు ... 01

2. ప్రత్యేక ప్రస్తావన ... 16

3. 2015-16 సంవత్సరపు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ (కొనసాగింపు) ... 17

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా. వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (మూడవ సమావేశము - ఏడవ రోజు)

## మంగళవారం, మార్చి 17, 2015

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది
గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

మిస్టర్ ఛైర్మన్‌ః ప్రశ్న నెం. 504 హోం శాఖ మంత్రిగారు .

### ట్రాఫిక్ నిర్వహణ

ప్రశ్న నెం.504 (51) శ్రీ పూల రవీందర్ : గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) రాష్ట్రంలో సమర్థవంతమైన ట్రాఫిక్ నిర్వహణ కోసం ఆధునిక విధానాలను అనుసరించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన హోం శాఖ మంత్రి (శ్రీనాయిని నర్సింహా రెడ్డి గారు) (అ) అవునండీ.

(ఆ) (i) హైదరాబాదులోని బషీర్‌బాగ్ పోలీసు కమీషనరేటు కార్యాలయం వద్ద గల "ట్రాఫిక్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (టిసిసి) నుండి ఆన్‌లైన్ నియంత్రణతో కూడిన హైదరాబాదు ట్రాఫిక్ సమగ్రనిర్వహణా వ్యవస్థా ప్రాజెక్టు (హెచ్-టిఆర్ఐఎం ఎస్)కు చెందిన (221) ట్రాఫిక్ సిగ్నళ్ళు నిర్వహణలో ఉన్నాయి. ఎటువంటి ఆటంకాలు లేకుండా ట్రాఫిక్ సాఫీగా సాగడానికి ప్రధాన రోడ్లపై కూడళ్ళు, ఫ్లై ఓవర్ల వద్ద మల్టిపుల్ రోడ్డువేల కోసం జిహెచ్ఎంసి కూడా ప్రణాళికలను అభివృద్ధి పరుస్తున్నది.

(ii) రవాణా రహదారులపై అడ్డంకిగా ఉన్నట్టి మసీదులు/ఆలయాలు ఇతర మతపరమైన నిర్మాణాలను సామాజిక, మతపర మైన సంస్థలను సంప్రదించిన మీదట జిహెచ్ఎంసి మరోచోట పునర్ నిర్మించాల్సిన అవసరం ఉన్నది. ప్రభుత్వం ఈ విషయంపై నిర్ణయం తీసుకుంటుంది. ఆటోమేటెడ్ ట్రాఫిక్ చలాన్ నిర్వహణా వ్యవస్థ, ఓవర్ స్పీడింగ్ డిటెక్షన్, తప్పుదారిలో డ్రైవింగ్ డిటెక్షన్ నిర్వహణా వ్యవస్థను ప్రారంభించాలని ప్రతిపాదించడమయింది.

శ్రీ పూల రవీందర్ (ఉపాధ్యాయుల నియోజకవర్గం వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ): అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో మొత్తం ట్రాఫిక్ సమస్య ఎంతుందో, హైదరాబాద్ నగరంలో దానికి రెట్టింపు ట్రాఫిక్ సమస్య ఉంది. ఇది ఇప్పటికిప్పుడు తొమ్మిది నెలల్లో పుట్టుకువచ్చిన సమస్యనైతే కాదు. 50 సంవత్సరాల క్రితం ఆనాటి ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకొని వేసిన రోడ్లు ఇప్పటివరకు కూడా రోడ్ల వెడల్పు కార్యక్రమం పెద్దగా జరగకపోవడం. అన్ని మతాలకు చెందిన ప్రార్థనా మందిరాలు రోడ్లమీద అక్కడక్కడ మనం చూస్తున్నాము. ఏమాత్రం అవకాశం ఉన్నా వివిధ రకాల మత పెద్దలను కూర్చోబెట్టి వారికి నచ్చజెప్పి వాటిని ఇతర విశాలమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసి ప్రభుత్వమే రోడ్ల వెడల్పు, ఫ్లైఓవర్లు మరియు స్కైవేలు ఏర్పాటు చేయాలని మీద్వారా గౌరవ మంత్రి వర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. హైదరాబాద్‌లో ఉన్న ప్రజల యొక్క జీవన పరిస్థితి 50శాతం ట్రాఫిక్‌లోనే గడచిపోతుంది. అందులో ఏ ఒక్కరం కూడా అతీతులం కాదు. దయచేసి ట్రాఫిక్ కంట్రోల్ కొరకు ప్రయత్నం చేయాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

డా.కె.నాగేశ్వర్ (పట్టభద్రుల నియోజకవర్గం -మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డిమరియు హైదరాబాద్): అధ్యక్షా, హైదరాబాద్‌లోని కెబిఆర్ పార్కు వద్దకే ఉదయం పెద్దలంతా కూడా వడువ కార్లల్లో వస్తారు. అవన్నీ రోడ్డుకు అడ్డంగా పెడుతున్నారు. సామాన్యుడు లైన్ క్రాస్ అయితే చాలు ఫొటోలు ఇంటికి వస్తాయి. వీరు ఉదయం రెండు, మూడు గంటలు ఓపెన్‌గా పెడుతున్నారు. వీరికి ఫోటోలు పంపరా, ఏంటీ. అంటే ట్రాఫిక్ నిబంధనలు పెద్దలకు వర్తించవా. సామాన్యుడికే వర్తిస్తాయా. అప్పుడప్పుడు పత్రికల్లో మొదటి పేజీల్లో ప్రచురిస్తారు

అయినా కూడా రెస్పాన్స్ లేదు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినప్పుడు ప్రభుత్వం డబ్బులు వసూలు చేస్తున్నారు. ఆ వసూలు చేసిన డబ్బులు ట్రాఫిక్ పునరుద్ధరణకు ఖర్చుపెడుతున్నారా లేదా ప్రభుత్వ ఖజానాకు వెళుతుందా. ఉమ్మడి రాష్ట్రంలో ఇది ప్రభుత్వ ఖజానాకు వెళ్లిపోయేది, ట్రాఫిక్ నిర్వహణకు ఇచ్చేవారు కాదు.

గౌరవ సభ్యులు శ్రీ పూల రవీందర్ గారు అడిగినట్లుగా అన్ని మతాల ప్రార్థనా స్థలాలు రోడ్డుకు అడ్డంగా ఉండడాన్ని హైకోర్టు కూడా తప్పు పట్టింది, వీటిని వెంటనే ఇతర ప్రాంతాలకు మార్చాలని చెప్పింది. దానిపైన ప్రభుత్వం ఎంత తొందరగా కార్యాచరణ మొదలు పెడుతుంది.

శ్రీ ఎం.రంగారెడ్డి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, పెద్ద, పెద్ద కూడళ్లల్లో ఉదాహరణకు జూబ్లీహిల్స్ చౌరస్తా వద్ద నుండి వెళ్లేందుకు సరిగ్గా 45నిమిషాలు పట్టింది. ఆ కూడలి వద్ద రెండు హోటళ్లకు అనుమతులిచ్చారు. అక్కడ వాటికి పార్కింగ్ స్థలం కూడా లేదు. ఆ కార్లన్నీ మొత్తం రోడ్డుకి అడ్డంగా పెడుతారు. ట్రాఫిక్ నియంత్రణ కొరకు అక్కడ కానిస్టేబుల్స్‌నైనా పెట్టరు. అందుకని కనీసం అక్కడ కానిస్టేబుల్స్‌నైనా ఏర్పాటు చేసే ఆలోచన ఏమైనా ఉందా అని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (ఉపాధ్యాయుల నియోజకవర్గం – మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్): అధ్యక్షా, ఛాదర్ ఘాట్ బ్రిడ్జి వద్ద ట్రాఫిక్‌ని నేను చదువుకున్నప్పటి నుండి చూస్తున్నాను. మలక్ పేట్ నుండి ఛాదర్ ఘాట్ బ్రిడ్జ్ వరకు ట్రాఫిక్ జామ్ కాని రోజు ఉండదు. దానికి ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేసే ఆలోచన ప్రభుత్వం వద్ద ఏమైనా ఉన్నదా, లేదా.

అన్ని ప్రాంతాల్లో మెట్రో పనులు జరుగుతున్నాయి కాబట్టి ట్రాఫిక్ జామ్ ఉండవచ్చు. కానీ, మెట్రో పనులు జరగనటువంటి ప్రాంతం బాలానగర్–బోయిన్‌పల్లి మరియు ఖార్ఖానా–తిరుమల్‌గిరి చౌరస్తా. ఈ తిరుమల్‌గిరి చౌరస్తాలో ఎంత నరక యాతనా అంటే, అంత నరక యాతన అవుతుంది. మేము రెగ్యులర్‌గా ఆ ప్రాంతం నుండి వెళ్లేవాళ్లం. దాదాపు పదిహేను నిమిషాలు తప్పనిసరిగా అక్కడ ఆగాల్సి వస్తుంది. అందుకని, ఈ, ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ చేయడానికి ఆధునిక చర్యలు ఏమన్నా చేపడుతున్నారా. లేకపోతే, ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లేమైనా తీసుకుంటుందా తెలపాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బి.వేంకటేశ్వర్లు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, వరంగల్ నుండి ఉప్పల్ వరకు గంటా పదిహేను నిమిషాల్లో వస్తాము. ఉప్పల్ నుండి బంజారా హిల్స్ గానీ, ఎర్రమంజిల్ గానీ రావాలంటే దాదాపు గంటన్నర సమయం పడుతోంది. కాబట్టి ఆయా చోట్ల ఫ్లైవేలు చేసేటువంటి అవకాశం ఏమైనా ఉందా అనే విషయం తెలపాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి (హోం శాఖామాత్యులు): అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ సిటీ జనాభా కోటికి పైగా ఉంటుంది. హైదరాబాద్ శివారు ప్రాంతంలో వేగవంతమైన అభివృద్ధి చెందడం వల్ల జనాభా రోజు, రోజుకూ పెరిగిపోతుంది. అంతే కాకుండా హైదరాబాద్ మరియు హైదరాబాద్ శివారు చుట్టుప్రక్కల ప్రాంతాల్లో వివిధ ప్రభుత్వ రంగ మరియు ప్రైవేటు సంస్థలు, అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ సంస్థలు, బిజినెస్ మేనేజ్‌మెంట్ సంస్థలు, ప్రముఖ ఇంజనీరింగ్, మెడికల్ మరియు ఇతర విద్యా సంస్థలు, పారిశ్రామిక సంస్థలున్నాయి.

హైదరాబాద్ నగరంలో ప్రతిరోజు సుమారు ముప్పై లక్షల వాహనాలు తిరుగుతున్నాయి, అదనంగా ప్రతిరోజు వెయ్యి వాహనాలు చేరుతున్నాయి. అంటే, సంవత్సరానికి దాదాపుగా మూడు లక్షల అరవై వేల వాహనాలు కొత్తగా రోడ్లపైకి వస్తున్నాయి. వీటిలో ఎనభై శాతం మోటర్ సైకిళ్లు, పదిహేను శాతం కార్లు, ఐదు శాతం హెవీ వెహికిల్స్ ఉన్నాయి. ఈ కారణాల వల్ల ట్రాఫిక్ రద్దీ రోజు, రోజుకు పెరిగిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం ట్రాఫిక్ విభాగం ఆధునీకీకరణ కోసం రూ.60.50లక్షలు కేటాయించడం జరిగింది.

మద్యం త్రాగి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలకు గురవుతున్నారు. వాటితో ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారు. వాస్తవంగా ఇట్టి విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్నాము. ఇట్టి వారికి రెండువేల జరిమానా మరియు నెల రోజుల జైలు శిక్ష పడుతుంది. జంట నగరాల్లో 2013–14లో 350కి పైగా యాక్సిడెంట్‌లకు గురై మరణాలు సంభవిస్తే, 2014–15లో ఈ మరణాల సంఖ్య 172గా ఉంది. ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ఇది సాధ్యమైంది. ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ ద్వారా ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను అమలు చేస్తున్నాము. తద్వారా ప్రజలు మరియు పోలీసుల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఉండడానికి ప్రయత్నిస్తున్నాము. ఇప్పటికే ముఖ్యమైన అన్ని కూడళ్లలో పబ్లిక్ అడ్రస్ సంస్థ ద్వారా వాహన దారులకు ట్రాఫిక్ నిబంధనలను, ఛలాన్ల చెల్లింపు, drunk and driving, జైలుశిక్ష జరిమానాలు మొదలగు విషయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల మీద ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూ భాషల్లోను ఎడ్యుకేట్ చేయబడుతోంది.

ట్రాఫిక్ అవగాహన కొరకు ఎగ్జిబిషన్ వ్యాన్లు ఉపయోగిస్తున్నాము. ట్రాఫిక్ జామ్‌లు లేకుండా చేసేందుకు మరియు ట్రాఫిక్ సజావుగా

సాగేందుకు జంక్షన్లలో multiple రోడ్డు మార్గాలను ముఖ్యమైన రోడ్లపై Over road నిర్మాణానికి జిహెచ్ఎంసి సుమారు రూ.1,250.79లక్షలు అంచనా ప్రతిపాదనలు తయారు చేసింది. ఈ ప్రతిపాదనలో ఎల్‌బి నగర్, ఉప్పల్, బాలానగర్, రసూల్‌పురా, కెబిఆర్ పార్కు మరియు చుట్టుప్రక్కల రోడ్లు బహదూర్‌పుర multiple level flyover, Jubilee Hills Road No.45 నుండి దుర్గం చెరువు వరకు కలుపుతూ in orbit mall వరకు ఒక బ్రిడ్జి, Bio-diversity Junction నుండి కూకట్‌పల్లి వరకు మేజర్ కారిడార్ కలవు.

తెలంగాణ రాష్ట్రంలో మిగిలిన ముఖ్య పట్టణాల్లో కూడా ట్రాఫిక్ నియంత్రణకు ఆధునీకీకరణ విధానాలను అమలుపరచడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాము. ముఖ్యంగా ఈమధ్య కొన్ని ప్రతిపాదనలు వచ్చాయి. హెచ్ఎంఆర్ 2014 ట్రాన్స్‌ఫోర్టేషన్ స్టడీ వ్యూహాత్మక రోడ్ల అభివృద్ధి పథకంలో భాగంగా గ్రేటర్ హైదరాబాద్‌లోని అత్యంత ప్రాధాన్యతతో అభివృద్ధి చేయవలసిన వసతులను గుర్తించడం జరిగింది. వాటిలో భాగంగా స్కైవేలు వంద కిలో మీటర్లు, మేజర్ రోడ్లు 348 కిలో మీటర్లు, ఇతర రోడ్లు 1400 కిలో మీటర్ల వరకు గుర్తించడం జరిగింది. Grade savers, flyovers 54 కిలో మీటర్ల వరకు. వీటన్నింటి వసతుల ఏర్పాట్ల కొరకు రూ.21వేల కోట్లు అవసరమవుతాయి. పైన తెలిపిన వివరాలను అనుసరించి డిసెంబరు 24, 2014 నాడు గౌరవ ముఖ్యమంత్రి గారు క్రింద తెలిపిన ప్రాజెక్టుల ప్రాధాన్యతను గుర్తించారు. పది రోడ్లు 69కిలో మీటర్లు, 16 Inter Junction Grade flyovers ఖర్చు రూ.2,700కోట్లుగా అంచనా వేయడం జరిగింది.

అలాగే 8-01-2015 నాడు రోడ్లు, భవనాల మరియు మున్సిపల్‌శాఖ మంత్రి గారు హైదరాబాద్ సిటీ అభివృద్ధిలో భాగంగా క్రింద తెలిపిన ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టులుగా గుర్తించారు. త్వరలో వాటికి టెండర్లు పిలవడానికి సిద్ధంగా ఉన్నాయి. వాటి వివరాలు క్రింది విధంగా తెలుపుతున్నాము. Road No.45 నుండి In orbit mall వరకు దుర్గం చెరువు ద్వారా బ్రిడ్జి ఏర్పాట్లకు రూ.250కోట్లు, LB Nagarలో multi level flyoversకి రూ.85కోట్లు, Uppal Multi level flyoverకి రూ.100కోట్లు, Bala Nagar Multi level flyoverకి రూ.95కోట్లు, Rasoolpura Multi level fly overకి రూ.95కోట్లు, KBR Park 6 Junctions మరియు దాని చుట్టుప్రక్కల ప్రాంతాలకు రూ.515కోట్లు, Bahadurpura Multi level flyoverకి రూ.54కోట్లు, Bio-diversity Junction నుండి కూకట్‌పల్లి వరకు మేజర్ కారిడార్ కు రూ.90కోట్లు ఈవిధమైన ప్రతిపాదనలు వచ్చాయి. వీటన్నింటి గురించి గౌరవ ముఖ్యమంత్రి గారు చర్చించారు, ఇంకా final stage లోనే ఉంది. ఈ విధంగా ట్రాఫిక్ డిపార్టుమెంటును మెరుగు పరచి ప్రమాదాలను అరికట్టడానికి వీలైనంత వరకు పని చేస్తున్నాము. ఛలాన్ల ద్వారా వచ్చిన డబ్బులు మొత్తం కూడా ప్రభుత్వ ఖాతాలో జమచేయడం జరుగుతోంది. ఎప్పుడూ లేని విధంగా ఈసారి రూ.38కోట్లు ట్రాఫిక్ ఛలాన్ల రూపంలో రావడం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానం కోసం నిధులు కేటాయించడం జరుగుతోంది.

బాలానగర్ రోడ్డు విస్తరణ మరియు ఫ్లైఓవర్ నిర్మాణం జిహెచ్ఎంసి పరిశీలనలో ఉంది. దీని విషయంలో కూడా నిర్ణయం తీసుకోడానికి ప్రభుత్వం ఆలోచిస్తుంది.

శ్రీ కర్నె ప్రభాకర్ (నామినేటెడ్): అధ్యక్షా, నిజంగా నగరంలో ట్రాఫిక్ సిబ్బంది చేస్తున్నటువంటి, తీసుకుంటున్నటువంటి చర్యలు అభినందనీయం. దానిలో అనుమానం ఏమీ లేదు. ఈమధ్య కాలంలో drunk and drive, helmet విషయంలో కావచ్చు, ఇంకా చాలా విషయాల్లో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మొత్తానికి హైదరాబాద్ నగర ట్రాఫిక్ వ్యవస్థకి ధన్యవాదాలు. కానీ, రోజూ చిన్న, చిన్న విషయాలతో ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఏహెచ్ఎంసి వారు మరియు ట్రాఫిక్ వ్యవస్థ వారు co-ordinationతో ముందుకు పోయినట్లయితే, ఖచ్చితంగా కొన్ని సమస్యలు క్లియర్ అయ్యేటువంటి అవకాశాలున్నాయి. మామూలుగా మనం చూస్తూ ఉంటే, కొన్ని జంక్షన్ల వద్ద 30 సెకన్లకే సిగ్నల్స్ పెడుతుంటారు. అప్పటికే ట్రాఫిక్ అంతా వచ్చి ఉంటుంది. సరిగ్గా signal on అయేటప్పటికీ చాలా మంది నడుచుకుంటూ వెళుతుంటారు. దానివల్ల కొన్ని ప్రమాదాలు జరుగుతుంటాయి. అంటే హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ అంటే ఎంతో గందరగోళం. ఒక్కసారి నగర శివారుకు వెళ్లామంటే ఊపిరి పీల్చుకున్నంత పని అవుతుంది. సముద్రం నుండి బయట పడ్డంత సంతోషం అనిపిస్తుంది.

ఏహెచ్ఎంసి వారు మరియు ట్రాఫిక్ వ్యవస్థ వారు co-ordinationతో ముందుకు పోయినట్లయితే, ట్రాఫిక్ మీద తప్పకుండా కొంత క్లారిటీ వచ్చేటువంటి అవకాశం ఉంటుంది. ఒకవైపేమో పైపుల గురించి గుంతలు త్రవ్వుతుంటారు. ప్రక్కకే చాలా ట్రాఫిక్ ఉంటుంది. దీనివల్ల అనేక సమస్యలు వస్తున్నాయి. కొన్ని చోట్ల ఫ్లైఓవర్ దిగగానే ట్రాఫిక్ సిగ్నల్స్ ఉంటాయి. గౌరవ హోంమంత్రి గారు ఉద్యమ కారులుగా ఉన్నప్పుడు అనేకమార్లు వారే కర్ర పట్టుకొని ట్రాఫిక్ క్లియర్ చేసినటువంటి సందర్భాలున్నాయి. అందుకని చిన్న, చిన్న జాగ్రత్తలు తీసుకుంటే ట్రాఫిక్ క్లియర్ అయ్యే అవకాశాలున్నాయి.

కాబట్టి ఆవైపుగా జాగ్రత్తలు తీసుకోవాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ పూల రవీందర్ : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు హోంమంత్రి వర్యులు మన ప్రభుత్వం వచ్చిన తరువాత చాలా చక్కగా పని చేస్తున్నారు. హోంమంత్రి వర్యులు ఇచ్చిన సమాచారానికి వారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

కొన్ని ప్రాంతాల్లో భూసేకరణ చట్టం తీసుకువచ్చి వేల ఎకరాలల్లో పచ్చటి పంట పొలాలను రైతులవద్ద నుండి తీసుకోడానికి పట్టుబడుతున్నారు. కానీ, ఇక్కడ ప్రతిరోజు ఒక కోటి మంది హైదరాబాద్‌లో తిరుగుతుంటే రోడ్ల వెడల్పు కొరకు ఇప్పటివరకే భూమిని ఎందుకు తీసుకోలేదు.

హైదరాబాద్ నుండి బెంగుళూరు, నిజమాబాద్, కరీంనగర్, వరంగల్ శివారు ప్రాంతాల రోడ్ల వరకు మెట్రోరైలు మార్గాలను పొడగించినట్లయితే ట్రాఫిక్ సమస్య చాలావరకు తగ్గుతుందని గౌరవ మంత్రి వర్యులకు తెలియజేస్తున్నాను.

డా.కె. నాగేశ్వర్: అధ్యక్షా, అన్ని రకాల ప్రార్థనా మందిరాలు రోడ్లకు అడ్డంగా ఉన్నాయని నేనూ మరియు గౌరవ సభ్యులు శ్రీ పూల రవీందర్‌గారు ప్రత్యేకంగా అడగడం జరిగింది. వీటిని వేరే ప్రాంతాలకు గౌరవంగా తరలించమని హైకోర్టు ఆదేశాలున్నాయి. దీనిపైన మంత్రి గారి వద్దనుండి సమాధానం రాలేదు. ఉదాహరణకు కెబిఆర్ పార్కు విషయం చెప్పాను. మీరు ఉదయం రండి. పోయి చూద్దాం. రోడ్డుకి అడ్డంగా విలాసవంతమైన పెద్ద, పెద్ద కార్లు పెడుతున్నారు. అలా అడ్డంగా పెట్టడం వల్ల ప్రజలకు ఏమని సందేశమిస్తున్నారు. మాకు చట్టాలు, ట్రాఫిక్ నిబంధనలు వర్తించవు. మధ్యతరగతి వారికే వర్తిస్తాయి. దీనికి ప్రభుత్వం కూడా అంగీకరిస్తుంది. సమాధానం రాలేదంటే, అర్థం ప్రభుత్వం శాంక్షన్ ఇచ్చినట్లే కదా. మరి ఆ మెసేజ్ పంపిద్దామా. రూ.32కోట్లు నిధులు కేటాయించినందుకు నిజంగా మంత్రి గారికి అభినందనలు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నయా పైసా ఇవ్వలేదు. Traffic violations క్రింద commuter వద్ద వసూలు చేసిన ప్రతి పైసా traffic improvementకే పోవాలి. ప్రభుత్వానికి పోయి మళ్లీ రావడం ఎందుకు. తెలంగాణ రాష్ట్రంలోనైనా నేరుగా traffic improvementకే అప్పజెప్పేలా నిబంధనలు మార్చండి.

10.20 ఉ. శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ (శాసనసభ నియోజకవర్గం): థాంక్యూ ఛైర్మెన్ సాబ్, మీ ద్వారా గౌరవనీయులైన హోం మంత్రి గారిని నేనొక సింపుల్ ప్రశ్న అడుగుతున్నాను. మోటారు సైకిల్‌కి గాని, కారుకి గాని, నెంబరు అలాట్‌మెంటు కోసం, కొన్ని fancy numbers కొరకు RTO ల దగ్గర auction పెడుతున్నారు. ఉదాహరణకు నెం.1 ఉందనుకోండి, దానికి ముందు 001 అని పెట్టాలి, రూల్ ప్రకారంగా. కాని 1 అని పెడితే చాలాన్ చేస్తున్నారు. అట్లనే 55 ఉంది, 555 ఉంది. ఇలా fancy number ఏదున్నా, మొత్తం four digits రావాలని చట్టంలో ఉంది. ఈ విషయం నాకు తెలుసు. చాలాన్లు కూడా వేస్తున్నారు. కాని ఇది కేవలం ప్రైవేటు వారికేనా, లేక పోలీసు మరియు గవర్నమెంటులో ఉన్న మంత్రులు, officialsకి కూడా వర్తిస్తుందా? ఎందుకంటే నా దృష్టిలో ఇక్కడనే ఉన్న VIP కాన్వాయ్‌లో, పోలీస్ వాహనాలకు సింగిల్ డిజిట్ల నెంబర్లు ఉన్నాయి. ఆ vehicles ఈ రోజు కూడా ఇక్కడనే ఉన్నాయి. మరి అలాంటిది మాకొక చట్టం, పోలీసువారికొక చట్టం ఎట్లా ఉంటుంది? పోలీసులు ఆదర్శంగా ఉండాలి. వాళ్లు సింగిల్ డిజిట్లు పెట్టుకుంటారు, మేము పెట్టుకుంటే చాలాన్లు వేస్తారు. ఇది ఎంత వరకు వాస్తవం?

శ్రీ నాయని నర్సింహారెడ్డి: అధ్యక్షా, సార్, ప్రభాకర్‌గారు అడిగిన ప్రశ్నలో నిజంగానే బర్కత్‌పురాలో ఆ బ్రిడ్జి కట్టడంలో పొరపాటు చేసారు. బ్రిడ్జి తీసుకుపోయి చౌరస్తాలో దింపారు. ఆ చౌరస్తాలో traffic ఆగిపోతున్నది. అసలు బ్రిడ్జి కట్టడమే లోపభూయిష్టంగా కట్టారు. ఇది గత ప్రభుత్వం వల్ల జరిగిపోయింది. దాన్ని ఇప్పుడు సరిచేయాలంటే బ్రిడ్జిని పెంచాలి. అది చాలా కష్టతరమైనది. ఖర్చుతో కూడుకున్నది. అయినా వీలైనంత వరకు ఒక మార్గం ఆలోచించి, దాన్ని పరిశీలిస్తాము. తరువాత నాగేశ్వర్‌గారు అడిగిన దానికి సమాధానం ట్రాఫిక్ విభాగంలో వసూలు చేసే చాలాన్లు అన్నీ ప్రభుత్వ ఖాతాలోకే వెళుతున్నాయి. నిర్వహణ ఖర్చులు ప్రభుత్వమే భరిస్తున్నది. తరువాత వారు బ్రహ్మానందరెడ్డి పార్కు దగ్గర వాహనాలు అడ్డంగా నిలుపుతున్నారని చెప్పారు. అలా జరగకుండా మా ట్రాఫిక్ వారికి ఆదేశాలు ఇచ్చి, చర్యలు తీసుకుంటాము. అలాగే జీహెచ్‌ఎంసీకి, పోలీసు డిపార్టుమెంటుకు ప్రతి బుధవారం Coordination Meeting జరుగుతుంది. వీలైనంతవరకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. మాకు ప్రతిపాదనలు అయితే వచ్చాయి. ఈ ప్రతిపాదనలు అమలులోకి వస్తే, చాలా మటుకు ట్రాఫిక్ సమస్యలు పరిష్కారం అవుతాయి. ముఖ్యమంత్రిగారు, R & B మినిస్టర్‌గారు, ట్రాఫిక్ అధికారుల మధ్య సమావేశం కూడా జరిగింది. ప్రతిపాదనల గురించి చర్చించారు. అవి అమలు చేయడానికి ప్రభుత్వం మంజూరు ఇవ్వాలి. నెంబర్ల విషయంలో అందరికి

వర్తించినట్లే, పోలీసులకి కూడా నిబంధనలు వర్తిస్తాయి. సింగల్ నెంబరు ఉండడానికి వీలు లేదు. అలా ఉన్నట్లయితే దానిని కరెక్టు చేస్తాం.

చౌరస్తాలలో మసీదులు, మందిరాలు ఉన్న మాట వాస్తవం. ప్రజలు కూడా సహకరించాలి. బషీర్‌బాగ్ చౌరస్తాలో ఒకప్పుడు చిన్న గుడి ఉండేది. electric poles బయటికి ఉండేవి. ఇప్పుడు electric poles లోపలికి అయినాయి, చుట్టూ గోడ వచ్చేసింది. రోజురోజుకు పెంచుకుంటూ పోతున్నారు. ఏమన్నా అంటే హిందువుల పట్ల అన్యాయంగా ప్రవర్తించారంటారు. కాబట్టి ఇలాంటివన్నీ sensitive issues. నాగేశ్వర్ గారికి తెలుసు. గౌరవ సభ్యులందరికి తెలుసు. ఈ మందిరాలు, మసీదులు జరపాలంటే కఠినతరమైన సమస్య. కోర్టు ఆదేశాలున్నప్పటికి కూడా, మతపరమైన సమస్య కాబట్టి, వీటన్నిటిని మతగురువులతోటి, మత పెద్దలతోటి చర్చలు జరిపి, వీలయినంత త్వరగా వాటిని పరిష్కారం చేయడానికి ప్రయత్నిస్తాము. బంజారా హిల్స్ రోడ్డుకి వెళ్లే దారిలో ఒక మసీదు ఉన్నది. అక్కడి పెద్దలతో మాట్లాడి, కొంచెం లోపలికి జరిపించి, ట్రాఫిక్ సులువుగా వెళ్లడానికి వీలు కల్పించాం. అలాగే మిగతా చోట్ల కూడా ఈ ప్రయత్నాలు చేసి, తప్పకుండా ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించడానికి చర్యలు తీసుకుంటాము అధ్యక్షా. అవసరమైతే గౌరవ సభ్యులు సూచించినట్లు All Parties Meeting పెట్టి, అందరి అభిప్రాయం తీసుకుని, కలిసి ప్రయాణం చేయడానికి ప్రయత్నం చేద్దాం అధ్యక్షా.

## నిజామాబాదు జిల్లాలో పర్యాటక అభివృద్ధి

ప్రశ్న నెం.566 (52) సర్వశ్రీ ఉల్లోళ్ళ గంగాధర్ గౌడ్, బోడకుంటి వెంకటేశ్వర్లు : గౌరవనీయులైన షెడ్యూల్డు తెగల సంక్షేమం, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) నిజామాబాద్ జిల్లాలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే ప్రతిపాదన ఏదైనా వుందా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన షెడ్యూల్డు తెగల సంక్షేమం, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ చందూలాల్. (అ) అవునండీ.

(ఆ)కేంద్ర ఆర్థిక సహాయం క్రింద వరుసగా రూ.575.01 లక్షలు, రూ.383.27 లక్షల వ్యయంతో నిజామాబాద్ పర్యాటక సర్క్యూట్, ఆలీసాగర్ వద్ద పర్యావరణ పర్యాటక ప్రాజెక్టు అభివృద్ధిని చేపట్టడమువుతున్నది. ఈ ప్రాజెక్టుతో పాటుగా నిజామాబాద్ జిల్లా లోని ప్రధాన ప్రాంతాలను వర్తింపజేస్తూ తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ లిమిటెడ్ ప్యాకేజి టూర్లను నిర్వహిస్తున్నది.

శ్రీ ఉల్లోళ్ళ గంగాధర్ గౌడ్ (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, మంత్రిగారు చాలా అనుభవం ఉన్నటువంటి వ్యక్తి. వారి నేటివ్ ప్లేస్ వరంగల్లులోనే చాలా పర్యాటక స్థలాలు ఉన్నాయి. Heritage నిర్మాణాల గురించి వారికి బాగా తెలుసు. నిజామాబాద్ జిల్లాలో బాసర సరస్వతీ మాత గుడి ఉంది. చాలామంది భక్తులు అక్కడికి వెళుతుంటారు. నేను మంత్రిగారిని ఒకటే కోరుతున్నాను. నిజామాబాద్ జిల్లాలో 400, 500 సంవత్సరాల చరిత్ర గల దేవాలయాలు అనేకం ఉన్నాయి. ముఖ్యంగా సిద్ధరామేశ్వరాలయం గాని, భైరవస్వామి ఆలయం గాని, డిచ్‌పల్లిలో ఖిల్లా రామాలయం గాని, అదేవిధంగా సారంగపూర్‌లో సమర్థ రామదాసు నిర్మాణం చేసినటువంటి దేవాలయం గాని, భీంగల్లులో లింబాద్రిగుట్ట నరసింహస్వామి గాని, కందకుర్తిలో ఉన్న దేవాలయాలు గాని, అలాగే దోమకొండ సంస్థానం ఉంది. అలాగే జానకీభాయి సంస్థానం. ఇవి Heritage కట్టడాలు. అలాగే నాలుగు ప్రాజెక్టులు ఉన్నాయి అధ్యక్షా. మీ ద్వారా మంత్రిగారిని అడుగుతా ఉన్నాను. నిజామాబాద్ జిల్లాలో పోచారం, రామడుగు, నిజాంసాగర్, శ్రీరాం సాగర్ ప్రాజెక్టులు ఉన్నాయి. మరి ఈ రోజు కొత్తగా తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక మంచి పారిశ్రామిక విధానం తీసుకువచ్చారు. అలాగే పర్యాటక రంగంలో కూడా ఒక సమగ్రమైన విధానం తీసుకురావాలి. ఉత్తర తెలంగాణలో ఆదిలాబాద్ నుంచి జ్యోతిర్లింగాల దర్శనం కొరకు చాలా మంది యాత్రికులు వెళుతుంటారు. వీటిని అభివృద్ధి చేస్తే అటు ప్రజలకు గాని, ఇటు యాత్రికులకు గాని ఎంతో లాభదాయకంగా ఉంటుంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.9.50కోట్లు ఖర్చు పెట్టారు. మన రాష్ట్రప్రభుత్వం కూడా ఏమన్నా ఆలోచన చేస్తున్నదా, ముఖ్యంగా నిజామాబాద్ జిల్లాలో పర్యాటక స్థలాలు అభివృద్ధి చేసినట్లయితే అవసరమైతే మరికొంత అదనపు బడ్జెటును కేటయించి, మంత్రిగారు ఆలోచన చేసి, నాలుగు ప్రాజెక్టులతో పాటు, tourism places ఏవైతే ఉన్నాయో నూతనంగా ఒక విధానాన్ని రూపొందించి, అభివృద్ధి చేసినట్లయితే, హైదరాబాద్ వంటి ప్రాంతాల నుంచి కూడా యాత్రికుల సంఖ్య పెరుగుతుంది. నిధులు పెంచే ఆలోచన ఉందా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, thank you. తమరి ద్వారా మంత్రివర్యులు, మా జిల్లా వాస్తవ్యులు అనుభవం గల వారు. ప్రధానంగా ఈ రోజు వరంగల్ జిల్లా ఎంతో చారిత్రాత్మకమయినదిగా

పేరుపొందినది. కాకతీయ రాజులు ఏలిన జిల్లా. ప్రధానంగా ఇక్కడ Medium Irrigation tanks, ముఖ్యంగా మంత్రిగారి నియోజక వర్గంలోనే లక్నవరం, రామప్ప, పాకాల చాలా మంచి సరస్సులు. వాటిని అభివృద్ధి చేసినట్లయితే పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నది. కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో ఒకటే పట్టణం select చేస్తే, ఆ అవకాశం వరంగల్లుకి దక్కింది. Heritage city గా గుర్తింపు పొందింది. అందువల్ల వరంగల్లు మున్సిపాలిటికి రూ.40.00 కోట్ల నిధులు కూడా ఇవ్వడం జరిగింది. ఆ డబ్బును వినియోగిస్తూ, వరంగల్లులో ఉన్న వెయ్యి స్థంభాల గుడిగాని, భద్రకాళి గుడిగాని, కొమురవెల్లి, మల్లూరులో ఉన్న లక్ష్మినరసింహస్వామి గుడి గాని, అలాగే ఏటూరునాగారంలో దట్టమైన అడవి వుంది. అది దాటితేగాని మల్లూరు వెంకటేశ్వర స్వామి గుడికి వెళ్లలేము. కాబట్టి వరంగల్లులో ఇన్ని రకాల ప్రాముఖ్యత గల ప్రదేశాలు ఉన్నాయి. ఆ రోజులలో కాకతీయుల కాలంలో నిర్మించిన సరస్సులు కూడా ఉన్నాయి. వీటన్నిటిని మనం పూర్తిగా వినియోగించుకుని, తెలంగాణకు తలమానికమైన వరంగల్లుని అన్ని విధాల అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సబావత్ రాములు నాయక్ (నామినేటెడ్): అధ్యక్షా, మీ ద్వారా మంత్రివర్యులను కోరేది ఏమిటంటే ఆదిలాబాద్ మారుమూల జిల్లా. తెలంగాణలోనే ఒక జమ్మూ కాశ్మీర్ లాగా పచ్చదనంతో నిండి ఉంటుంది. కొచ్చెర water falls, కడెం ప్రాజెక్టు, ఎన్నో tourism places ఉన్నాయి. మెదక్ జిల్లాలో ఏడుపాయలు, నిజామాబాద్‌లో నిజాంసాగర్ ఈ విధంగా చాలా గొప్ప tourist places మన తెలంగాణలో ఉన్నాయి. కాని అక్కడ సరైన వసతి సౌకర్యాలు లేకపోవడం వల్ల యాత్రికులు ఎవరూ అక్కడికి రావడం లేదు. ఆదిలాబాద్‌లో కుంతాల జలపాతం ఉంది. కాని అక్కడ బస చేయడానికి వసతి లేదు. అది tribal area. జమ్మూకాశ్మీర్ కూడా పనికిరాదు అధ్యక్షా. అంత గొప్ప place అది. మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను అక్కడ యాత్రికులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తే, ఎంతో అభివృద్ధి జరుగుతుంది. అలాగే tribal areas లో Tourist Bhavan and private paradiseలు నిర్మించి, ప్రైవేటు వారికి నిర్వహించే బాధ్యతను అప్పగిస్తున్నారు. స్థానికులకే ఆ బాధ్యతను అప్పగిస్తే సబబుగా ఉంటుంది. అలాగే యాత్రి నివాస్. సికింద్రాబాద్‌లో ప్యారడైజ్ ప్రాంతంలో ఉంది. గత ఇరవై సంవత్సరాల నుంచి ఒకే కాంట్రాక్టరు దానిని నిర్వహిస్తున్నాడు. ఈ విషయంలో మంత్రిగారిని కోరేది ఏమిటంటే ప్రతి సంవత్సరం టెండర్లు పిలవాలి గాని, ఒక వ్యక్తికే దారాదత్తం చేయడం మంచిది కాదు.

శ్రీ డి. రాజేశ్వర రావు(నామినేటెడ్): అధ్యక్షా, మొట్ట మొదటి సారి ఈ సభలో ప్రసంగించే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నిజామాబాద్ ఒక ప్రత్యేకమైన జిల్లా. ఇటు మహారాష్ట్రకు, అటు కర్నాటకకు సంబంధం ఉన్న జిల్లా. ఒకప్పుడు నిజామాబాద్ జిల్లాలో కౌలాస్ అనే గ్రామం ఉంది. నిజాం కాలంలో అటు నాంధేడుకు, ఇటు నిజామాబాద్‌కు రెవిన్యూ కలెక్షన్ చేసే ప్రాంతం ఈ కౌలాస్ విలేజ్. అక్కడ ఒక పెద్ద ఖిల్లా ఉంది, దానికొక చరిత్ర ఉంది. ఈ ప్రదేశాన్ని పర్యాటకకేంద్రంగా అభివృద్ధి చేయాలని గతంలో నిర్ణయించడం జరిగింది. అదే పద్ధతి ప్రకారం నిజాసాగర్. ఈ ప్రదేశం అటు మెదక్, ఇటు బీదర్, అటు నాందేడు, ఇలా ఐదారు జిల్లాలకు సంబంధించిన ప్రాజెక్టు దగ్గరలో ఉంది కాబట్టి, దానిని కూడా take up చేయాలని నిర్ణయించి, స్థలం కూడా కేటాయించడం జరిగింది. ముఖ్యంగా ఈ Tourism Department కి M.D. గారు, ఇంతకుముందు నిజామాబాద్ జిల్లా కలెక్టరుగా పనిచేయడం వల్ల వారికి ఈ జిల్లాపట్ల బాగా అవగాహన ఉండేది. కాబట్టి నేను చెప్పిన ప్రాంతాలను tourism centersగా develop చేసినట్లయితే మూడు,నాలుగు రాష్ట్రాల నుంచి యాత్రికులు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా కామారెడ్డి దగ్గర, మెయిన్ రోడ్డు మీద హోటల్ హరిత ఉంది. మామూలు గుడిసెలు, తడికెల హోటళ్లు బాగా ఉంటాయి కాని, కొన్ని లక్షల రూపాయలు పెట్టి, ఒక మంచి బిల్డింగ్, మంచి టాయిలెట్స్ ఉన్నాయి. కాని నడవడం లేదు. దానిని బాగా అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే దాని daily collection రెండువేల రూపాయలు మాత్రమే వస్తున్నది. సిబ్బంది జీతభత్యాల కోసమే కొన్ని వేల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. కాబట్టి దానిని ఒకమంచి హోటల్‌గా అభివృద్ధి చేయాలి ఎందుకంటే అది కాశ్మీర్ టు కన్యాకుమారి జాతీయ రహదారి మీద ఉంది కాబట్టి దానిని కూడా అభివృద్ధి చెయ్యాలి. అదనంగా రూములు నిర్మించి, రెస్టారెంట్‌ని కూడా అభివృద్ధి చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: ఛైర్మన్ గారికి ధన్యవాదాలు, పర్యాటక శాఖ చాలా ముఖ్యమైనది. కొన్ని దేశాలైతే పర్యాటక శాఖ మీదనే బతుకుతున్నాయి. అక్కడ పర్యాటక శాఖ నిధులతోనే అభివృద్ధి అంతా జరుగుతున్నది. ఉదాహరణకు శ్రీలంక, థాయ్‌లెండ్. కాని ఇక్కడ, ఆ ప్రభుత్వం, ఈ ప్రభుత్వం అని చెప్పడం లేదు. అందరూ బాధ్యులే. ఎంత అభివృద్ధి చేయాలో అంత చేయలేకపోయాము.

ఇది వాస్తవం. మేము ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఒక ప్రపోజల్ ఉన్నది. భారతీయులనే కాకుండా ఇతర దేశస్థులని కూడా ఆకర్షించడానికి హైదరాబాద్ నుండి బయలుదేరి, మెదక్ చర్చికి, అక్కడి నుండి పోచారం వరకు, అక్కడి నుంచి నిజాం సాగర్, నిజాంసాగర్ నుంచి కౌలాస్, అక్కడినుంచి డైరెక్టుగా శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్, అక్కడినుంచి ఆదిలాబాద్, కొమరం భీం వరకు ఒక రూట్ వేసుకుని పోతే, మరల రిటర్న్‌లో వచ్చేటప్పుడు నిజామాబాద్, డిచ్‌పల్లి, దోమకొండ, ఇట్లా ఈ route finalize చేయడం జరిగింది. నిజాంసాగర్‌లో resorts కొరకు land allocate కూడా చేయడం జరిగింది. దానికి designing కూడా చేయడం జరిగింది. మరి ఆ ప్రపోజల్ ఇప్పుడు ఏ దశలో ఉన్నది, దాన్ని continue చేస్తున్నారా, లేక drop చేసారా? అప్పట్లో పర్యాటకశాఖ నుంచి world wide గా tenders call for చేయాలని కూడా నిర్ణయించడం జరిగింది. ఇందులో మెదక్ చర్చి కూడా ఉంది కాబట్టి, foreigners రావడానికి ఎక్కువ అవకాశం ఉంది. ఒకవేళ పెండింగ్‌లో ఉన్నప్పటికీ, ఈ ప్రతిపాదనని పూర్తిచేసి, tourismని develop చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**10.40 ఉ.** శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, గతంలో నేను టూరిజం డెవలప్‌మెంటు కార్పోరేషన్ ఛైర్మన్‌గా రెండున్నర సంవత్సరాలు పని చేశాను. విభజన నేపథ్యంలో ఏడు మండలాలు ఆంధ్రప్రదేశ్‌లో కలవడం వల్ల ఖమ్మం జిల్లా బాగా నష్టపోయింది. పాపికొండలు ఆ రాష్ట్రంలోకి పోయాయి. ఖమ్మం జిల్లాలోని కిన్నెరసాని ప్రాంతాన్ని టూరిజం స్పాట్‌గా డెవలప్ చేసే అవకాశం ఉందా? దుమ్ముగూడెం ప్రాంతాన్ని కూడా డెవలప్ చేయవలసిన అవసరం ఉంది. పాలేరు రిజర్వాయర్‌లో బోటింగ్ యాక్టివిటీస్ చేపట్టాలి. వీటితోబాటు తెలంగాణా రాష్ట్రానికి సంబంధించి ఒక comprehensive tourism policy ని తీసుకొచ్చే ఆలోచన ఏదైనా ప్రభుత్వానికి ఉందా? Subject to correction/verification, ఈ బడ్జెటులో టూరిజానికి నామమాత్రపు కేటాయింపులు కనబడుతున్నట్లుగా ఉంది. బంగారు తెలంగాణ కాన్సెప్ట్ పెద్దది. ఈ టూరిజం ఎలాంటిదంటే స్వదేశీ, విదేశీ పర్యాటకులను ఆకట్టుకునే రెవెన్యూ జనరేటింగ్ సబ్జెక్టు. రాములు నాయక్ గారు అడిగిన విషయంతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. యాత్రీనివాస్‌లో కాంట్రాక్ట్ వ్యవస్థను రివైవ్ చేయాలి. మన దగ్గర ముత్యాలు చాలా ఫేమస్. నేను International Pearls Festival ని గతంలో నిర్వహించాను. నిర్మల్ ఉత్పత్తులు, పెందుర్తి ఉత్పతులున్నాయి. అలాగే కుంతల జలపాతం ఉంది. వాటిని మనం explore చేయవచ్చు. టూరిజం శాఖలో మంచి అధికారులున్నారు. ఒక comprehensive tourism policy ఆలోచన ప్రభుత్వానికి ఉంటే పెద్ద ఎత్తున నిధులు ఇచ్చి ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యంలో చేసే ప్రతిపాదన ఏమైనా ఉందా?

డా. కె. నాగేశ్వర్: తెలంగాణాలో untapped tourist potential చాలా ఎక్కువగా ఉంది. Pre-historic sites ఉన్నాయి. ఆర్కియాలజీ డిపార్టుమెంటుతో collaborate కాగలిగితే వీటిని కాపాడవచ్చు. అనేక pre-historic sites neglect అవుతున్నాయి. వాటిని ఆర్కియాలజీ డిపార్టుమెంటు వాళ్లు గుర్తిస్తారు, కానీ అభివృద్ధి చేయవలసింది పర్యాటక శాఖ వారే. దాన్ని డెవలప్ చేసే ఆలోచన ఉందా?

నిజామాబాదు జిల్లా, బోధన్‌లో బసవతారకం స్లమ్‌లో కన్నడ ఆదికవి పంపడి సమాధి ఉంది. దాని మీద బట్టలు ఉతుక్కుంటున్నారు. బమ్మెర పోతన పుట్టిన ఊరు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడింది. ఇంతకు ముందు రాములు నాయక్‌గారు చెప్పారు, కుంతల జలపాతానికి వెళ్లడానికి బస్సు సౌకర్యం లేదు. చాలా ఆదాయం వచ్చే అవకాశం ఉంది, ఎంప్లాయిమెంటు క్రియేట్ చేసే అవకాశం ఉంది కనుక తెలంగాణ టూరిజం మిషన్‌ని ఏర్పాటు చేసి, దీన్ని ఒక సమగ్రమైన దృక్పథంతో చేపట్టే ఆలోచన చేస్తారా?

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, మా నియోజకవర్గం నిజామాబాదు జిల్లాలో కామారెడ్డి దగ్గర రామారెడ్డి ప్రాంతంలో కాలభైరవ టెంపుల్ ఉంది. అసలు ఎక్కడా అటువంటి టెంపుల్ లేదు. ఆ టెంపుల్‌కి పోవడానికి భక్తులకు ఎటువంటి రవాణా సౌకర్యం లేదు. బాగా అనుభవం గడించిన మంత్రి, ఆ ప్రాంతం పట్ల ఎక్కువ మక్కువ ఉన్న మంత్రిగారు కాబట్టి అడుగుతున్నాను, కాలభైరవ టెంపుల్‌ని వేములవాడతో కలుపుతూ ఒక టూరిజం సర్క్యూట్‌ని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉన్నదా? మా మంత్రిగారు వరంగల్ వాస్తవ్యులు కాబట్టి – కొలనుపాక, యాదగిరిగుట్ట, కొమురవెల్లి, ఐనవోలు ప్రాంతాలను కలుపుతూ ఒక టూరిజం సర్క్యూట్‌ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరుతున్నాం. హైదరాబాదులో ఉండే భక్తులకు అటువంటి టూరిజం సర్క్యూట్ కావాలని ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్నాం. ప్రతిరోజూ హైదరాబాదు నుంచి అక్కడికి భక్తులు/పర్యాటకులు పోయి వచ్చేలా ఏదైనా ప్రతిపాదన మీ పరిశీలనలో ఉందా?

శ్రీ కర్నె ప్రభాకర్: అధ్యక్షా, గత డిసెంబరులో జరిగిన సెషన్‌లో నేను ఈ ప్రశ్న అడిగాను. టూరిజం, పురావస్తు శాఖలకు సంబంధించిన మంత్రి గారు ఇక్కడే ఉన్నారు కాబట్టి పురావస్తు శాఖని లింక్ చేస్తూ మాట్లాడుతున్నాను. నల్గొండ జిల్లా సంస్థాన్

నారాయణ్‌పూర్ మా ఊరు. మా ఊరి పేరులోనే సంస్థాన్ అని ఉంటుంది. అపారమైన ప్రాకారాలు కనబడతాయి అక్కడ. గత పాలకులు పట్టించుకోని కారణంగా ఆ ప్రాకారాలు వర్షం వచ్చినప్పుడల్లా కూలిపోతున్నాయి. టూరిజం శాఖ పురావస్తు శాఖ సమన్వయంతో వీటిని కాపాడాలి. గత సెషన్‌లో కూడా ఈ ప్రశ్న అడిగాను, మూడు నెలలు దాటిపోయింది . పురావస్తు శాఖాధికారులు అక్కడికి వచ్చిందీ లేదు, చూసిందీ లేదు. పురావస్తు శాఖ ఇప్పటికైనా నాగోడు అర్థం చేసుకుని ఒకసారి అక్కడికి వస్తే దాని సంగతేమిటో అర్థం అవుతుంది. చాలా మంది వచ్చి చూసి పోతున్నారు. అది మా entity, అది మా చరిత్ర. మా entity ని, చరిత్రని కాపాడమని కోరుతున్నాం. పురావస్తు శాఖ వాళ్లు ఈ విషయంలో కలుగజేసుకోవాలి, అదే సందర్భంలో టూరిజం శాఖ కూడా దీన్ని టేకప్ చేస్తే తప్పకుండా ఆదాయం పెరిగే అవకాశం ఉంటుంది.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: సార్, శాసన పరిషత్ బ్రహ్మాండంగా నడుస్తోంది, మంత్రులందరూ ఆకర్షితులవుతున్నారు. సభ సజావుగా నడుస్తోంది, నడవనీయండి. కొంచెం ఎక్కువ సమయం ఇవ్వండి సార్.

మిస్టర్ ఛైర్మన్: సమయం ఇవ్వడానికి నాకు అభ్యంతరం లేదు. కానీ మిగతా సభ్యులు తాము వేసిన ప్రశ్నల కోసం ఆతృతతో ఎదురు చూస్తుంటారు . అంతేగాకుండా ఉన్నతాధికారులు తమ కార్యాలయాలను వదిలిపెట్టి ఇక్కడికి వచ్చారు, వాళ్ల ప్రశ్నల కోసం ఎదురు చూస్తున్నారు. మీరంతా సీనియర్ సభ్యులే కాబట్టి ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని మీకు మీరే డిఫైన్ చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

جناب محمد سلیم (Janab Mohd.Saleem): شکریہ چیرمین صاحب! سی ایم صاحب نے تلنگانہ کو سنہری ریاست بنانے کی جو بات بول رہے ہیں، میں سی ایم صاحب کا شکریہ ادا کرتا ہوں۔ ہمارے ہوم منسٹر اور ٹوریزم منسٹر صاحب سے ایک اپیل ہے۔ میں ہوٹل اسوسی ایشن کا بھی چیرمین ہوں ،اس سلسلہ میں بولنا یہ ہے کہ رات گیارہ بجتے ہی پولیس والے ہوٹلس بند کروا دیتے۔ اس harrassment کو ہمیں بند کرنا چاہئے، کیونکہ حکومت کو اس سے فرق پڑتا ہے۔ دوسری بات یہ ہے کہ ہم ٹوریزم کو فروغ دینے کی بات کر رہے ہیں تو Telangana twin cities and کے ہوٹلس، جہاں جہاں بھی major places ہیں، جیسے ورنگل وغیرہ، اس سے پبلک کو سہولت ہوتی۔ Late night جو flights ہوتے ،ان کے لئے بھی سہولت ہوتی۔ کھانے پینے کے لے ہر چیز کے لئے رات دو بجے تک کم سے کم کھلی رکھنا چاہئے بعض ہوٹلس کو چوبیس گھنٹے کی اجازت دینا ہے جیسا کہ Railway Stations ہیں، ایرپورٹ ہے، دواخانے ہیں، وہاں پر چوبیس گھنٹے ہوٹلس کھلی رکھنے کی ضرورت ہے کیونکہ دواخانہ میں رات دیر گئے بھی کچھ بھی ضرورت پڑسکتی ہے، مریض آتے ہیں۔ اس لئے میں ہوم منسٹر صاحب سے بھی اپیل کر رہا ہوں اور ہمارے ٹوریزم منسٹر صاحب سے بھی اپیل کرتا ہوں کہ ہوٹلس کو رات گیارہ بجتے ہی نہ بند کروایا جائے۔ شکریہ۔

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ(శాసనసభ నియోజకవర్గం): సార్, పాలేరు నుంచి పాపికొండల వరకు ఒక టూరిజం కారిడార్‌ని ఏర్పాటు చేయాలని చాలా సంవత్సరాల నుంచి ఉన్న డిమాండ్, అది కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో కూడా ఉంది. కొన్ని నిధులు కూడా కేటాయించారు. పాలేరు రిజర్వాయర్‌లో బోటు షికారు ఏర్పాటు చేయాలి, అక్కడ గెస్ట్ హౌస్‌లను కట్టవలసిన అవసరం ఉంది. ఇంకొక పది కిలోమీటర్లు పోతే వైరా రిజర్వాయర్ ఉంది. అక్కడ కొన్ని రోజులు బోటు షికారు నిర్వహించి తర్వాత ఆపేశారు. టూరిజం గెస్ట్ హౌస్‌లు కూడా అక్కడ ఉన్నాయి. భద్రాచలంలో ఏడు మండలాలు, పాపికొండలు ఆంధ్రాకి పోయినా ఇప్పటికీ టూరిజం నడుస్తోంది. దాన్ని డెవలప్ చేయాలి. అక్కడి నుంచి పోతే పర్ణశాల వస్తుంది. పర్ణశాల దాటిన తర్వాత వాటర్ ఫాల్స్ ఉంటాయి. వీరభద్రారం, వాజేడు మండలంలో గుమ్మడిదొడ్డి – ఈ రెండు ప్రాంతాలలో 365రోజులూ వాటర్ ఫాల్స్ ఉంటాయి. పర్యాటకులు అక్కడికి వెళుతుంటారు. కానీ అక్కడ వసతి లేదు. అక్కడ ఒక గెస్టు హౌస్ నిర్మించి ప్రభుత్వపరంగా కార్యక్రమాలు చేపడితే నిరుద్యోగ యువకులకు పరోక్షంగా ఉపాధి కల్పించే అవకాశం ఏర్పడుతుంది. కిన్నెరసాని ప్రాజెక్టు ఉంది. వెంగళరావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు అక్కడ ఒక జూ పార్కు, గెస్ట్‌హౌస్‌ను ఏర్పాటు చేశారు. అయితే తర్వాత టూరిజం శాఖ దాన్ని వదలేసింది. కట్టిన ఆ భవనాన్ని కనీసం ప్రైవేటు వాళ్లకి ఇచ్చినా చాలా మందికి ఉపాధి కలుగుతుంది. పర్యాటకులకు కూడా ఉపయోగకరంగా ఉంటుంది. వీటి మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు(స్థానికసంస్థలు – ఖమ్మం): సార్, కిన్నెరసాని ప్రాజెక్టుకి ఉన్నటువంటి ప్రాముఖ్యత ఏమంటే – అక్కడ 12 air conditioned guest house లను జలగం వెంగళరావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు నిర్మించడం జరిగింది. ఇప్పుడు అవి రెనోవేట్ చేయవలసిన పరిస్థితుల్లో ఉన్నాయి. గతంలో రాష్ట్రంలో తీవ్రవాద సమస్య ఉన్నందున అక్కడికి పర్యాటకులు రాలేదు. అవి శిథిలావస్థకి చేరుకున్నాయి. అది already existing tourism spot. దాన్ని డెవలప్ చేసే ప్రతిపాదన ప్రభుత్వ దృష్టిలో ఉందా? అని అడుగుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: మొత్తం శాసన మండలి ఈ ప్రశ్న మీద స్పందించింది, మంత్రిగారూ ఇక మీరు సమాధానం చెప్పండి.

శ్రీ అజ్మీరా చందూలాల్(గిరిజన శాఖామాత్యులు) : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలు రాసుకోవడం జరిగింది. తప్పనిసరిగా వాటిని ఆర్గనైజ్ చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: ప్రశ్న నెం.360ని సభ్యుల కోరికమేరకు వాయిదా వేయడమైంది.

## గోదావరి పుష్కరాలకు నిధుల కేటాయింపు

**ప్రశ్న నెం.327(54)** సర్వశ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎం.ఎస్. ప్రభాకర్ రావు, మహమ్మద్ అలీ షబ్బీర్ : గౌరవనీయులైన హౌసింగ్, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా 2015, జూలైలో గోదావరి పుష్కరాలను నిర్వహించే విషయం వాస్తవమేనా;

(ఆ) ప్రభుత్వం గోదావరి పుష్కరాల కోసం రూ.500 కోట్లను ఖర్చు చేయాలని ఉద్దేశిస్తున్నదా ;

(ఇ) అయితే, ఏ ప్రయోజనం కొరకు ఈ నిధులను ఖర్చు చేయడమవుతున్నది?

గౌరవనీయులైన గృహనిర్మాణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి ) (అ) అవునండీ. అంటే, 14-07-2015 నుండి 25-07-2015 వరకు.

(ఆ) & (ఇ)2014-15 ఆర్థిక సంవత్సరంలో రూ.100.00 కోట్లను కేటాయించడమయింది. అయినప్పటికీ, మంత్రివర్గ ఉప-సంఘం సంబంధిత శాఖలన్నింటితో 02-02-2015 తేదీన సమావేశం జరిపి, తమ శాఖకు సంబంధించిన పనులను నిర్వహించడానికి ప్రభుత్వం కేటాయించిన తమ సొంత బడ్జెటు నుండి నిధులను భరించవలసిందిగా నిర్ణయించింది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, చాలా ముఖ్యమైన అంశం. తెలంగాణ రాష్ట్రంలో గోదావరి పుష్కరాలు 14.7.2015 నుంచి 25.7.2015వరకు జరుగుతాయి. కుంభమేళా కంటె గొప్పగా, ప్రతిష్టాత్మకంగా, మంచిగా అందరికీ గుర్తుండేలా ఈ పుష్కరాలను నిర్వహించాలన్నది ప్రభుత్వ సంకల్పం. మూడు కోట్ల మందికి పైగా భక్తులు ఈ పుష్కరాలకు వచ్చే అవకాశం ఉంది. గత బడ్జెటులో దీనికి రూ.100కోట్లు పెట్టారు, ఇప్పుడు రూ.500కోట్లు ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాం, రూ.750కోట్లు అవసరమని డిపార్టుమెంటు అడుగుతోందన్నారు. ఖమ్మం జిల్లాలోని భద్రాచలం దక్షిణ అయోధ్యగా పరిగణించబడుతోంది. గోదావరి పుష్కరాల సందర్భంగా భద్రాచలానికి కేవలం రూ.1.70కోట్ల కేటాయింపు మాత్రమే ఇక్కడ కనబడుతోంది. కర్ణాటక, మహారాష్ట్ర, ఒరిస్సా, ఛత్తీస్‌ఘఢ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు ఇక్కడికి వస్తారు. పుష్కరాలకు సంబంధించిన పనులు పకడ్బందీగా చేయడానికి కనీసం ఆరు మాసాల సమయం కావాలి. వచ్చిన వాళ్లకి స్నానఘట్టాల ఏర్పాటు, తాగునీరు, రోడ్డు సదుపాయం తదితర సౌకర్యాలు కల్పించాలంటే నాకు తెలిసి కనీసం 180రోజులు పడుతుంది. ఇప్పటికే మార్చి అయిపోతోంది, ఇక మిగిలింది ఏప్రిల్, మే, జూన్ – ఈ మూడు నెలలు మాత్రమే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా భారీ ఎత్తున గోదావరి పరివాహక ప్రాంతంలో ఈ పుష్కరాలు జరుగుతున్నాయి. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా, ప్రజలకు అసౌకర్యం కలగకుండా పోలీసు, ట్రాన్స్‌పోర్టు, తాగునీటి సరఫరా తదితర శాఖలన్నీ ఇందులో ఇన్వాల్వ్ అయ్యాయి. మీరు రూ.100కోట్లు ఇచ్చారు. రూ.400కోట్లను ఇతర శాఖల నుంచి మోబిలైజ్ చేస్తామంటున్నారు. కామన్ గుడ్ ఫండ్ నుంచి కూడ ఇస్తామంటున్నారు. అసలు కామన్ గుడ్ ఫండ్ ఎంత ఉంది? దీనికి కామన్ గుడ్ ఫండ్ ఖర్చు పెడితే వేరే దేవాలయాల పరిస్థితి ఏమిటి? ఈ పుష్కరాలకు సంబంధించి టాస్క్‌ఫోర్స్ వేశారా? భద్రాచలం, కాళేశ్వరం, ధర్మపురి, బాసర, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు ఇలాంటి ముఖ్యమైన ప్రాంతాలలో స్పెషల్ ఆఫీసర్స్‌ని అపాయింట్ చేసే అవకాశం ఉందా? Monitoring, assessment, implementation చాలా అవసరం. ఇది చాలా భారీ కార్యక్రమం. అందరూ భాగస్వాములవుతున్నారు. అధికార పక్షమే గాకుండా right from స్థానిక ప్రజాప్రతినిధుల నుం। అందరిని భాగస్వాములను చేసి, అఖిలపక్షాన్ని పిలిచి శభాష్ అనిపించుకునే కార్యక్రమం చేయండి. మీరు హడావుడిగా నిర్మాణాలు చేపడితే అవి క్యూర్ కావు, మీరు హడావుడిగా కాంట్రాక్టర్లకి పనులు అప్పజెపితే వాటిల్లో నాణ్యత ఉండదు. ఆ గందరగోళంలో భక్తుల సందడి ఎక్కువ అయిపోయి ఇబ్బంది రాకూడదు. ఉత్తర భారతదేశంలో అనేక అనర్థాలు జరిగాయి, అవి మన రాష్ట్రంలో జరగకూడదు. ముఖ్యమంత్రి గారి లెవెల్‌లో మానిటరింగ్ జరిగి, నేను చెప్పిన ప్రాంతాలలో ఐఏయస్ ఆఫీసర్స్‌ని వేసి, ప్రతిపక్షాలను విశ్వాసం లోకి తీసుకుంటే మంచిది. ఇదొక మహాయజ్ఞం. మేమంతా సహకరించడానికి సిద్ధంగా ఉన్నాం. ఈవిషయంలో ప్రభుత్వం సత్తనడక నడుస్తోందని చెప్పడానికి కూడా మేము వెనకాడం. మధ్యలో మూడు మాసాల సమయం మాత్రమే ఉంది. ఇప్పటికైనా మేము చెప్పిన చర్యలు తీసుకుని, స్పీడు పెంచి, ఈ ఛాలెంజింగ్ టాస్క్‌ని టేకప్ చేసి సక్సెస్ చేస్తారని ఆశిస్తున్నాం. దీనికి స్పష్టంగా సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి (దేవాదాయ శాఖామాత్యులు): అధ్యక్షా, ప్రతి పన్నెండు సంవత్సరాలకు ఒకసారి గోదావరి పుష్కరాలు వస్తాయి.

ఈసంవత్సరం జూలై 14 నుంచి మొదలుపెట్టి 25వ తారీఖు వరకు వీటిని నిర్వహించడం జరుగుతుంది. నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఈ గోదావరి పుష్కరాలు వస్తున్నాయి కాబట్టి వీటిని అత్యంత వైభవంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

తెలంగాణాలో గోదావరి ప్రయాణం – ముందుగా నిజామాబాదు జిల్లా, కందకుర్తిలో ప్రవేశించి ఆదిలాబాదు, కరీంనగర్ వరంగల్, ఖమ్మం. ఈ ఐదు జిల్లాల గుండా ప్రవహిస్తుంది. ఈపుష్కరాలకు దేశ, విదేశాల నుంచి యాత్రికులు వచ్చి స్నానాలు ఆచరించే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రవహించే గోదావరి నదీ తీరంలో గొప్ప గొప్ప దేవాలయాలు, చారిత్రాత్మక కట్టడాలున్నాయి. కాళేశ్వరం, ధర్మపురి, బాసర, భద్రాచలం వంటి పుణ్యక్షేత్రాలున్నాయి. గత గోదావరి పుష్కరాలలో మూడు కోట్ల మంది యాత్రికులు పాల్గొన్నట్లు అంచనాలున్నాయి. ఈసంవత్సరం దాదాపు ఆరు కోట్లకు పైగా యాత్రికులు పుష్కరాలలో పాల్గొని స్నానాలు ఆచరించే అవకాశం ఉందని అంచనాలు వేయడం జరిగింది. ఈ పుష్కరాలలో పాల్గొనడానికి స్వరాష్ట్రం నుంచే గాకుండా ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర నుంచి భక్తులు/యాత్రికులు వచ్చే అవకాశం ఉంది. సమైక్య రాష్ట్రంలో మన ప్రాంతంలో కేవలం 27 పుష్కర్ ఘాట్లు మాత్రమే ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా ఈ పుష్కరాలను నిర్వహిస్తున్నాం కాబట్టి, ఉత్తరప్రదేశ్‌లో ఏవిధంగానైతే కుంభమేళాను నిర్వహిస్తున్నారో ఆవిధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ గారి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ కార్యక్రమాలను మొదలు పెట్టడం జరిగింది. 12 సంవత్సరాల క్రితం సమైక్య రాష్ట్రంలో పుష్కరాలు ఎక్కడ నిర్వహించారో తెలియని పరిస్థితి ఉండేది. అప్పుడు కేవలం 27 స్నానఘట్టాలు మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు వాటిని 88కి పెంచి వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. జీ.ఓ.నెం.1480 ,తేదీః 22.12.14 ద్వారా ఆయా శాఖామంత్రులతో ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. 2.2.15 నాడు జరిగిన ఈ కమిటీ సమావేశంలో కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు, ఆ తర్వాత కమిటీ మళ్లీ మూడుసార్లు సమావేశమైంది. ఆర్ అండ్ బి డిపార్టుమెంటు ద్వారా ఘాట్ల వరకు బి.టి. రోడ్లు వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రూ.180కోట్లతో ఆర్ అండ్ బి కి సంబంధం ఉన్న బిటి రోడ్లను ప్రారంభించడం జరిగింది. టెండర్లు అయిపోయాయి, పనులు కూడా మొదలయ్యాయి. పనుల పర్యవేక్షణ సక్రమంగా జరుగుతోంది. అన్ని రకాలుగా ప్రభుత్వ పర్యవేక్షణ ఉంది. ఎక్కడా కూడా నాణ్యత లోపించకుండా సక్రమంగా జరగడానికి ప్రభుత్వం సంకల్పించింది. ఇరిగేషన్ డిపార్టుమెంటు స్నానఘట్టాల కొరకు రూ.83కోట్లు కేటాయించడం జరిగింది. టెండర్లు ఫైనలైజ్ అయ్యాయి, బహుశా రెండు, మూడు రోజుల్లో పనులు మొదలుపెడతారు. సాధ్యమైనంతవరకు ఏప్రిల్, మే మాసాలలో పూర్తి చేయాలి. లేకపోతే ఎట్టిపరిస్థితుల్లో జూన్ 30 వరకైనా పూర్తి చేయాలని మేము టార్గెట్లు పెట్టాం. పి.ఆర్.రోడ్లకి రూ.57కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ పుష్కరాలకు ముఖ్యమంత్రిగారు 2014-15బడ్జెటులో రూ.100కోట్లు కేటాయించారు. ఈ సంవత్సరం అంటే 2015-16 బడ్జెటులో రూ.100కోట్లు కేటాయించారు. ఈవిధంగా ఇప్పటికే రూ.500కోట్లకి పైన ఈ కార్యక్రమాలకి ప్రణాళిక రూపొందించాం. వివిధ దశలలో కార్యక్రమాలు జరుగుతున్నాయి. దేవాదాయ శాఖ తరఫున రూ.13కోట్లతో కామన్ గుడ్ ఫండ్ నుంచి కూడా ఈ పనులు మంజూరు చేయడం జరిగింది.

**11.00 ఉ.** తెలంగాణ రాష్ట్రంలో గోదావరి నదీ పొడవునా ఉన్నటువంటి 46 పుణ్య దేవాలయాల్లో 99 పనులకు గాను మంజూరు ఇవ్వడం జరిగింది. వాటికి Administrative sanction అయిపోయి టెండర్లు కూడా పిలవడం జరిగింది. దేవాలయాలను పూర్తిగా పునరుద్ధరణ చేసి అక్కడ విద్యుత్తు గానీ, కలర్స్‌కి గానీ ఎటువంటి సమస్య ఉత్పన్నము కాకుండా కందకుర్తి నుండి మొదలుపెడితే బాసర, ధర్మపురి, కాళేశ్వరం, భద్రాచలం అన్ని దేవాలయాలకు సంబంధించిన కార్యక్రమాలకు నిధులు విడుదల చేయడం జరిగింది. పనులు కూడా ప్రారంభించడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఖమ్మంకి కేవలం రూ.1.70కోట్లు ఇచ్చారని చెప్పారు. నదీ తీర ప్రాంతంలో స్నానం ఆచరించడానికి చాలా నిధులు అడిగారు. కానీ, మేము కొంత అంచనా వేసి రూ.1.70కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ నెల 28వ తేదీ నాడు శ్రీరామ నవమి సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారు అక్కడికి వెళతారు కాబట్టి, స్థానికంగా ఒకటి, రెండు రోజులు ఉండి అక్కడ ఉన్నటువంటి పరిస్థితులను గమనించి అవసరాన్ని బట్టి కావాలంటే ఇంకా నిధులివ్వడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఈ పనుల్లో నాణ్యత లోపించకుండా చూడడానికి ప్రతి జిల్లాకు ఒక సీనియర్ ఉన్నతాధికారితో టాస్క్‌ఫోర్స్ వేయాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. ప్రతి పని పైనా అన్ని జిల్లాల్లో జిల్లా కలెక్టర్లు రెవ్యూ చేయడం జరిగింది. Law and Orders కి సంబంధించి డిజిపి మరియు సంబంధిత జిల్లా ఎస్పీలతో రెవ్యూ చేయడం జరిగింది.

అదేవిధంగా, ఒకవెబ్‌సైటును ఓపెన్ చేసి హైదరాబాద్ నుండి ఏ, ఏ పుణ్య క్షేత్రాలకు ఎలా, వెళ్లాలనే విషయాల మీద క్లియర్‌గా సమాచారం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఈ పుష్కరాలను పవిత్రంగా భావించి ప్రజలందరూ పుణ్య స్నానాలు ఆచరించడానికి చూస్తున్నాము. అలాగే ఈ పుష్కరాలకి భారత రాష్ట్రపతిని కూడా ఆహ్వానిస్తున్నాము. ఈ పుష్కరాలకు కేంద్ర ప్రభుత్వం నుండి రూ.750కోట్లు నిధులు విడుదల చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు గౌరవ ప్రధాన మంత్రి గారికి లేఖ వ్రాయడం జరిగింది. దానికి సంబంధించిన సవివరణ ప్రాజెక్టు నివేదిక Detailed Project Report(DPR) ని అతి తొందరలో సమర్పించడం జరుగుతుంది. గోదావరి పరివాహక ప్రాంతం తెలంగాణ ప్రాంతంలోనే ఎక్కువ ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా Electricity, Drinking Water, Sanitation, Toilets ఇలా అన్ని రకాలైన కార్యక్రమాలను చేయడం జరుగుతుంది. దీనికి అందరూ కూడా సహకరించాలని గౌరవ సభ్యులను కోరడం జరుగుతుంది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, ఇది చాలా పవిత్ర కార్యక్రమం కాబట్టి అఖిలపక్షాన్ని కూడా చాలా తొందరలో పిలిచి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారి ఇంత పెద్ద ఎత్తున, కుంభ మేళాన్ని తలపించే విధంగా పుష్కరాలు జరుగుతున్నాయి. పనులు మొదలైనాయని అంటున్నారు. నాకున్న సమాచారం ప్రకారం పనులు ఇంకా నత్తనడకగానే నడుస్తున్నట్లు ఉన్నాయి. కొంత స్పీడప్ చేయాల్సిన అవసరం ఉంది. కొన్ని ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలని కోరుతూ, అఖిల పక్షాన్ని పిలిచే ఆలోచన ప్రభుత్వానికి ఉందా అని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, నూతన తెలంగాణ రాష్ట్రంలో మనకు మొదటిసారిగా పుష్కరాలు నిర్వహించుకోడానికి అవకాశం దొరికింది. దాదాపు 6కోట్ల మంది గోదావరి పుష్కరాలకు భారతదేశం నుండే కాకుండా ప్రపంచ నలుమూలల నుండి వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వమే చెబుతోంది. అంటే, సరాసరి రోజుకు 60లక్షల మంది వస్తున్నారంటే, అంతమందికి సౌకర్యాలు కలిగించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో అలాంటి చర్యలు ఫీల్డ్ లెవల్‌లో కనిపించడం లేదు. మన రాష్ట్రంలో ఉన్న పది జిల్లాలకు గాను, ఐదు జిల్లాల్లో గోదావరి పారుతుంది. కానీ, ప్రభుత్వం వారు ఏ, ఏ ప్రాంతాలు చెప్పారో ఆయా, ఆయా ప్రాంతాల్లో పనులు చురుకుగా జరగడం లేదు. పుష్కరాలకి కేవలం మూడు మాసాలే మిగిలి ఉంది. పుష్కరాల సమయానికి పని మొదలుపెడితే, తొందరగా చేయాలనే ఉద్దేశ్యంతో పనుల్లో నాణ్యత లోపిస్తుంది. జిల్లాకో ఐఏఎస్ అధికారితో స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి మానిటరింగ్ చేస్తే అవుతుంది. అంతమందికి Electricity, Drinking Water, Sanitation, Toilets లాంటివన్నీ సరిగ్గా ఏర్పాటు చేయకపోతే, తరువాత ప్రభుత్వం ఇబ్బందుల పాలు అయ్యేటువంటి పరిస్థితి ఏర్పడుతుంది.

میں آپ سے گزارش کر رہا ہوں کہ تلنگانہ ریاست surplus State ہے richest State ہے آنے والوں کے لئے پورا انتظام کرنا مرکز سے پوچھتے ...

కేంద్ర ప్రభుత్వం వారిని రూ.750కోట్లు నిధులు కేటాయించమని అడిగామన్నారు. కానీ, వారు నిధులు మంజూరు చేస్తారో, చేయరో తెలియదు. ఈ పని మన బాధ్యత. అతిథులు మన రాష్ట్రానికి వస్తున్నారు. బడ్జెట్‌లో కేవలం వంద కోట్లు మాత్రమే కేటాయించారు. ఇంకా ఎనిమిది వందల కోట్లు కావాలంటున్నారు. అందుగురించి కేంద్రం ఇస్తదో, ఇవ్వదో వదిలేసి మన రాష్ట్రం సంపన్న రాష్ట్రమని మీరే చెబుతున్నారు. కాబట్టి, అతిథులకు ఇబ్బంది కలుగకుండా బాగా నిర్వహిస్తారని ఆశిస్తూ గౌరవ ముఖ్యమంత్రి గారు పర్సనల్‌గా రెవ్యూ చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినట్లు ఈ సభా సమావేశాలు ముగిసిన తరువాత అఖిలపక్షం అని కాకుండా ఏ జిల్లాకాజిల్లా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మంత్రులతో, జిల్లా కలెక్టర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి పుష్కరాల గురించి రెవ్యూ చేయడం జరుగుతుంది. కనీసం ఒకటి, రెండు చోట్లకు వెళ్లి పనుల నాణ్యత ఏవిధంగా ఉందనేది పరిశీలించడం జరుగుతుంది.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారు కూడా అన్ని జిల్లా కలెక్టర్లతో పుష్కరాల విషయమై రెవ్యూ చేశారు. మళ్లీ ఒకసారి రెవ్యూ చేయమని ఆదేశిస్తాము. రోడ్ల విషయంలో కూడా ప్రతి పది రోజులకోసారి ఏ, ఏ పరిస్థితుల్లో ఉన్నాయనేది నివేదిక తెప్పించుకుంటున్నాము. దేవాదాయ శాఖ తరఫున బి.టి. రోడ్లు మరియు ఘాట్స్ పనులు చేయాలని చూస్తున్నాము. అవి పూర్తయితే విద్యుత్తును ఏర్పాటు చేయాలని చూస్తున్నాము. అలాగే మంచినీటి సౌకర్యం గురించి ఆర్.ఓ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని చూస్తున్నాము. సానిటేషన్ కూడా నెల రోజుల్లో చేసుకోవచ్చు. Rain proof sheds వేయడానికి కూడా చూస్తున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక హైకోర్టు

**ప్రశ్న నెం.513 (55)** శ్రీ కర్నె ప్రభాకర్ : గౌరవనీయులైన గృహ నిర్మాణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) తెలంగాణ రాష్ట్రం కోసం విడిగా ఒక హైకోర్టును ఏర్పాటు చేయడంలో తీవ్రమైన జాప్యం కారణంగా ప్రజలు అలాగే న్యాయాధికారులు కూడా బాధలకు, అసౌకర్యానికి గురవుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, వీలైనంత త్వరలో ప్రత్యేక హైకోర్టు ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించడానికి తీసుకున్న చర్యలేమిటి;

(ఇ) హైకోర్టు విభజనను ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

గౌరవనీయులైన గృహ నిర్మాణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి) : (అ) అవునండీ.

(ఆ) 2014, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని 31వ విభాగం ప్రకారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం విడిగా ఒక హైకోర్టు ఉండాలి. హైదరాబాదులోని హైకోర్టు, తెలంగాణ రాష్ట్రానికి హైకోర్టుగా ఉంటుంది. ప్రత్యేక హైకోర్టు కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నది.

(ఇ) వీలైనంత త్వరలో హైకోర్టును విభజించడమవుతుంది.

శ్రీ కర్నె ప్రభాకర్: అధ్యక్షా, రాష్ట్ర సాధనలో మన భాగస్వామ్యం ఎంతుందో, అంతే స్థాయిలో న్యాయవాదుల పోరాటం కూడా ఉంది. అంతిమంగా తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాము. తెచ్చుకున్నటువంటి రాష్ట్రంలో సబ్బండ వర్ణాలు సంతోషంగా ఉంటాయనుకుంటే అడ్వకేట్లు మాత్రం ఐదు సంవత్సరాలు ఎట్లా అయితే పోరాటం చేశారో మళ్లీ వచ్చిన తొమ్మిది నెలలుగా నిరంతరంగా అలానే పోరాటం చేస్తూనే ఉన్నారు.

కానీ, ఆనాడు లోక్‌సభలో, రాజ్యసభలో తెలంగాణ బిల్లు పాస్ కాగానే మా పార్టీ అధ్యక్షుల వారు శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారు ఆనాటి యుపిఏ ఛైర్ పర్సన్ దగ్గరకు వెళ్లి ప్రధానంగా ఏడు అంశాల్ని ప్రస్తావించడం జరిగింది. దాంట్లో భాగంగానే ఉమ్మడి హైకోర్టును చాలా స్పష్టంగా వ్యతిరేకించడం జరిగింది. కానీ, ఈరోజు ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని 31వ భాగం ప్రకారం తెలంగాణాకు సంబంధించిన కోర్టు తెలంగాణాకు ఉండాలి. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ప్రత్యేకంగా ఇంకొక కోర్టు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది.

ఈరోజు న్యాయవాదుల భయం ఏమంటే, ఒకవేళ ఉమ్మడి హైకోర్టులో ఉద్యోగ నియమాకాలు జరిగినట్లయితే మళ్లీ 35 సంవత్సరాల వరకు మాకు ఉద్యోగాలు రావనే భయం వారిని వెంటాడుతుంది. అది నిజం కూడాను. ఇటువంటి సందర్భాల్లో ప్రభుత్వ పక్షాన ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వంతో ఏమైనా సంప్రదించారా. ఒకవేల సంప్రదించినట్లయితే, ఎప్పటిలోగా ఈ విభజన పూర్తవుతుంది. ఇప్పటివరకు అడ్వకేట్లను సంప్రదించి వారికి నచ్చజెప్పే ప్రయత్నం ఏమైనా చేశారా. వీటిపైన సూటిగా సమాధానమివ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన దానికి తెలంగాణ రాష్ట్రంలో హైకోర్టు విభజన విషయంలో ఇప్పటికే ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేయడం జరిగింది. గతంలో గౌరవ ముఖ్యమంత్రి గారు హైకోర్టు విభజన సత్వరమే చేపట్టాలని ప్రధానమంత్రి గారితో మరియు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించడం జరిగింది.

హైదరాబాద్‌లోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని న్యాయమూర్తులందరు కూడా తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసి హైకోర్టు కలిసి ఉండడం వల్ల ఇబ్బంది అవుతుందని చెప్పి వాళ్లందరు కూడా 45 రోజుల నుండి కోర్టు విధులను బహిష్కరించడం జరిగింది. దానివల్ల కేసులు పరిష్కారం కాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారనే దానిని దృష్టిలో పెట్టుకొని గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా హైకోర్టు విభజన విషయమై కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించడం జరిగింది.

సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం జూనియర్ సివిల్ జడ్జీల నియమాకాలు జరిగితే ఇబ్బంది అవుతుందనే ఆలోచనతో ఆ ప్రక్రియ కూడా నిలుపుదల చేయాలని ప్రభుత్వం సుప్రీంకోర్టులో, హైకోర్టులో కేసులు వేయడం జరిగింది. పరీక్షలు జరపండి కానీ, పరీక్షల పేపర్లు మాత్రం సీల్డ్ కవర్‌లో పెట్టి మళ్లీ జడ్జిమెంట్ వచ్చేవరకు దానిని ఆపాలని హైకోర్టు ఆదేశాలివ్వడం జరిగింది.

నిన్నా, మొన్నా కూడా న్యాయవాదులతో నేను మరియు గౌరవ ముఖ్యమంత్రి గారు చర్చించడం జరిగింది. వారి అభ్యర్థనలు కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఢిల్లీలోని పార్లమెంటులో తెలంగాణ పార్లమెంటు సభ్యులు ప్రశ్నలు వేయడం జరిగింది. దానికి కేంద్ర న్యాయశాఖ మంత్రి గారు హైకోర్టు విభజన ప్రక్రియ మొదలుపెడతామని సమాధానమివ్వడం జరిగింది. కానీ, ఇంతవరకు కాలేదని అందరిలో ఆందోళన ఉంది.

నిన్ననే న్యాయవాదులతో మాట్లాడి విధులకి హాజరు కావాలని రెక్వెస్టు చేయడంతో వారు నిన్న సాయంత్రం విధులకు హాజరవుతున్నట్లుగా ప్రకటన ఇవ్వడం జరిగింది. వారందరికీ కూడా హృదయపూర్వక కృతజ్ఞతలు. హైకోర్టు విభజన విషయంలో ప్రభుత్వం ఎంత కృషి చేయాలో, అంత కృషి చేస్తుందని తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః ప్రశ్న నెం.436 సభ్యుడి కోరికమేరకు వాయిదా వేయడం జరిగింది.

## రిజిస్ట్రేషన్ మరియు స్టాంపు డ్యూటీల వసూలు

ప్రశ్న నెం. 455 (57) సర్వశ్రీ అరికెల నర్సారెడ్డి, పోట్ల నాగేశ్వర రావు :గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రిగారు (రెవెన్యూ) దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) రాష్ట్రంలోని చిన్న, సన్నకారు రైతుల నుండి రిజిస్ట్రేషను, స్టాంపు సుంకం వసూలును నిలిపివేయాలనే ప్రతిపాదన ఏదైనా ఉందా?

(ఆ)అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రిజిస్ట్రేషను, స్టాంపులు) (శ్రీ మహమూద్ అలీ) : (అ) లేదండీ.

(ఆ)ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పోట్ల నాగేశ్వర రావుః అధ్యక్షా, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖతో రెవెన్యూ శాఖకు సమన్వయం లేకపోవడం వల్ల కోర్టుల్లో అనేకవాజ్యాలు పెండుంగులో ఉన్నమాట వాస్తవమేనా. రిజిస్ట్రేషన్ అయిన వెంటనే కర్ణాటక రాష్ట్రం తరహాలో రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేసే విధంగా అనుసంధానం చేసేటువంటి పథకం ప్రభుత్వం వద్ద ఏమైనా ఉన్నదా. ఇలా జరగకపోవడం వల్ల, ఆస్తి కొన్నటువంటి వారు రిజిస్ట్రేషను కార్యాలయంలో రిజిస్టర్ చేసుకుంటున్నారు. కానీ, పహాణీల్లో పేరు మారడం లేదు. పహాణీల్లో పేరు మారకపోవడం వల్ల కొన్ని రోజుల తరువాత అమ్మిన వారే కొన్న వారిమీద కేసులు వేస్తున్నారు. అలా కేసులు వేసినప్పుడు కొన్న వారికి ప్రభుత్వం ఎంతవరకు న్యాయం చేస్తుంది. దీనిపై ఆలోచించి దానిని అనుసంధానం చేస్తుందా, లేదా తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ (ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ) : అధ్యక్షా, భూములు చాలా లిటిగేషన్‌లో ఉన్నాయి. రిజిస్ట్రేషను కార్యాలయంలో రికార్డు ఉందంటే, రిజిస్టర్ చేయడం లేదు. రికార్డు లేదంటే రిజిస్టర్ చేస్తున్నారు. ఇప్పుడు మొత్తం కంప్యూటర్ సిస్టమ్ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 140 రిజిస్ట్రేషను కార్యాలయాలున్నాయి. పూర్తిగా computerized అయిన తరువాత రిజిస్టర్ చేయడం జరుగుతుంది.

శ్రీ పోట్ల నాగేశ్వర రావు : అధ్యక్షా, నేను భూమి కొనుక్కొని రిజిస్టర్ చేసుకుంటున్నాను. దానికి ప్రభుత్వం నాకు హక్కు కల్పించాలి. కానీ, మళ్లీ నేనే రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగి నా ఆస్తిని నా పేరు మీద mutation చేయండి అని అడగాల్సిన దుస్థితి కొనుక్కున్న వాడికి ఎందుకు రావాలి సార్. దాంట్లో ఏమైనా మార్పులు చేస్తున్నారా అని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ : భూములేమున్న లిటిగేషన్ ఉందంటే, రిజిస్టర్ చేయడం లేదు. కానీ, క్లియర్‌గా ఉంటే మాత్రం రిజిస్టర్ చేయబడుతుంది.

## రాష్ట్రంలో శూన్య స్థాయి వ్యాపార నియంత్రణ

**ప్రశ్న నెం.363 (58)** శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, : గౌరవనీయులైన వాణిజ్య పన్నుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) తెలంగాణ రాష్ట్రంలో జీరో వ్యాపారాన్ని నివారించడానికి ఏమేని చర్యలను తీసుకోవడమయిందా ;

(ఆ)ఆదాయం పెంపు కోసం ఆన్‌లైన్ అమ్మకాలను నివారించేందుకు అవసరమైన సవరణలను తీసుకురావాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా?

గౌరవనీయులైన వాణిజ్య పన్నులు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి (శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్): (అ) అవునండీ.

(ఆ)అవునండీ ప్రభుత్వ పరిశీలనలో ఉందండీ.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు ఎప్పుడూ అంటూ ఉంటారు. మన రాష్ట్రం సంపన్న రాష్ట్రం. కాబట్టి, విపరీతమైన ఆదాయం ఉంటుంది. ఆదాయ వనరులు ఉన్నాయి కాబట్టి ఇష్టం వచ్చినట్లు ఖర్చుపెట్టవచ్చని అంటుంటారు. మార్కెట్‌లో జీరో బేస్‌డ్ బిజినెస్ జరుగుతోంది. అంటే, పన్నులు ఎగవేసేటువంటి ఆలోచనతో వ్యాపారస్తులు చాలామంది ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తారు.

అందులో ప్రత్యేకంగా మన హైదరాబాద్ నగరంలో ఇంకా ఎక్కువగా ఉంటుంది. చాలామంది ఏ వ్యాపారం చేసినా అదే దృక్పథంతో చేస్తుంటారు. టాక్స్‌లు చెల్లించకుండా వ్యాపారంలో లాభాలు ఎలా పొందాలనే ఆలోచన ఉంటుంది. దానివల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం రాకుండా పోతుంది. అందుకని, విదేశాల్లో పకడ్బందీగా పన్నులు ఎలా వసూలు చేస్తున్నారో, ఆ విధానాన్ని మన రాష్ట్రంలో కూడా ప్రవేశపెట్టాలి. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో పన్నుల వసూల్లో ఎటువంటి రాయతీలు ఉండవనే రీతిగా కార్యక్రమాలు చేపట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉందా అని మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ (వాణిజ్య పన్నుల శాఖామాత్యులు)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిగారు తెలియజేసినట్లుగా commercial tax departmentలో

మొదటినుండి జీరో బేస్డ్ వ్యాపారమనేది చాలా ప్రాంతాల్లో జరుగుతోంది. నేను మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత అధికారులతో సమీక్షా సమావేశం పెట్టి కార్యాలయంలో కూర్చొని పన్నులు వసూలు చేయడమే కాకుండా తప్పనిసరిగా ప్రతి వారం ఒక ప్రాంతాన్ని సందర్శించాలని అధికారులకు ఆదేశాలివ్వడం జరిగింది.

గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు చెప్పినట్లు రాబోయే కాలంలో దీనిని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి ఎప్పటికప్పుడు వ్యాపార సంస్థలలో జరిగే లావాదేవీలను ఆడిట్ చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఫ్రెండ్లీ ప్రభుత్వమని ఉద్యోగస్తులకు ఏవిధంగానైతే చెబుతున్నామో వ్యాపారస్తులకు కూడా అదేవిధంగా చెబుతున్నాము. మన రాష్ట్రం బంగారు తెలంగాణ నిర్మాణం కావాలంటే, మీది ప్రధానమైన భూమిక ఉంటుందని, వ్యాపారం చేసుకోండి ప్రాపర్‌గా పన్నులు చెల్లించండని తెలియజేస్తున్నాము. మా అధికారులు కూడా ఎప్పటికప్పుడు వ్యాపారస్తులతో మరియు వ్యాపార సంఘాల నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతోంది. అలాగే పన్నులు చెల్లించని వారిమీద కూడా చర్యలు పెద్దఎత్తున తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాము. వాటి results కూడా ఎప్పటికప్పుడు మాకు వస్తున్నాయని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది.

**11.20 ఉ.** మిస్టర్ ఛైర్మెన్: Qn.No. 532 సభ్యుడి కోరికమేరకు వాయిదా వేయడం జరిగింది.

## చెరువుల ఆక్రమణ
## ఇన్‌ఫార్మర్‌లకు ప్రత్యేక నిధులు

ప్రశ్న నెం.320 (60) సర్వశ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్, పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎం.ఎస్. ప్రభాకర్ రావు, : గౌరవనీయులైన రెవెన్యూ (వాణిజ్య పన్నులు) శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) వాణిజ్య పన్నుల శాఖలో ఇన్ఫార్మర్‌లను నియమించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా ;

(ఆ) ఈ ఇన్ఫార్మర్‌ల కోసం ఏదేని ప్రత్యేక నిధిని కేటాయించడమయిందా ;

(ఇ) అయితే, విధి విధానాలేమిటి?

గౌరవనీయులైన వాణిజ్య పన్నులు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్.

(అ) లేదండీ.

(ఆ) అవునండీ.

(ఇ) రెవెన్యూ శాఖ (ఎస్.ఎస్) జారీ చేసిన 7-5-1985 తేదిగల జి.ఓ.ఎం.ఎస్.నెం.463లో, ప్రస్తుతం, సేకరించిన పన్నులో రూ.10,000/లు లేదా 10 శాతం, ఏది తక్కువగా ఉంటే ఆ మొత్తాన్ని ఇన్ఫార్మర్‌లకు ఇవ్వడానికి గానీ, లేదా శాఖలోని ప్రత్యేక నిఘా విభాగం ఎగవేత చర్యలపై డేటాబేసును సేకరించడానికి గానీ వినియోగించడమవుతుంది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, మంత్రిగారు సమాధానం సింపుల్‌గా చెప్పేసినారు. మనకు తెలుసు పోలీస్ వ్యవస్థలో informers ఉంటారని. అలాగే Income-Tax Department లో కూడా వాళ్లు ఉంటారు. ప్రభుత్వానికి అవసరమైన సమాచారం అందచేసి, ఆదాయం కల్పించిన వారికి, కొంత డబ్బును incentive లేదా ఇనాం గా ఇస్తారు. మీరు 2015-16 బడ్జెటులో రూ.11,000కోట్లు అదనంగా తీసుకువస్తామని చెప్పారు. ఈ డబ్బును ఏ రూపంలో తీసుకువస్తారు, ఎవరిమీద టాక్స్ వేయబోతున్నారు, లేదా టాక్స్ ఏమన్నా పెంచుతున్నారా, దీనిని ఎక్కడనుంచి generate చేయబోతున్నారు? VAT పెంచబోతున్నారా?

کیسے 11 ہزار کروڑ روپے ہم ریوینیو کیسے generate کرنا چاہ رہے ہیں؟ کیا پبلک کے اوپر بوجھ ڈالنا چاہ رہے ہیں؟ اور جو لوگ حقیقت میں چوری کا کام کر رہے ہیں، ان لوگوں کو ٹیکس میں پکڑنے کے بارے میں کیا آپ کا ڈپارٹمنٹ سوچ رہا ہے؟

శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్: అధ్యక్షా, మిత్రులు షబ్బీర్ అలీగారు అడిగినట్లు Informer వ్యవస్థ ఈ రోజు ఉన్నటువంటిది కాదు. చాలా సంవత్సరాల నుండి ఉన్నప్పటికీ, దీనిని properగా utilize చేసుకోకపోవడం మూలాన, మనకు చాలా వరకు ఇబ్బందులు వస్తున్నాయి. ఈ మధ్య కాలంలోనే అధికారులతో చర్చలు జరిపాము. కర్నాటక, రాజస్థాన్ వంటి రాష్ట్రాలకు కొంతమంది అధికారులను పంపి, అక్కడి విధానాలు పరిశీలించడం జరిగింది. ఇటువంటి కార్యక్రమాలు చేయడం వలన, కమర్షియల్ టాక్సెస్ డిపార్టుమెంటుకి ఆదాయం పెరిగే అవకాశం ఉన్నది. ఎవరైతే మనకు inform చేస్తారో, అటువంటివారిని గుర్తించి, వారికి తగువిధంగా పారితోషికం ఇవ్వాలనే ఉద్దేశంతో, ఈ బడ్జెటులో రెండుకోట్ల రూపాయలను ప్రతిపాదించడం జరిగింది. వారి వివరాలను రహస్యంగా ఉంచి, మనకు వచ్చేటటువంటి ఆదాయం నుండి ఒక పదిశాతం ఇవ్వాలనే ఉద్దేశంతోటి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము. రెండవ అంశం

రూ.11,000కోట్ల గురించి అడిగారు. అది ఈ ప్రశ్నకు సంబంధించిన అంశం కాదు. కాబట్టి దయచేసి మీరు వేరే రూపంలో వస్తే తప్పకుండా సమాధానం చెబుతాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, సంబంధం లేకున్నా, టాక్సు ఎట్లా పెంచుతున్నారు? పదిశాతం incentive ఇస్తామని చెప్పారు. Already implementationకి orders ఇచ్చినారా? మీ జవాబు vague గా ఉంది. రెండవది ఈ రాష్ట్ర బడ్జెట్ రూ.1,15,000కోట్లకి చేరాలంటే మీ డిపార్టుమెంటుదే ముఖ్య పాత్ర ఉంది. మీ దాంట్లోనే రూ.24,000 కోట్ల బడ్జెటు చూపించారు. ఈ సంవత్సరం రూ.11,000కోట్లు అదనంగా తెస్తామంటున్నారు. ఈ రాష్ట్రం ముఖ్యంగా Sales Tax మీద నడుస్తున్నప్పుడు, taxes పెంచుతున్నారా, లేదా చెప్పండి.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రిగారిని మీ ద్వారా కోరుకునేది ఇందులో సంబంధం ఉందా, లేదా అన్నది కాదు. Spirit of the question చూడండి. తేది:7.5.1988 నాటి G.O.No. 463 ప్రకారం ఈ వ్యవస్థ ఎప్పటినుంచో వస్తున్నదని చెప్పారు. అయ్యా మీ ద్వారా వారిని కోరేది international marketలో oil rates తగ్గినప్పటికి, డీజిల్ మీద, పెట్రోల్ మీద పన్ను వేసి, ప్రజల మీద భారం వేసే ఆలోచన చెయ్యకండి. పన్నులు లేని పాలన అని మీరు హామీ ఇచ్చారు. Incentives కి మీరు కేటాయించిన రెండు కోట్లు నామమాత్రం. ఆ మొత్తాన్ని పెంచే ఆలోచన ఉందా? దీనికి comprehensiveగా ఒక Task Forceని నియమించి, తగు publicity ఇచ్చి, ప్రజలలోకి తీసుకువెళ్లండి. ఎవరైతే జీరో వ్యాపారం చేస్తున్నారో, పన్నుల ఎగవేతకు పాల్పడుతున్నారో అలాంటి వారికి ఒక భయం ఉండాలి. దానికి ఒక exercise అవసరం. ఇందులో అధికారులే కాకుండా, ప్రజాక్షేత్రంలో అందరినీ భాగస్వాములను చేసి, పెద్ద ఎత్తున చేపట్టవలసిన అవసరం ఉంది. అలాగే on-line business ని కూడా నియంత్రించాలి. వారు ఎక్కడా రూపాయి టాక్సు కూడా కట్టకుండా, వ్యాపారాలు చేసుకుంటున్నారు. అందుకని ప్రతిపక్షాలు ఇచ్చే సూచనలు పరిగణనలోకి తీసుకుని, income generate చేసే మార్గాలు వెదకండి. రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలనే ఉద్దేశం తప్పితే, మరొకటి కాదు. మంత్రిగారు ఆ రకంగా సమాధానం చెప్పి, చర్యలు కూడా చేపడతారని ఆశిస్తున్నాను.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు(స్థానికసంస్థలు – హైదరాబాద్): అధ్యక్షా, Informers కొరకు ఒక పది శాతం వారికి ఇవ్వడం జరుగుతుందని మంత్రిగారు చెప్పడం జరిగింది. మరి గత సంవత్సరంలో informers ద్వారా ఎంత ఆదాయం సమకూరింది? అలాగే ఈ విధానం చుట్టుపక్కల ఉన్న రాష్ట్రాలలో అమలు జరుగుతుందా? అలాగే ప్రతి వ్యాపారస్థుడి దగ్గర రెండు బిల్స్ ఉంటాయి. ఒకటి duplicate, ఒకటి original. ఈ విషయం ACTO, DCTO అందరికి తెలుసు. టాక్స్ కావాలంటే ఒక బిల్లు , టాక్స్ వద్దనుకుంటే ఇంకో బిల్లు ఇస్తారు. ఇదంతా ఒక పెద్ద కుట్ర. దీనిపైన vigilance పెట్టే ఆలోచన ఉందా? రెండవది integrated check posts అని మన చుట్టుపక్కల రాష్ట్రాలలో ఉన్నాయి. మన దగ్గరున్నవి పాతబడి, out-dated అయిపోయాయి. వాటిలో scanning facilities గాని, అవసరమైన ఇతర సౌకర్యాలు లేవు. ఒక లారీ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చినప్పుడు, వీరికి weigh bill చూసే అధికారం మటుకే ఉంటుంది కాని, లారీ చెక్ చేసే అధికారం వీళ్లకి ఉండదు. అందుకని ఒక స్కానింగ్ మిషన్ ఏర్పాటు చేసి, ఆ లారీలో ఉన్న సరుకు ఏమిటని పరీక్షించవలసిన అవసరం ఉంది. కాబట్టి అటువంటి ప్రతిపాదన ఏదన్నా ఉందా?

శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్: అధ్యక్షా, గౌరవ సభ్యులు చేసిన సూచనలని తప్పకుండా పరిగణనలోకి తీసుకోవడమే కాకుండా, పెద్దలు షబ్బీర్ అలీగారు అడిగినట్లు ఈ informer వ్యవస్థని ఇంకా పకడ్బందీగా చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నాము. ఈ విధానం గత ప్రభుత్వ కాలంలో కూడా ఉండేది. అప్పుడు వారికి ఒక పదివేల రూపాయలు ఇస్తుండేవారు. దానిని ఇప్పుడు ఏభైవేల రూపాయలకు పెంచడం జరిగింది. వ్యాట్ రూపేణా రూ.11,000కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేసాము. ఇందులో రకరకాల మార్గాలు ఉన్నాయి అధ్యక్షా. టాక్సులు పెంచవలసిన అవసరం లేదు. రాష్ట్రంలో గాని, దేశంలో గాని జరుగుతున్న పరిణామాలు ఒక్కసారి ఆలోచించమని కోరుతున్నాను. ఇంతకుముందు ప్రభాకర్‌గారు అడిగారు. Integrated check posts ఏవైతే ఉన్నాయో, అవి outdated అయిపోయినాయి. కాబట్టి ఈ బడ్జెట్‌లో రెండు integrated check postsని పకడ్బందీగా ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎప్పటికప్పుడు మానిటర్ చేయడానికి స్కానర్స్‌గాని, CC cameras గానివ్వండి, ఏర్పాటు చేయబోతున్నాము. బార్డర్స్‌లో ఉన్న check postsలో మామూలుగా చెక్ చేసి పంపిస్తున్నారు. చాలా సంవత్సరాలనుంచి ఇక్కడ రొటీన్‌గా తనిఖీలు జరుగుతున్నాయి. ఈ రోజు ప్రభుత్వానికి వివిధ రూపాలుగా కోర్టుకేసుల ద్వారా అంటే Supreme Court ద్వారాగాని, High Court ద్వారాగాని, లేదా Tribunal ద్వారా గాని సుమారు రూ.3,500కోట్ల ఆదాయం రావలసి ఉంది. ఈ

కోర్టుకేసులు ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉంటూ వస్తున్నాయి. మొన్న కేబినెట్‌లో చర్చించి, special permission తీసుకోవడం జరిగింది. మా డిపార్టుమెంటుకి అవసరమైన పక్షంలో సుప్రీం కోర్టు నుంచి ముగ్గురు సీనియర్ అడ్వకేట్స్‌ని engage చేయాలని నిర్ణయించడం జరిగింది. కాబట్టి ఆదాయం పెరిగే మార్గాలు అనేకం ఉన్నాయి.

ఈ కేసులు కూడా త్వరగా పరిష్కారమయినట్లయితే, మనకు మరిన్ని వనరులు సమకూరుతాయి. రెండవది మిత్రులు సుధాకర్ రెడ్డిగారు అడిగినట్లు ఈ రోజు పెట్రోలు కాని, డీజిల్ కానివ్వండి ఇది మేము పెంచింది కాదు, భారత ప్రభుత్వ నిర్ణయం. అన్ని రాష్ట్రాలలో మాదిరిగానే, crude oil ధరలు పెరిగిపోవడం వలన, తప్పనిసరై, మనం కూడా పెంచడం జరిగింది. నేను మిత్రులకు ఒక హామీ ఇవ్వదలచుకున్నాను. ప్రభుత్వం పకడ్బందీగా Commercial Taxes డిపార్టుమెంటుని నిర్వహించాలని భావిస్తోంది. ఆదాయం పెంచుకోవడం కోసం వ్యాపారస్తులని ఇబ్బంది పెట్టాలని ఏ కోశానా లేదు. మీరు proper గా వ్యాపారం చేసుకోండి, అలాగే టాక్సులు కూడా proper గా చెల్లించండి. ఇది మా పాలసీ. అదే విధంగా online వ్యాపారం గురించి మిత్రులు చెప్పారు. Manufacturing ఎక్కడైతే జరుగుతున్నదో అక్కడే tax collect చేయడం జరుగుతున్నది. వేరే రాష్ట్రాలలో తయారుచేసి మన దగ్గర అమ్మడం, లేదా మన దగ్గర తయారుచేసి, వేరే రాష్ట్రాలలో అమ్మడం. ఈ విషయంలో మా డిపార్టుమెంటు నుంచి ఒక చట్టాన్ని తీసుకురావాలనే ఆలోచన ఉంది. వ్యాపారస్తులను కూడా బంగారు తెలంగాణలో భాగస్వాములు కావలసిందిగా మేము ఆహ్వానిస్తున్నాము. ఎందుకంటే మీరు కరెక్టుగా tax pay చేయడం మూలాన్నే ఈ రాష్ట్రం అభివృద్ధి జరుగుతుంది, రేపు మీరు కూడా మీ భాగస్వామ్యం గురించి గర్వంగా చెప్పుకోవచ్చు. అలాగే మా డిపార్టుమెంటులో చాలా ఉద్యోగాలు భర్తీ కాకుండా ఉండిపోయాయి. ఆ ఖాళీలను భర్తీ చేసి, అవసరమనుకుంటే outsource క్రింద తీసుకోవడం, enforcementని, vigilanceని బలపరచడం చేయబోతున్నాం. ఆదాయం ఉన్న శాఖ కాబట్టి, full-fledgedగా ముందుకు వెళ్లాలని మా సంకల్పం.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు: Sir, one specific complaint. Commercial Taxes Department కి ఫలానా వ్యక్తి పన్నులు ఎగవేస్తున్నాడని నేను స్వయంగా ఒక ఫిర్యాదు చేయడం జరిగింది. అతని దగ్గర నుంచి పన్నులు వసూలు చేసారా, చేస్తే ఎన్ని లక్షలు వసూలు చేసారు? అలాగే మీకు information ఇచ్చినందుకు నాకు ఎంత పారితోషికం ఇస్తారు?

శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్: definite గా అధ్యక్షా. మీరు ఇచ్చిన సమాచారం వల్ల మాకు ఎంత ఆదాయం వచ్చిందో చూసి, తప్పకుండా మేము రివార్డు ఇస్తాము. అయితే ఆ complaint నా నోటీసుకైతే ఇంతవరకు రాలేదు.

మిస్టర్ ఛైర్మెన్: ప్రశ్నోత్తరాల సమయం ముగిసినందున, శ్రీ ఫారూక్ హుస్సేన్ గారు స్పెషల్ మెన్షన్ ఇచ్చి ఉన్నారు. వారిని చెప్పవలసిందిగా కోరుతున్నాను.

## ప్రత్యేక ప్రస్థావన

### Special Mention

جناب فاروق حسین (Janab Farooq Hussain): چیر مین صاحب! آج آپ کے توسط سے ہاؤس کے سامنے میں ایک اہم مسئلہ لانا چاہتا ہوں جو ہمارے **ملک** اور ریاست کے اقلیتوں کے مذہب اور جذبات سے جڑا ہوا ہے۔ چیر مین صاحب! چند دنوں سے مذاہب مخالف بیانات ہم کو دیکھنے میں، سننے میں اور پڑھنے میں آرہے ہیں۔ دو تین دن پہلے بھی بی جے پی لیڈر سبرا منیم سوامی کا ایک بیان ہمارے سامنے آیا ہے۔ انکا کہنا ہے کہ مساجد اور چرچس صرف عبادت گاہیں ہیں، ان کی کوئی مذہبی حیثیت نہیں ہے، اور ان کو مسمار کیا جاسکتا ہے۔ انکا یہ بیان **ملک** کی سلامتی کیلئے خطرہ اور سیکولرازم کیلئے نقصاندہ ہے۔ چیر مین صاحب! میں آپ کو یہ بھی بتانا چاہتا ہوں کہ جب سے مرکز میں بی جے پی کی زیر قیادت این ڈی اے برسر اقتدار آئی ہے اس وقت سے فرقہ پرستوں کے عزائم بلند ہوئے ہیں اور وہ روز آنہ کسی نہ کسی طریقہ سے دوسرے مذاہب اور ان کے ماننے والوں کے جذبات کو مجروح کررہے ہیں۔ سوامی کا حالیہ بیان انتہائی متنازعہ اور بیہودہ ہے۔ یہ بات سمجھ سے باہر ہے کہ آخر وہ **ملک** کو کہاں لے جانا چاہتے ہیں اور یہاں کے شہریوں کو کس طرح جینے کا پیغام دے رہے ہیں۔ چیر مین صاحب! ہمارے **ملک** کی بنیاد سیکولرازم اور مذہبی رواداری پر قائم ہے کسی کو یہ اختیار نہیں کہ وہ دوسرے مذاہب کے ماننے والوں کی توہین کرے اور ان کے مذاہب کی شان میں گستاخی کریں۔ چیر مین صاحب! ہمارا **ملک** امن اور آپسی بھائی چارہ اور ایک دوسرے مذاہب کے احترام کا گہوارہ ہے۔ اس **ملک** کی خصوصیت گلاب کے پھول کے مانند ہے جو ساری دنیا کو اپنی خوشبو دیتا ہے لیکن چند دن سے گلاب کی پنکھڑیوں کی جگہ کانٹے نکل رہے ہیں۔ چیر مین صاحب! سوامی کے اس بیان کی میں سختی کے ساتھ مذمت کرتا ہوں اور مطالبہ کرتا ہوں کہ وہ مسلمانوں اور کرسچن اقلیتوں سے غیر مشروط معذرت خواہی کریں، اور اس ہاؤس سے درخواست کرتا ہوں کہ وہ بھی سبرا منیم سوامی کے بیان کے خلاف ایک مذمتی قرارداد منظور کرکے مرکز کو روانہ کرے اور یہ مطالبہ کرے کہ ان کے خلاف نا قابل ضمانت فوجداری مقدمات درج رجسٹر کرے۔ چیر مین صاحب! ہمارے ایوان میں سیکولر جماعتوں سے تعلق رکھنے والے قائدین کی کوئی کمی نہیں ہے جو یہ نہیں چاہتے کہ کسی مذہب اور اس کے ماننے والوں کی توہین ہو۔ چیر مین صاحب! میں حکومت تلنگانہ سے بھی درخواست کرتا ہوں کہ وہ سبرا منیم سوامی کو ئی ریاست تلنگانہ میں قدم رکھنے کی اجازت نہ دیں کیونکہ ہماری ریاست مذہبی رواداری، قومی یکجہتی اور آپسی بھائی چارگی کیلئے پورے **ملک** میں شہرت رکھتی ہے۔ میں آپ کو مثال دینا چاہتا ہوں کہ تلنگانہ سنکرات ہو کہ ہولی کی رنگولی یا پھر دیوالی ہو کہ محرم کی سواری، ہندو، مسلم، سکھ، عیسائی آپس میں مل جل کر مناتے ہیں۔ رمضان کی عید میں مسلمانوں کو مبارکباد دینے کیلئے ہندو بھائی ان کے گھر جاتے ہیں، یہ ہماری ایک تہذیب ہے جو گنگا جمنی کی مثال ہے۔ چیر مین صاحب! اس موقع پر میں **ملک** کی ایک اہم ترین مثال دینا چاہتا ہوں کہ آزادی سے پہلے پنڈت جواہر لال نہرو کے والد پنڈت موتی لال نہرو نے الہ آباد میں اپنا مکان تعمیر کرنے کے بعد اس کی نام رکھائی کیلئے جب اپنے قریبی دوست اکبر الہ آبادی کے پاس جاکر نام تجویز کرنے کی خواہش کی تو اکبر الہ آبادی نے کہا کہ آپ ایک کشمیری برہمن گھرانے سے تعلق رکھتے ہیں اور آپ کا خاندان تعلیم یافتہ ہے اور خود آپ اچھی خاصی معلومات رکھتے ہیں تو اس پر پنڈت

موتی لال نہرو نے جواب دیا کہ آپ میرے اچھے اور قریبی دوست ہیں، میں اپنے مکان کا نام آپ ہی کی تجویز سے رکھنا چاہتا ہوں، اس پر ابر الہ آبادی نے پنڈت موتی لال سے کہا کہ میرے مکان کا نام "عشرت منزل" ہے اور اس کا ہندی میں ترجمہ آنند بھون ہوتا ہے آپ یہ نام رکھ سکتے ہیں تو پنڈت موتی لال نے فوری تسلیم کیا اور اپنے مکان کا نام آنند بھون رکھا جہاں آج سینکڑوں ٹورسٹ روز آزادی کی جنگ کے علمبردار اس بھون کا نظارہ کرنے کیلئے آتے ہیں۔ یہ ہے ہمارے ملک کے ہندو مسلم اتحاد کی بنیاد۔ چیرمین صاحب! افسوس کی بات ہے کہ ہماری پولیس نے میڈیا میں شائع شدہ سبرامنیم سوامی کے متنازعہ بیان پر جس کی میڈیا میں زبردست چرچا ہوئی ہے سوموٹو کیس درج رجسٹر کرنے کو ضروری نہیں سمجھا ہے۔ چونکہ سبرامنیم سوامی کا بیان سارے اخباروں میں آیا ہے، اس لئے میں ہوم منسٹر صاحب اور چیف منسٹر صاحب سے ان کے خلاف ہماری ریاست میں بھی مقدمات درج رجسٹر کرنے کی مانگ کرتا ہوں، اور میں ہاؤس کو یہ بتانا چاہتا ہوں کہ ہمارا موقف فرقہ پرستی کے خلاف ہے چاہے یہ فرقہ پرستی مسلمانوں کی طرف سے ہو یا ہندوؤں کی طرف سے یا پھر دوسرے طبقات ہی کی طرف سے کیوں نہ ہو۔ شکریہ

మిస్టర్ ఛైర్మెన్: గౌరవ సభ్యులందరికీ ఒక సూచన. స్పెషల్ మెన్షన్ అంటేనే స్పెషల్. సబ్జెక్టును మాత్రమే చదివి, ఆ కాగితం hand-over చేయడమే స్పెషల్ మెన్షన్. అది ఇక్కడున్న సభ్యులందరికీ తెలుసు. అయినా మొత్తం చరిత్ర చదువుతున్నారు. దయచేసి ఇకమీదట ఎవరైనా స్పెషల్ మెన్షన్ ఇస్తే, సబ్జెక్ట్ మాత్రం చదివి, పేపర్‌ని handover చేయాలని కోరుతున్నాను. ఇక మీదట సభ్యులు ఆ విధంగా పాటిస్తారని ఆశిస్తున్నాను.

టీ విరామం కొరకు సభను 15 నిముషాలపాటు వాయిదా వేస్తున్నాను.

(Then the House is adjourned for Tea-break for 15 minutes at 11.38 A.M.)

12.00 మ.

(After tea break, the House reassembled at 12.00 noon with the Hon'ble Chairman in the Chair.)

## 2015-16 సంవత్సరపు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ (కొనసాగింపు)

మిస్టర్ ఛైర్మెన్: బడ్జెటుపై చర్చను కొనసాగించవలసిందిగా శ్రీ బి. వెంకట్రావ్ గారిని కోరుతున్నాను.

శ్రీ బి.వెంకట్రావ్(నామినేటెడ్): అధ్యక్షా, గౌరవనీయులు ముఖ్య మంత్రి గారి నాయకత్వంలో ఆర్థిక శాఖామాత్యులు ఈటల రాజేంద ర్‌గారు 2015-16 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన వార్షిక ప్రణాళిక రూ.1,15,689 కోట్లు ఉండడం చాలా సంతోషించదగ్గ విషయం. ఇందులో ప్రణాళికవ్యయం రూ.52383కోట్లు, ప్రణాళికేతర వ్యయం క్రింద రూ.63306కోట్లు, ఆర్థిక మిగులు రూ.531కోట్లుగా పేర్కొనడం చాలా సమంజసంగా ఉంది. రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని , వివిధ రంగాలకు సముచితమైన రీతిలో కేటాయింపులు చేయడం జరిగింది. ఈ బడ్జెటుని నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. ప్రత్యేక తెలంగాణ కోసం అలుపెరగని పోరాటం చేసి అసువులు బాసిన 481 మంది తెలంగాణ అమర వీరుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10లక్షల చొప్పున మొత్తం రూ.48.10కోట్లు అందజేయడం అభినందనీయం. ఆసరా పథకం క్రింద 2014 నవంబర్ 8 నుంచి ప్రతి నెలా ఇచ్చే పెన్షన్ మొత్తాన్ని పెంచడం చాలా సంతోషకరం. గత ప్రభుత్వం వృద్ధులకు, వితంతువులకు కేవలం నెలకి రూ.200లు మాత్రమే పెన్షన్ ఇస్తే, ఈ ప్రభుత్వం దాన్ని ఐదు రెట్లు పెంచి నెలకు వెయ్యి రూపాయలు ఇవ్వడం, అంతేగాకుండా ఇంతకు ముందు వికలాంగులకు నెలకి రూ.500లు ఇస్తే దాన్ని కూడా మూడు రెట్లు పెంచి రూ.1500లు ఇవ్వడం సంతోషంగా ఉంది. ఇందుకోసం బడ్జెటులో రూ.4వేల కోట్లు ప్రతిపాదించడం సమంజసంగా ఉంది.

అలాగే బీడీ కార్మికులకు 2015 మార్చి నుంచి భృతి క్రింద ప్రతి నెలా వెయ్యి రూపాయల ఆర్థిక సహాయం చేయడానికి ఈ బడ్జెటులో రూ.188కోట్లు ప్రతిపాదించడం హర్షించదగ్గ విషయం. అంగన్‌వాడీ కార్యకర్తల జీతాన్ని రూ.4200ల నుంచి రూ.7000లకు పెంచడం, సహాయకుల జీతాలు రూ.2450 నుంచి రూ.4500లకు పెంచడం, అంతేగాకుండా అంగన్‌వాడీ కేంద్రాలలో వంటపాత్రలు కొనుగోలు కోసం వన్‌టైమ్ గ్రాంటు క్రింద వెయ్యి రూపాయలు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉంది. అల్పాదాయం గల వర్గాలకు , పేద మధ్యతరగతి ప్రజలకు ఆహార భద్రత పథకం క్రింద గత ప్రభుత్వం మనిషికి నాలుగు కిలోల బియ్యం ఇస్తే, ఈ ప్రభుత్వం దాన్ని పెంచి మనిషికి ఆరు కేజీలు ఇవ్వడానికి నిర్ణయం చేయడం, అంతేగాకుండా గత ప్రభుత్వంలో కుటుంబానికి 20కేజీల కంటె ఎక్కువ బియ్యం తీసుకోవడానికి వీలు లేదని సీలింగు పెడితే ఆ సీలింగును తీసేసి కుటుంబంలో ఎంత మంది సభ్యులున్నా ప్రతి ఒక్కరికీ ఆరు కేజీల చొప్పున తీసుకోవచ్చని నిర్ణయించడం, ఇది బీద, పేద ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలియజేస్తున్నాను.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు గణనీయమైన పాత్రని పోషించారు. 45రోజుల పాటు సకల జనుల సమ్మెలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ కార్యకలాపాలను స్తంభింపజేశారు. కేంద్ర ప్రభుత్వం యొక్క కళ్లు తెరిపించారు. అటువంటి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, వారి జీతభత్యాలకు ఈ బడ్జెటులో రూ.22889కోట్లు ప్రతిపాదించడం చాలా సంతోషంగా ఉంది. వాళ్లకి తెలంగాణ స్పెషల్ ఇంక్రిమెంటు ఇవ్వడం, హెల్త్ కార్డులు ఇవ్వడం, అంతకంటె మించి ఆ ఉద్యోగుల కోరికమేరకు 43శాతం ఫిట్‌మెంటుతో పిఆర్‌సి ని ప్రకటించడం చాలా సంతోషంగా ఉంది. భవిష్యత్తులో, రాబోయే రోజుల్లో

బంగారు తెలంగాణ నిర్మాణంలో వారి సేవలు ఎంతో అవసరమని ఈ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం చాల సంతోషించదగ్గ విషయం.

షెడ్యూల్డ్ కులాల సంక్షేమానికి ఈబడ్జెటులో రూ.5547కోట్లు, షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళికకి రూ.8089కోట్లు కేటాయించడం వల్ల వారి అభివృద్ధి, సంక్షేమం మెరుగుపడే అవకాశాలు పూర్తిగా ఉన్నాయని తెలియజేస్తున్నాను. వ్యవసాయంపై ఆధారపడిన నిరుపేద షెడ్యూల్డ్ కులాల వారికి, భూమి లేని వారికి కుటుంబానికి మూడు ఎకరాల చొప్పున సాగుకి యోగ్యమైన భూమిని ఆ కుటుంబంలో మహిళ పేరు మీద ఇవ్వాలని నిర్ణయం చేయడం చాలా అభినందనీయం. ఈ పథకాన్ని మరింత బలోపేతం చేయడానికి ఈ బడ్జెటులో వెయ్యి కోట్లు కేటాయించడం చాలా సంతోషంగా ఉంది.

షెడ్యూల్డ్‌తెగల సంక్షేమం కోసం రూ.2878కోట్లు, షెడ్యూల్డ్‌తెగల ఉప ప్రణాళిక కోసం రూ.5036కోట్లు ఈ బడ్జెటులో కేటాయించడం వల్ల అది వారి అభివృద్ధికి, సంక్షేమానికి ఎంతో ఉపయోగపడుతుందని నేను భావిస్తున్నాను. యస్సీ, యస్టీ ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గించడానికి, కళ్యాణ లక్ష్మి పథకం క్రింద ఆడపిల్ల పెళ్లికి ముందే రూ.51వేలు అందజేయడం ఎంతో సంతోషించదగ్గ విషయం. ఇచ్చినా వాగ్దానాల మేరకు గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించడం, అంతేగాకుండా ఆదిలాబాదు జిల్లాలో కొమరం భీమ్ అమరత్వం పొందిన జోడేఘాట్‌ని సియం గారు సందర్శించడం, జోడేఘాట్ గ్రామాన్ని స్మారక ప్రదేశంగా అభివృద్ధి చేసేందుకు శంఖుస్థాపన చేసి దానికి రూ.25కోట్లు కేటాయించడానికి ప్రతిపాదించడం హర్షనీయం

వెనకబడిన తరగతుల సంక్షేమం కోసం ఈబడ్జెటులో రూ.2172కోట్లు కేటాయించడం చాలా సంతోషించదగ్గ విషయం. దీని వల్ల వీరికి అందే సంక్షేమ పథకాలు మరింత మెరుగుపడతాయని ఆశిస్తున్నాను. మైనారిటీ సంక్షేమం కోసం రూ.1105కోట్లు ఈ బడ్జెటులో కేటాయించడం చాలా సంతోషంగా ఉంది. ముస్లిం, సిక్కులు, దళిత క్రిస్టియన్ల ఆడపిల్లల పెళ్లిల్ల కోసం షాదీ ముబారక్ కార్యక్రమం ద్వారా ముహూర్తం కంటె ముందు ఒక్కొక్కరికి రూ.51వేలను అందజేయడం హర్షనీయం. హైదరాబాదులో క్రిస్టియన్ భవన్ నిర్మాణానికి ప్రభుత్వం భూమి కేటాయించి, రూ.10కోట్లు కేటాయించడం కూడా చాలా సంతోషించదగ్గ విషయమని మనవి చేస్తున్నాను.

వ్యవసాయ అనుబంధ రంగాలకు ఈ బడ్జెటులో రూ.8432కోట్లు కేటాయించడం చాలా సమంజసంగా ఉంది. జనాభాలో సగం మందికి వ్యవసాయమే జీవనాధారం. తక్షణ ఉపశ్రామనంగా బ్యాంకులో తీసుకున్న పంట రుణాల మాఫీ కోసం రూ.4250కోట్లు ప్రభుత్వం విడుదల చేయడం, అంతేగాకుండా 2015-16 బడ్జెటులో రుణ మాఫీ కోసం రూ. 4250కోట్లు ప్రతిపాదించడం కూడా చాలా అభినందనీయం. అలాగే 75శాతం సబ్సిడీ కల్పిస్తూ గ్రీన్ ఫార్మింగ్‌కి రూ.250కోట్లు, సూక్ష్మ సేద్యానికి రూ.200కోట్లు, వ్యవసాయోత్పత్తుల గిడ్డంగులు తక్కువ ఉన్నందుకు వాటి నిర్మాణానికి రూ.814.74కోట్లు ప్రతిపాదించడం చాలా సంతోషంగా ఉంది.

పారిశ్రామికాభివృద్ధికి రూ.973.74కోట్లు కేటాయించడం చాలా సమంజసంగా ఉంది. రాష్ట్రానికి అనేక పెద్ద పరిశ్రమలు రావలసిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే రాష్ట్ర ఆదాయం పెరుగుతుంది, నిరుద్యోగులకు ఉద్యోగాలు కూడా పెరుగుతాయి. గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్‌కి రూ.526కోట్లు, హైదరాబాదు మెట్రో వాటర్ సప్లైకి రూ.1000కోట్లు, అంతర్జాతీయ గుర్తింపు తెచ్చే మెట్రో రైలు ప్రాజెక్టుకి రూ.416కోట్లు కేటాయించడం సమంజసంగా ఉంది.

విద్యుత్ రంగానికి రూ.7400కోట్లు కేటాయించడం చాలా అభినందనీయం. ప్రస్తుతం 4320మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం మాత్రమే రాష్ట్రం కలిగి ఉందంటేసమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తోంది. విద్యుత్ రంగం అభివృద్ధి చెందాలంటే, విద్యుత్ ప్లాంట్లు ఎక్కువ పెట్టాలంటే బొగ్గు కావాలి, నిధులు కావాలి, నీళ్లు కావాలి. తెలంగాణాలో ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాదు, వరంగల్ జిల్లాలలో 125 సంవత్సరాలుగా సింగరేణి సంస్థ బొగ్గు తవ్వుతోంది. ఇంకా వంద సంవత్సరాలకు సరిపడ బొగ్గు నిల్వలు ఈ నాలుగు జిల్లాల్లో ఉన్నాయి. గోదావరి, కృష్ణాతోబాటు ఎన్నో జీవ నదులు తెలంగాణాలో ప్రవహిస్తున్నాయి. 14వ ఆర్థిక సంఘం చెప్పిన ప్రకారం, తెలంగాణాలో ఆర్థిక పరిస్థితి మంచిగా ఉంది. ఇన్ని ఉన్నప్పటికీ ఇక్కడ పరిశ్రమలు పెట్టకుండా, విద్యుత్ ప్లాంట్లు పెట్టకుండా కేవలం 4320మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని రాష్ట్రం కలిగి ఉందంటే ఇది విచారించదగ్గ విషయం. 2018కల్లా 23675మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి స్థాయికి రాష్ట్రాన్ని తీసుకుపోవాలని గౌరవ ముఖ్యమంత్రి గారు సరైన నిర్ణయం తీసుకున్నారు. దీనిని అందరూ బలపరచవలసిన అవసరం ఉంది. ఇది సాధ్యమేనని తెలియజేస్తున్నాను. తెలంగాణ జెన్కో ద్వారా ఆరువేల మెగావాట్లు, సింగరేణి కాలరీస్ సంస్థ ద్వారా రెండు వేల మెగావాట్లు మరియు యన్‌టిపిసి ద్వారా నాలుగువేల మెగావాట్లు అదనంగా ఉత్పత్తి చేయాలని సంకల్పించడం చాలా సంతోషించదగ్గ విషయం. తెలంగాణాలో పెద్ద పరిశ్రమ ఈ బొగ్గు పరిశ్రమ. దక్షిణ భారతదేశంలో ఏకైక బొగ్గు సంస్థ ఈ సింగ

రేణి కాలరీస్. ఈ సంస్థలో ఒకప్పుడు 1.16లక్షల మంది కార్మికులు ఉండేవాళ్లు. ఇప్పుడు సగానికి సగం తగ్గిపోయి 58వేల మంది కార్మికులు మాత్రమే పని చేస్తున్నారు. ఉత్పత్తి చూస్తే మూడు, నాలుగు రెట్లు పెంచారు. ఈ సంవత్సరం 52మిలియన్ టన్నుల బొగ్గుని ఉత్పత్తి చేస్తున్నాం . వచ్చే సంవత్సరానికి రాష్ట్రానికి కావలసిన బొగ్గుని ఇంకా 8వేల మిలియన్ టన్నులకి పెంచడానికి మేము సిద్ధంగా ఉన్నాం. వచ్చే ఐదు సంవత్సరాలలో సింగరేణి కాలరీస్‌లో 19కొత్త మైన్స్ తీస్తున్నారు. ఇప్పుడు 5వేల మందికి ఉద్యోగాలు ఇస్తామన్నారు, వచ్చే ఐదు సంవత్సరాలలో ఇంకొక 11వేల మందికి ఉద్యోగాలు ఇస్తామని అంటున్నారు. ఎక్కడి నుండో వచ్చే వారికి కాకుండా స్థానికులకే ఆ ఉద్యోగాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా సింగరేణి కాలరీస్‌లో voluntary retirement on medical grounds ఉంది, దీన్ని అక్కడ లోకల్‌గా తండ్రీ కొడుకుల ఉద్యోగాలంటారు. ఈ ఉద్యోగాలు ఇది వరకున్నాయి. 1981లో ఐయన్‌టియుసి మరియు వేరే యూనియన్ కలిసి సింగరేణి కాలరీస్ సంస్థతో ఒప్పందం చేసుకున్నారు. 1981 నుంచి 2000 సంవత్సరం వరకు ఈ తండ్రీ కొడుకుల ఉద్యోగాలు voluntary retirement on medical grounds కొనసాగాయి. దాని తర్వాత పోయాయి. వచ్చే ఐదు సంవత్సరాలలో 19 కొత్త మైన్స్ వస్తున్నప్పుడు, కొన్ని వేల మందికి ఉద్యోగాలు అవసరం ఉన్నప్పుడు ఇది వరకున్న అగ్రిమెంటుని పునరుద్ధరించి ఈ తండ్రీ కొడుకుల ఉద్యోగాలను voluntary retirement on medical grounds క్రింద ఇచ్చే ఏర్పాటు చేయాలని మీద్వారా రాష్ట్రప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తూ, నాకు ఈ బడ్జెటు మీద మాట్లాడే సదవకాశాన్ని కల్పించిన మీకు హృదయపూర్వక ధన్యవాదాలు చెబుతూ ముగిస్తున్నాను.

جناب پیر شبیر احمد(Janab Peer Shabbir Ahmed): جناب چیرمین صاحب! شکریہ کہ آپ نے مجھ کو بجٹ کے بارے میں کچھ کہنے کی اجازت دی۔ ہفتہ کے دن ہمارے سی ایم صاحب نے ان تمام چیزوں کے بارے میں ہمیں تیقن دیا، لائیٹ کے بارے میں، اور دوسری چیزوں کے بارے میں جو ہمارے ڈی ایس صاحب نے پیش کی تھیں جو قابل مبارکباد ہے۔ ہمارا تلنگانہ بننے کے بعد پہلی بار مجھے موقع دیا گیا، میں خوش قسمت سمجھتا ہوں کہ پہلی دفعہ ایک ریاست میں، حالانکہ وہاں پر آندھرا کے اندر جو ہوتا تھا ایم ایل سی کی حیثیت سے میں نے بہت کچھ کہہ دیا تھا، مگر وہاں پر عمل نہیں ہوا تھا، مگر ہمیں امید ہے کہ ہماری ریاست بننے کے بعد ہمیں ہر چیز ملے گی جو اقلیتوں کو ملنا چاہئے۔ میں ایک چیز عرض کرنا چاہتا ہوں کہ گورنر صاحب نے یہ کہا تھا کہ حسین ساگر کی صفائی کی جائے گی، بہت اچھی بات ہے کیونکہ باہر کے لوگ اور یہاں کے لوگ وہاں پر بہت زیادہ پھرتے ہیں، جو بدبو آتی ہے، اس سے نجات ملے گی۔ اسی طرح میں ایک بات کا مطالبہ کرتا ہوں کہ یہ جو ہماری موسی ندی بہتی ہے، وہاں پر ہماری تاریخ ساز عمارتیں موجود ہیں، ایک طرف ہائی کورٹ موجود ہے، ایک طرف عثمانیہ دواخانہ موجود ہے، ایک ہمارا بس ڈپو موجود ہے، وہاں پر ہزاروں لاکھوں لوگ آتے ہیں، ہائی کورٹ میں آتے ہیں، عثمانیہ دواخانہ میں آتے ہیں، وہاں پر موسی ندی میں ڈرینج کے لائین آجاتے ہیں اور یہاں سے وہاں تک پوری بدبو پھیلتی ہے۔ میری گزارش ہے کہ اس طرف بھی توجہ کریں، ہماری تاریخ ساز عمارتیں موجود ہیں۔ سی ایم صاحب نظام کی ہر عمارت کو اہمیت دیتے ہیں، لہذا ان چیزوں کو اہمیت دیتے ہوئے وہاں پر جو بدبو آتی ہے، اس کے لئے بھی انتظام کرنا ہمارے لئے ضروری ہے۔ دوسری ایک اور بات یہ ہے کہ کئی ورکرس کو وظیفہ دیا جارہا ہے، بہت اچھا ہے، میں اس کا خیر مقدم کرتا ہوں۔ اسی طریقہ سے ہمارے حمال جو رات دن بوجھ اٹھاتے ہیں، وہ پریشان ہیں، ان کو عمر ہونے کے بعد کبھی کوئی چیز نہیں ملتی، ان کو بھی اگر وظیفہ دیا جائے تو بہت اچھی بات ہوگی، اس کی طرف بھی غور کرنا چاہئے۔ ایک اور بات یہ کہنا چاہ رہا ہوں کہ ہمارے جو ہاسٹلس بنے ہوئے ہیں، بڑے بڑے اسکولوں کے لئے بنائے جارہے ہیں، بہت اچھی بات ہے، غریب بچوں کے لئے ہاسٹلس میں ہر قسم کی سہولت دی جانی چاہئے۔ ہر طرح کی facilities مل رہی ہیں، جو بغیر donation چاہے وہ اسکول ہوں یا مدارس ہوں جو چندوں پر چلتے ہیں، ان کے لئے بھی ذرا غور کریں، ان کے لئے گیاس کی سبسڈی ہے، لائیٹ کی سبسڈی ہے، ان بچوں کو بس کا پاس بھی دیا جائے تو بہت اچھا ہوگا، ان کے لئے بھی کافی سہولتیں ہوں گی کیونکہ وہ خود حکومت سے کوئی donation نہیں لے رہے ہیں، اور نہ طلبہ سے donation لیا جارہا ہے۔ یہ بات ضروری ہے کہ ان کو دیا جائے۔ دوسری اہم بات یہ ہے کہ حیدرآباد میں جو ہمارے سی ایم صاحب نے اعلان کیا کہ کرسچن بھون بنایا جائے گا، میں welcome کرتا ہوں، مبارکباد دیتا ہوں۔ اسی طرح بنجارہ بھون بنارہے ہیں، اور بھی کئی بناتے جارہے ہیں، بہت اچھی بات ہے۔ اقلیتوں کے لئے بھر ضرور ویسا ہی کریں اور ان کو مسلم بھون بنا کر دیا جائے، میں کہوں گا کہ وہاں پر مسلمان بچے تربیت حاصل کریں گے اور جو ہمارے چھوٹے موٹے تقریبات ہیں، وہاں پر ہزاروں روپے خرچ کر کے Function Hall لیا پڑتا ہے، اس کے لئے بھی سہولت ہوگی۔ ایک اور بات یہ ہے کہ شادی فنڈ جو 51,000 روپے کیا گیا ہے، بہت اچھی بات ہے، لیکن اس کے اندر یہ چیز رکھ دی گئی ہے کہ Birth Certificate لایا جائے۔ Birth Certificate لینے کے لئے اتنی کوششیں ہوتی ہیں ہمیں Birth Certificate ملتا نہیں ہے اور کہیں بھی جا کر ایم آر او کے پاس جاؤ یا کلکٹر کے پاس جاؤ، پھرنا پڑتا ہے، جیسا آدھار کارڈ ہے، Voters List ہے، اس میں عمر لکھی ہوئی ہے، اس کو اگر base بنادیا جائے تو اس سے ہزاروں لڑکیاں فائدہ اٹھا سکتی ہیں۔ ایک اور بات یہ ہے کہ ہمارے پاس تلنگانہ میں اردو اکاڈمی ہے، یہ تمام چیزیں ہیں، آج تک کوئی چیز نہیں بنائی گئی ہے، لہذا ان کی کمیٹیاں بنائی جائیں تا کہ ان تک پہنچ سکیں۔ ہر ضلع میں جو ممبر بن کر آئے گا، وہ ممبر وہاں جا کر حالات معلوم کرے گا، اقلیتوں کے جتنے بھی محکمے ہیں، آپ اس کو فوراً کیجئے۔ میں آپ کا شکریہ ادا کرتا ہوں کہ آپ نے مجھے موقع دیا۔

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ : అధ్యక్షా, బడ్జెట్‌పై మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నూతనంగా ఏర్పడిన రాష్ట్రంలో మొదటిసారిగా శాసనమండలిలో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టినటువంటి గౌరవ ఉప ముఖ్యమంత్రి గారైన శ్రీ కడియం శ్రీహరి గారు రూ.1,15,689కోట్ల బడ్జెట్‌తో ప్రజా సమస్యలు పరిష్కరించడం కోసం, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రస్తుత

బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ **"సర్వ జన హితాయ-సర్వ జన సుఖాయ"** అనే భావన వచ్చేటట్లు అనేక కార్యక్రమాలు పొందుపరచడం జరిగింది.

రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతు ఋణమాఫీ అని ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం బడ్జెట్‌లో ముందుగా రైతు ఋణ మాఫీని తీసుకోవడం జరిగింది. అందులో మొత్తం రూ.17వేల కోట్లకు గాను, ఈసంవత్సరానికి రూ.4,250కోట్లు మాఫీ చేసిన ఘనత ఈ రాష్ట్రప్రభుత్వానిదని తెలియజేసుకుంటున్నాను.

అనేక సంవత్సరాల నుండి గత ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి వల్ల గతంలో ఉన్నటువంటి వాతావరణానికి మరియు కరువుకాటకాల వల్ల నష్టపోయినటువంటి రైతులకి input subsidy ఇస్తామని చెప్పినప్పటికీ, ఎక్కడా కూడా ఇవ్వలేదు. రైతుల యొక్క ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రభుత్వానికి ఋణమాఫీ ఇవ్వాలనే అవసరం లేకపోయినప్పటికీ, గత ప్రభుత్వాలు ఇస్తామనే హామీనీ నిలబెట్టుకోకపోయినా ఆనాడు జరిగిన ప్రకృతి వైపరీత్యాలకు ఈనాటి ప్రభుత్వం వెంటనే సుమారు రూ.450కోట్లను విడుదల చేయడం జరిగింది. దానికి రైతుల తరఫున ప్రభుత్వానికి నేను ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

(At that juncture, the Hon'ble Deputy Chairman chaired the House.)

నిజామాబాద్‌లోని ఎర్రజొన్న రైతులకు ఏదైతే నష్టం జరిగిందో, వాటి బకాయిల కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు జరిగాయి. కానీ, అప్పుడున్నటువంటి ప్రభుత్వాలకు రైతులను ఆదుకోవాలనేటువంటి పరిస్థితుల్లో లేనప్పటికీ, ఈ ప్రభుత్వం వారికి రూ.11.50కోట్లను విడుదల చేయడం జరిగింది. ఎస్సీ/ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ఎవరైతే ఉన్నారో వారికి చెల్లించాల్సినటువంటి రాయితీలు ఏవైతే ఉన్నాయో, వాటిని కూడా సుమారుగా రూ.484కోట్లను ఈ ప్రభుత్వమే చెల్లించింది.

విద్యార్థుల విషయంలో కూడా గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసి కనీసం ఉపకార వేతనాలు విడుదల చేయలేకపోతే, ఈ ప్రభుత్వం వచ్చాక ఒకేసారి రూ.2,045కోట్లని విడుదల చేయడం జరిగిందని తెలియజేసుకుంటున్నాను.

ఈవిధంగా అనేక రకాలుగా గతంలో నిర్లక్ష్యం చేయబడినటువంటి కార్యక్రమాలను చేస్తూ, మళ్లీ ఇంకా కూడా మున్ముందు అనేకకార్యక్రమాలు తీసుకోవాలని చూస్తున్న తరుణంలో, బడుగు బలహీన వర్గాలకు, మైనారిటీలకు కావలసినటువంటి కళ్యాణలక్ష్మి గానీ, షాదీ ముబారక్ గానీ వీటికి ఎన్నికల్లో ప్రభుత్వం హామీ ఇవ్వనప్పటికీ సమాజంలో ఉన్నటువంటి ఈ వర్గాలకి మన కనీస బాధ్యతగా రూ.51వేలు విడుదల చేసినటువంటి పరిస్థితి ఈ ప్రభుత్వానిది.

ఆసరా లాంటి పథకాలను కూడా పెద్దఎత్తున తీసుకొని వాటికి దాదాపుగా రూ.4,000కోట్లని కేటాయించడం జరిగింది. గతంలో ఇక్కడున్నటువంటి ప్రజాప్రతినిధులంతా కూడా మంత్రుల చుట్టూ తిరిగి మా రోడ్డుకి గుంతలు పడ్డాయి, రోడ్లు చెడిపోయాయని రెన్యూవల్‌కి నిధులివ్వమని తిరిగేటువంటి పరిస్థితి ఉండేది. కానీ, ఈ ప్రభుత్వం ఎవరినీ అడగకుండానే, రాజకీయాలకు అతీతంగా తెలంగాణ జిల్లాలోని అన్ని పంచాయతీ రోడ్లకు రూ.4వేల కోట్లు, ఆర్ అండ్ బి రోడ్లకి రూ.10వేల కోట్లు నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించడం జరిగింది. అలాగే ప్రతి మండలాల్లో రెండు రోడ్ల లైను రావాలని, జిల్లాల్లో నాలుగు లైన్ల రోడ్లు రావాలనే ప్రణాళికతో కార్యక్రమాలు చేయడం జరుగుతోంది.

బీడీ కార్మికులు అనేక సంవత్సరాల నుండి ఉద్యమాలు చేస్తున్నారు. వారికి కూడా పింఛను ఇచ్చేటువంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. గతంలో నేను మూడు బడ్జెట్‌లను గమనించాను, చేనేత రంగానికి రూ.250కోట్లు కేటాయిస్తే, ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా తిరిగి అదే బడ్జెట్‌ను కేటాయిస్తూ వచ్చారు. అలాగే అంగన్‌వాడి వర్కర్స్‌కి కూడా పెంచడం జరిగింది. ప్రజాప్రతినిధులు కూడా మాకు కనీస వేతనం లేదంటే, వీళ్లందరికీ గౌరవ వేతనం పెంచడం జరిగింది. ఈ రాష్ట్రంలో పేదరికం పోవాలని, ప్రజలందరూ కూడా సుఖశాంతులతో ఉండాలని అనేక కార్యక్రమాలు చేపట్టినటువంటి గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు ప్రజారంజకమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టినటువంటి శ్రీ ఈటల రాజేందర్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి (ఉపాధ్యాయుల నియోజకవర్గం - మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్): అధ్యక్షా, బడ్జెట్‌పై ప్రసంగించే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత రూ.1,15,689కోట్లతో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు ఆర్థిక మంత్రి గారికి మరియు శాసన మండలిలో ప్రవేశ పెట్టినటువంటి ఉప ముఖ్యమంత్రి గారైన శ్రీ కడియం శ్రీహరి గారికి అభినందనలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ బడ్జెట్‌లో సంక్షేమం మరియు అభివృద్ధిని రెండింటిని కలిపి జోడెడ్లలాగా, ఒక బండిలోని రెండు చక్రాల లాగా ఒక నాణానికి ఇరు పార్శ్వాల లాగా ఈ రెండింటిపై సమతుల్యాన్ని చూసేవిధంగా బడ్జెను రూపొందించినందుకు గౌరవ ఆర్థిక మంత్రి గారికి మరియు గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఇటు సంక్షేమాన్ని చేపట్టి, అభివృద్ధిని విస్మరించినట్లయితే బంగారు తెలంగాణ అభివృద్ధిలో ఇబ్బంది ఏర్పడుతుందనే ఉద్దేశ్యంతోటి రెండింటిని సమపాళ్లలో తీసుకోవడం జరిగింది. సంక్షేమ రంగాల్లో ముఖ్యంగా దేశంలో వెనుకబడి ఉన్నటువంటి బడుగు-బలహీన వర్గాలకి సాగుకు అనుకూలమైనటువంటి మూడెకరాల భూమిని కేటాయిస్తూ వారిలో ఒక మానసిక స్థైర్యాన్ని పెంపొందించే విధంగా ఈ బడ్జెట్‌ను రూపొందించినందుకు మరియు వారి సంక్షేమానికి రూ.5,547కోట్లు కేటాయించినందుకు కూడా అభినందనలు తెలియజేస్తున్నాను.

షెడ్యూల్డు తెగల విషయంలో తండాలను గ్రామ పంచాయతీలుగా అభివృద్ధి చేసే విషయంలో, కొమురం భీం అమరత్వం చెందినటువంటి జోడేఘాట్‌ను అభివృద్ధి చేయడానికి రూ.25కోట్లు, ప్రత్యేక గిరిజన విశ్వవిద్యాలయాలు నెలకొల్పడానికి రూ.2,878కోట్లు కేటాయించినందుకు, వెనుకబడిన తరగతులను కూడా విస్మరించకుండా వారికి రావాల్సిన ఫీజు రీఇంబర్స్‌మెంట్‌లో కానివ్వండి లేక వసతి గృహాల సౌకర్యాలకు రూ.2,172కోట్లు కేటాయించినందుకు, మైనారిటీలకు ఆజ్మీర్‌లో భవన నిర్మాణానికి మరియు క్రిస్టియన్ మైనారిటీలకు హైదరాబాద్‌లో భవన నిర్మాణానికి రూ.1,105కోట్లు కేటాయించినందుకు ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను.

ఆసరా పథకం ద్వారా వృద్ధుల్లో ఒక ధైర్యాన్ని కల్పించే విధంగా, నిర్భయంగా జీవించే విధంగా వారికి వెయ్యి రూపాయల వృద్ధాప్య పింఛనును, వికలాంగులకు రూ.1500/- పింఛనును, బీడీ కార్మికులకు వెయ్యి రూపాయల పింఛనును చెల్లిస్తున్నందుకు నిజంగా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

ఇటు సంక్షేమ రంగానికే కాకుండా పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన నాడే మన రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశ్యంతోటి "Single Window, Without Grill" అనే సిద్ధాంతంతోటి ఏక గవాక్షపద్ధతిలో ఏ పారిశ్రామికవేత్త అయినా మెగా పారిశ్రామిక వేత్తకు 30 రోజుల్లో, వ్యూహాత్మక పారిశ్రామిక వేత్తలకి 15 రోజుల్లో అనుమతులిచ్చే విధంగా అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

మన రాష్ట్రం వ్యవసాయాధారిత రాష్ట్రం గనుక, నీటి పారుదల రంగంలో చెరువుల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మిషన్ కాకతీయను మరియు అందుబాటులోకి విద్యుత్తును కూడా అభివృద్ధి కార్యక్రమంలో చర్యలు చేపట్టినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

వాటర్ గ్రిడ్ ద్వారా ప్రతి ఇంటికి నల్లా ద్వారా నీరందించాలనే ఒక మంచి కార్యక్రమాన్ని రూపొందించి అదేవిధంగా వ్యవసాయ పరంగా, ఆరోగ్య పరంగా, పోలీసు శాఖ ద్వారా ప్రజారక్షణలో భాగంగా ప్రజలకు భద్రతా కల్పించేవిధంగా ప్రతి పోలీస్ స్టేషనుకు రూ.25వేలు, రూ.50వేలు, రూ.75వేలు చెల్లించేవిధంగా చర్యలు చేపట్టినందుకు నిజంగా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

వసతి గృహాల్లో చాలా మంది విద్యార్థుల్లో నేను బీదవాణ్ణి, వెనుకబడిన వాడిననే భావన గతంలో ఉండేది. కానీ, వసతి గృహాల్లో, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యాన్ని అందించి విద్యార్థుల్లో ఒక confidence పెంచే విధంగా చర్యలు చేపట్టినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

సంక్షేమంలో ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో ఒక భాగంగా భావించి 43శాతం ఫిట్‌మెంట్‌తో మంచి పిఆర్‌సి ఇచ్చినందుకు ఉద్యోగుల, ఉపాధ్యాయుల తరఫున ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అయితే, అందులో కొన్ని ఇబ్బందులున్నాయి. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర చాలా కీలకమైందని తెలంగాణ ఇంక్రిమెంటును ఇచ్చారు చాలా సంతోషం. కానీ, ఆ తెలంగాణ ఇంక్రిమెంటును ఒక స్పెషల్ పే క్రింద కాకుండా బేసిక్ పేలో మెర్జ్ చేసినట్లయితే చాలామంది ఉద్యోగులు సంతోషించేవారు. ఆ విధంగా తెలంగాణ ఇంక్రిమెంట్‌ను బేసిక్‌పేలో మెర్జి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తెలంగాణ ఉద్యోగులకు తెలంగాణ ఇంక్రిమెంట్ ఇచ్చారు గానీ, రిటైర్డ్ ఉద్యోగులకు ఈనాడు ఎలాంటి ఇంక్రిమెంట్ ఇవ్వలేదు గనుక, రిటైర్డ్ ఉద్యోగస్తులు కూడా తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది పాల్గొన్నారు గనుకవారికి కూడా తెలంగాణ వచ్చిన సందర్భంగా, ఆర్థికంగా బెనిఫిట్ అయ్యేవిధంగా అవకాశం కల్పించినట్లయితే వారికి కూడా బాగుంటుంది. పిఆర్‌సిలో 43శాతం ఫిట్‌మెంట్ ఇవ్వడం సంతోషం. కానీ, పిఆర్‌సిలో సీనియర్లకు తక్కువ లాభం జరుగుతుంది గనుక వారికి ఐదు సంవత్సరాలకు ఒక సర్వీస్ ఇంక్రిమెంట్ చొప్పున ఇవ్వాలని కోరుతున్నాను.

43శాతం ఫిట్‌మెంట్ ఇచ్చినందుకు ఒక రకంగా సంతోషంగా ఉన్నప్పటికీ, ఈరోజు పేపర్లో వార్తలు చూస్తే, ఎరియర్స్‌ని బాండ్ల రూపంలో ఇస్తూ, వచ్చే ఐదేళ్లవరకు చెల్లిస్తామనేది కొంత ఆందోళనగా ఉంది. కాబట్టి అలాంటి కార్యక్రమాన్ని చేపట్టకుండా వారికి రావాల్సిన ఎరియర్స్‌ని గతంలో మనం ఏవిధంగానైతే వారి జిపిఎఫ్ ఖాతాల్లో జమ చేశామో ఆ విధంగా వారి ఎరియర్స్‌ని జిపిఎఫ్ ఖాతాల్లో చెల్లించే విధంగా చేసినట్లయితే ఉద్యోగస్తుల్లో కొంత భద్రత కలుగుతుందని తెలియజేస్తున్నాము.

హెల్త్‌కార్డులు ఇంప్లిమెంట్ చేశాము. చాలా సంతోషకరమైన విషయం. ఎలాంటి లిమిట్ లేకుండా ఉద్యోగస్తునికైనా, ఉద్యోగస్తునిపై ఆధారపడి ఉన్న వారికైనా ఏ జబ్బు చేసినా ఆసుపత్రుల్లో చేరే విధంగా ఉన్నది. కానీ, అది ఇంకా పూర్తిస్థాయిలో ఇంప్లిమెంట్ కావడం లేదు. తప్పకుండా వచ్చే ఏప్రిల్ నుండైనా ఏ కార్పోరేట్ ఆసుపత్రుల్లోనైనా పూర్తి స్థాయిలో చికిత్స చేసుకునే విధంగా హెల్త్ కార్డులను అమలు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత పూర్తి స్థాయిలో ప్రవేశ పెట్టినటువంటి బడ్జెట్‌ను ఒక మంచి బడ్జెట్‌గా భావిస్తూ, గౌరవ ఆర్థిక మంత్రి గారికి మరియు గౌరవ ముఖ్యమంత్రి గారికి అభినందనలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్: అధ్యక్షా, బడ్జెట్‌పై మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ముఖ్యంగా ఈరోజు తెలంగాణ రాష్ట్రం 2015-16కు గాను పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు గౌరవ ఆర్థిక మంత్రి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

ముఖ్యంగా రైతులకు, సంక్షేమ రంగానికి, విద్యా, వైద్యం, పరిశ్రమలు, రహదారుల అభివృద్ధి, కాకతీయ మిషన్ ద్వారా చెరువుల పునరుద్ధరణ, వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికి నల్లా ఇచ్చే కార్యక్రమాలను ప్రారంభించడం మరియు ఉద్యోగస్తుల విషయంలో కూడా స్నేహపూర్వకంగా ఉంటూ వారికి గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వనటువంటి 43శాతం ఫిట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. ఈవిధంగా ఈ బడ్జెట్‌ని చూస్తుంటే ఇది జనరంజక బడ్జెట్ అని చెప్పక తప్పదు. ఈ బడ్జెట్ అన్ని రంగాలకు మేలు చేసే బడ్జెట్ అని తెలియజేస్తున్నాను.

రూ.1,15,689కోట్ల బడ్జెట్‌లో – ప్రణాళికేతర వ్యయం రూ.63,306కోట్లు, ప్రణాళికా వ్యయం రూ.52,383కోట్లు. మన రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ దిశగా, సుపరిపాలన దిశగా గౌరవ ముఖ్యమంత్రి గారు పయనింపజేస్తున్నారని అనడానికి ఈ బడ్జెట్ నిదర్శనం.

తెలంగాణాకు సస్యశ్యామలమైనటువంటి, సంక్షేమ ప్రదమైనటువంటి, శ్రేయోదాయకమైనటువంటి రాజకీయ అవినీతి లేని తెలంగాణను తీర్చిదిద్దడానికి చేస్తున్న ప్రయత్నానికి గౌరవ ముఖ్యమంత్రి గారిని ప్రశంసించాల్సిన అవసరం ఉంది. పేదరికం పోయి, ప్రజల ముఖాల్లో చిరునవ్వులు విరబూయాలనేటువంటి ప్రయత్నం గౌరవ ముఖ్యమంత్రి గారిది. రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజల కలలు సాకారమయ్యే రోజులు వస్తున్నాయని తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా ఆంధ్ర పాలకుల పాలనలో అశ్రద్ధ గావించబడినటువంటి చెరువులు, ఆనాటి కాకతీయ రాజులు గానీ, శాతవాహనులు గానీ తరువాత వచ్చినటువంటి నిజాం ప్రభువులు గానీ నిర్మించినటువంటి చెరువులను ఈ ప్రభుత్వం కాకతీయ మిషన్ ద్వారా 45వేల చెరువులను పెద్దఎత్తున పునరుద్ధరించడం జరుగుతుంది. ఈ చెరువుల ద్వారా రాబోయే రోజుల్లో మన రైతాంగానికి 260టిఎంసిల నీటిని అందించేందుకు బడ్జెట్‌లో నిధుల కేటాయింపు జరిగిన సందర్భం చాలా విశేషమైనది.

12.40 మ. అధ్యక్షా, రాబోయే ఐదేళ్ల కాలంలో చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. నీటిపారుదల రంగానికి రూ.8,500 కోట్లు కేటాయించడం జరిగింది. గతంలో మా జిల్లాలో ఉన్నటువంటి ప్రాణహిత-చేవెళ్లకి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. కాని ఈ బడ్జెట్‌లో రూ. 1600 కోట్లు కేటాయించి, పూర్తి చేసే దిశలో ప్రయాణం మొదలుపెట్టడం జరిగింది. వ్యవసాయానికి, అనుబంధ రంగాలకి దాదాపు రూ. 8432 కోట్లు కేటాయించి, రైతు సంక్షేమానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తున్నది. మొట్ట మొదటిసారిగా రూ.17000కోట్లు ఈ తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణలో పది జిల్లాలుంటే, రూ.13,000 కోట్లు మాఫీ చేసారు. దీనిలో మొదటి కిస్తుగా రూ.4850కోట్ల రూపాయలు గత సంవత్సరం ఇచ్చారు. ఈ సంవత్సరం కూడా రూ.4850కోట్లు ఇచ్చారు. దాదాపు 50% ఋణాలు మాఫీ చేసారు. సంక్షేమం విషయంలో ఎస్సీలకు రూ.8,880 కోట్లు, అలాగే ఎస్టీలకు రూ.5036 కోట్లు, ఇవ్వడం జరిగింది. అదే ఉమ్మడి రాష్ట్రంలో 23 జిల్లాలకు రూ.12,300 కోట్లు కేటాయించారు. కాని మనం పది జిల్లాలకే రూ.13,000 కోట్లు కేటాయించడం జరిగింది.

ఎస్సీ/ఎస్టీలకు అధికమొత్తంలో కేటాయింపులు జరిపిన రాష్ట్రం దేశం మొత్తం మీద మనదే. గతంలో ఆంధ్రపాలకుల కాలంలో మనం ఎంత నష్టపోయామో అందరికి తెలుసు. అలాగే బిసీల కొరకు అయిదు సంవత్సరాల ప్రణాళిక పెట్టి, రూ.25,000 కోట్లు కేటాయించారు. ఈ సంవత్సరం రూ.2172కోట్లు కేటాయించారు. మొన్ననే మిషన్ కాకతీయ ప్రారంభించిన రోజు, గీత కార్మికులకు కూడా ఇరవైరెండు ఈత చెట్లు పెంచుతామని చెబుతూ, చెరువుల పునరుద్దరణ విషయంలో మిషన్ కాకతీయకు అనుసంధానం చేస్తామన్నారు. అలాగే మైనారిటీ సోదరులకు కూడా ఆంధ్ర పాలకుల కాలంలో అన్యాయం జరిగింది. 23 జిల్లాలకు కలిపి గతంలో రూ.500కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. ఇప్పుడు చూస్తే పది జిల్లాలలో రూ.1105 కోట్లు పెట్టారు. ఇది ముస్లిం సోదరులకి ఎంతో ఆనందదాయకంగా ఉంటుందని చెప్పడంలో సంశయం అక్కరలేదు. ఈ రోజు చూస్తూ ఉంటే, ఎస్సీ, ఎస్టీ సోదరులకి, హామీ ఇవ్వకపోయినా, వారికోసం కళ్యాణ లక్ష్మి, అలాగే మైనారిటి వర్గాల కోసం షాది ముబారక్ వంటి పథకాలు పెట్టారు. వీటి ద్వారా పేదింటి అమ్మాయిల పెళ్లిళ్లకు రూ.51,000/- ఇవ్వడం జరుగుతున్నది.

ఇటువంటి పథకం ఏ రాష్ట్రంలోనూ లేదు. ఆడపిల్ల పెళ్లి చేయలేని పేద వర్గాలు ఎంతో ఆనందంగా ఉన్నారు. బిసీ వర్గాల నుంచి మంత్రులు, ఉపముఖ్యమంత్రులు ఇక్కడ ఉన్నారు. మీ ద్వారా వారిని కోరుతున్నాను. బిసీలలో కూడా చాలామంది పేదవారు ఉన్నారు. మన ముఖ్యమంత్రిగారు కూడా చెప్పడం జరిగింది, రాబోయే రోజులలో అఖిలపక్ష సమావేశం పెట్టి, బిసీ కులాలను ఏ విధంగా ఆదుకుంటే బాగుంటుందో చర్చించుదామన్నారు. కళ్యాణలక్ష్మి పథకాన్ని బిసీ లకు కూడా వర్తింప చేయాలని మీద్వారా నేను కోరుతున్నాను. అదే విధంగా వృద్దులకు, వితంతువులకు గతంలో రెండువందల రూపాయలు ఇస్తే, మన ప్రభుత్వం వెయ్యికి పెంచి, వికలాంగులకు ఐదు వందలు ఇస్తే, మన ప్రభుత్వం రూ.1500లకు పెంచి, ఏ ఆధారం లేనివర్గాలకు ఎంతో మేలు చేసింది. ప్రజలకు తగిన జీవనభృతి కల్పించడం, వారి సామాజిక అవసరాలు తీరే విధంగా బడ్జెట్‌లో రూ.4000కోట్లు పెట్టారు.

అధ్యక్షా. అదే విధంగా నాలుగు సంవత్సరాలలో ఇంటింటికి మంచినీళ్లు, వాటర్ గ్రిడ్ ద్వారా బడ్జెట్‌లో రూ.4000కోట్లు కేటాయించి, ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ప్రభుత్వం తీసుకున్న చర్యలు హర్షణీయం. అలాగే ఎప్పుడూ లేని విధంగా పంచాయతీ రాజ్ రోడ్లకి రూ.2421కోట్లు, R&B రోడ్లకు రూ.4900 కోట్లు, కెటాయించి, రాబోవు రోజుల్లో ఇరవై వేల కోట్ల ప్రణాళికతో బిటి రెన్యువల్స్‌గాని, డబుల్స్ గాని, మండల్ నుంచి జిల్లాలకు నాలుగు లేన్ల రోడ్లుగాని, నిర్ణయించడం ఏ ప్రభుత్వం గాని చేసిందా అధ్యక్షా ఈ రోజు తెలంగాణ ప్రభుత్వం వచ్చింది కాబట్టే మనకు ఇన్ని సదుపాయాలు కల్పిస్తున్నది. గతంలో ఒక నియోజక వర్గంలో రోడ్డు కోసం నిధులు తెచ్చుకోవాలంటే పదిసార్లు చక్కర్లు కొట్టవలసి వచ్చేది. అయినా ఆంధ్ర పాలకులు ఇవ్వలేదు. ఈ రోజు ముఖ్యమంత్రిగారు అడగకుండానే, మన రాష్ట్రంలో బంగారు తెలంగాణ సాధించుకోవాలి కాబట్టి, రోడ్లన్నీ అద్దంలా ఉండాలనే ఏకైక లక్ష్యంతో ఇన్ని వేల కోట్ల రూపాయలు కేటాయించారు.

ఈ రోజు ఏక గవాక్ష నూతన పారిశ్రామిక విధానం ద్వారా తెలంగాణ పారిశ్రామిక అభివృద్దికి మార్గం ఏర్పాటు చేసారు. పారిశ్రామికవేత్తలకు అనుమతులు ఇచ్చే విషయంలో కూడా సరళీకృతం చేసారు. అదే విధంగా ఇక్కడ హోం మినిస్టర్ గారున్నారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలు కాపాడే విషయంలో ఏ ప్రభుత్వం తీసుకోని విధంగా చర్యలు తీసుకున్నారు. ఎన్ని వేల కోట్లు ఖర్చయినా పర్వాలేదు, హైదరాబాద్‌తో పాటు మొత్తం తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు నెలకొల్పాలని ప్రభుత్వం కృషిచేయడం అభినందనీయం. విద్యా రంగానికి రూ.11,210కోట్లు, విద్యుత్తుకు రూ.7400 కోట్లు, పారిశ్రామిక రంగానికి రూ.974కోట్లు, వైద్య శాఖకి రూ.4932కోట్లు, ఆహారభద్రత సబ్సిడికి రూ.2200కోట్లు, అమరవీరుల కుటుంబాలకు రూ.48కోట్లు, హరిత హారానికి రూ.320కోట్లు, బీడీ కార్మికులకు అడగకుండానే వెయ్యి రూపాయల చొప్పున రూ.188 కోట్లు కేటాయించిన ఘనత ఈ ప్రభుత్వానిది. అదే విధంగా స్త్రీ,శిశు సంక్షేమానికి రూ.770 కోట్లు, అదే విధంగా వ్యవసాయానికిగాని, పారిశ్రామిక రంగానికి గాని, కోతలు విధిస్తున్నారని మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రిగారు ముందే చెప్పారు. వారు ఒక ప్రణాళిక ప్రకారం వెళుతున్నారని. ఒక సంవత్సరం తరువాత ఏడుగంటల నిరంతర విద్యుత్తు ఇస్తామని చెప్పారు. వచ్చే సంవత్సరం తొమ్మిది గంటలు, ఇంకా మూడు,నాలుగు సంవత్సరాల తరువాత 24 గంటలు కరెంటు ఇచ్చి, రాష్ట్రంలోని అన్ని వర్గాలను కాపాడతానన్నారు. వచ్చే నాలుగు సంవత్సరాలలో 23,670MW విద్యుత్తు ఉత్పత్తికి ప్రభుత్వం కృషిచేయడం అభినందనీయం.

అలాగే ఉద్యోగస్తులకు కూడా friendly Government గా 43% fitmentను ప్రకటించడం, దేశంలో ఏ ప్రభుత్వం కూడా ఇంత ఫిట్‌మెంట్ గతంలో ఇవ్వలేదు. మన ఉద్యోగస్తులు కూడా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు కాబట్టి, వారికి 43% fitment ప్రకటించడం జరిగింది. అలాగే ఈ రోజు కొన్ని పేపర్లలో బకాయిల

గురించి వార్తలు వచ్చాయి. ఉద్యోగులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు. తప్పకుండా ముఖ్యమంత్రిగారు వారికి న్యాయం చేకూరుస్తారు. ఈ విధమైన బడ్జెటును నేను ఎప్పుడు కూడా చూడలేదు. ఇంత జనరంజకమైన బడ్జెటు నేను శాసన మండలి సభ్యుడిగా ఉన్న నాలుగేళ్ల కాలంలో ఎప్పుడూ చూడలేదు. రాబోవు రోజుల్లో బంగారు తెలంగాణ నిర్మించుకోవడానికి మన ముఖ్యమంత్రిగారు, మన ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తూ, ఈ బడ్జెటును స్వాగతిస్తున్నాను. సమర్థిస్తున్నాను. అలాగే రాబోయే రోజులలో కూడా మంచి బడ్జెటును ప్రవేశపెడతారని ఆశిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

جناب فاروق حسین(Sri Farooq Hussain): چیرمین صاحب! شکریہ۔مجھے آپ نے بجٹ سال 2015-16 پر بات کرنے کا موقع دیا ہے۔چیرمین صاحب! چیف منسٹر کے۔چندراشیکھر راؤ کی حکومت نے اپنے بجٹ میں بیشتر شعبوں کا احاطہ کیا ہے۔ فلاح و بہبودی اسکیمات کو بھی اہمیت دی گئی ہے اوران کو اچھا خاصا بجٹ الاٹ کیا گیا ہے۔میں حکومت کو مبارکباد دیتا ہوں۔حکومت نے اپنے بجٹ میں 1969ء کے شہداء تلنگانہ کو نظرانداز کیا ہے،افسوس کی بات ہے کہ علحدہ ریاست تلنگانہ تحریک ان ہی کی مہم سے شروع کی گئی تھی اوراس کی قیادت ہمارے مقامی قدآور لیڈر آنجہانی مدن موہن صاحب کررہے تھے۔اتفاق کی بات ہے کہ اس وقت میں اور ہمارے چیف منسٹر ان ہی کے شاگرد تھے۔آج کے سی آر صاحب نے اس مہم کو کامیاب بنایا ہے۔اس کے لئے کے سی آر صاحب مبارکبادی کے مستحق ہیں۔موجودہ حکومت نے تلنگانہ تحریک کے دوسرے مرحلے کے شہداء کے خاندانوں کو مالی امداد فراہم کی ہے،یہ اچھی بات ہے۔ صاحب!میں حکومت سے خواہش کرتا ہوں کہ وہ 1969ء شہدا کے خاندانوں کو بھی ایسی مدد فراہم کرے تاکہ موجودہ شہداء اور سابق شہداء میں امتیاز کی شکایت ہی نہ رہے۔چیرمین صاحب اس موقع پر میں حکومت کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ طبقہ واری جو بجٹ مختص کیا گیا ہے اس میں بی سی طبقات کے ساتھ میرے علم اوراطلاع کے مطابق ناانصافی ہوئی ہے۔ان کو اتنا بجٹ مختص نہیں کیا گیا جس کے وہ مستحق تھے۔میں حکومت سے خواہش کرتا ہوں کہ وہ بی سی کے بجٹ 2,172 کروڑ روپے کو بڑھا کر ان کی آبادی کے حساب سے اضافہ کرے۔ایس سی وایس ٹی طبقات کیلئے 8089 کروڑ اور 5036 کروڑ روپے مختص کئے گئے ہیں،یہ بجٹ کافی ہے لیکن اس کے فنڈ کے صحیح استعمال کی ضرورت ہے۔اسی طرح ایس سی' ایس ٹی پلان پر بھی عمل آوری ضروری ہے۔اقلیتوں کے لئے 1105 کروڑ روپے کا بجٹ مختص کیا گیا ہے۔میں چیف منسٹر صاحب کو اس کیلئے مبارکباد دیتا ہوں اور ساتھ ہی یہ مطالبہ کرتا ہوں کہ وہ بجٹ کو خرچ کرنے پر اپنی توجہ مرکوز کریں' کیونکہ ہمیشہ شکایت رہی ہے کہ اقلیتوں کو جو بھی بجٹ مختص کیا جاتا ہے اس کو یا تو جاری نہیں کیا جاتا یا پھر بجٹ جاری ہوتا ہے تو پھر اس کو صرف نہیں کیا جاتا۔گذشتہ سال کا بجٹ قریب 20% ہی استعمال ہوا ہے۔کم ازکم حکومت کو چاہئے کہ اس سال مختص کردہ بجٹ کو مکمل استعمال میں لایا جائے تاکہ اقلیتی لوگ اس سے فائدہ اٹھاسکیں۔چیرمین صاحب! اقلیتی بجٹ کو گرین چینل کے ذریعہ جاری کرنے کی ضرورت ہے۔اسی طرح ہر منڈل میں اردو اقامتی اسکولس اور ہر ڈویژن میں اردو اقامتی کالجس کا قیام عمل میں لایا جانا چاہئے۔چھوٹے موٹے بیوپاریوں اورتاجرین کو بلاسود ڈائرکٹ قرض جاری کیا جائے تاکہ ان کو سود خوروں سے بچایا جاسکے کیونکہ اکثر یہ دیکھنے میں آرہا ہے کہ صبح میں سود خور چھوٹے تاجر کو 900 روپے دے کر شام میں 1000 روپے وصول کررہا ہے۔افسوس کی بات یہ ہے کہ سال گذشتہ گیارہ سو کروڑ روپے سے زائد بجٹ مختص کیا گیا تھا۔اس میں صرف 437 کروڑ روپے ہی خرچ کئے گئے۔اس سال مختص کردہ بجٹ کا پورا پورا استعمال کریں گے تو چیف منسٹر صاحب کا نام تاریخ کے اوراق میں سنہری الفاظ میں لکھا جائے۔میں حکومت سے یہ مطالبہ کرتا ہوں کہ اعلیٰ پیشہ وارانہ تعلیم کیلئے فیس ریمبرسمنٹ کی جو 35 ہزار روپے حد مقرر کی گئی ہے اس کی حد کو ختم کرکے 100% کرے۔اسی طرح منٹنس اورٹیوشن فیس کو 3000 ہزار کریں اورانکم سرٹیفکیٹ کی حد کو تین لاکھ روپے کریں۔چیرمین صاحب!خواتین کے سلف ہلپ گروپس کے تعلق سے میں یہ بتانا چاہتا ہوں کہ پہلے ڈوموا گروپس تھے وہ اب ختم ہوچکے ہیں۔

جناب محمد محمود علی(Janab Mohd.Mahmood Ali): 1969 کے جو جو لوگ شہید ہوئے،اورانہیں بھی جو 2001 کے بعد خودکشی کئے،ہم ان ہی کے برابر ان کو بھی دے رہے ہیں،یعنی دس لاکھ روپے ex-gratia،ایک مکان اور ایک سرکاری ملازمت۔اگر آپ کے پاس ہے تو نوٹ کرائیے۔بالکل 100% دیں گے،1969 میں جو لوگ شہید ہوئے ان لوگوں کو بھی دیں گے۔بالکل آپ لے کر آئیے،برابر اس کے اندشامل کردیں گے صاحب! 2001 کے بعد خودکشی کرنے والوں کو بھی ضروردینے کے بارے میں سی ایم صاحب already کیابنٹ میں فیصلہ لے چکے ہیں۔

శ్రీ ఫారూక్ హుస్సేన్ (నామినేటెడ్) : అధ్యక్షా, 1969 లో నేను తొమ్మిదవ క్లాసులో ఉన్నాను. KCR గారు కూడా 9 వ క్లాసులో ఉండె. మేమిద్దరం క్లాస్‌మేట్లం. 1969లో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నాము. మదన్‌మోహన్ గారు మా గురువర్యులు. నేను విషయం ఎందుకు చెబుతున్నానంటే మదన్‌మోహన్‌గారు కీర్తిశేషులు. వారి నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం సిద్దిపేట నుంచి షురూ అయింది. KCR గారే స్వయంగా చెప్పారు. సోనియా గాంధీ గారి దయవల్ల తెలంగాణ వచ్చిందని. KCR గారు సాధించారు. సాధించలేదని మేము అనడం లేదు. అందులో మా MP లున్నారు, MLA లున్నారు. మనమందరం ఉన్నాము. అందరం కలిసి సాధించినాము. సోనియాగాంధీ గారి దయవల్ల, KCR గారి నాయకత్వంలో మనకు కొత్త రాష్ట్రం రావడం జరిగింది. BC లు 51% ఉన్నరు. వారికి అన్యాయం జరిగింది. నేను ముఖ్యమంత్రిగారికి మీ ద్వారా దయచేసి విన్నవించుకుంటున్నాను. వారికి న్యాయం జరగాలంటే 51% ఉన్న BC లకు రూ.2000కోట్లు సరిపోవని చెప్పి మనవి చేస్తున్నాను.

شہ سوار ہی گرتے ہیں میدان جنگ میں
وہ طفل کیا گرے جو گھٹنوں کے بل چلے

اس کا یہ مطلب ہے کہ اقتدار اور وقت کسی کا ہمیشہ نہیں رہتا۔ کبھی آپ تو کبھی ہم کے حساب سے چلتا ہے۔ آخر میں میں حکومت سے یہ مطالبہ کرتا ہوں کہ ٹی ایس آئی سی سی کے ذریعہ آئی ڈی اے میں جو پلاٹس دیئے جاتے ہیں اس میں مسلمانوں کو 12 فیصد سے زائد پلاٹس مختص کریں۔ اسی طرح پبلک سروس کمیشن ہو کہ دوسرے اپائنمنٹس کے امتحانات دوسری زبانوں کے ساتھ اردو میں لئے جائیں، کیونکہ دوسرے دفاتر میں اردو داں عہدیدار کی موجودگی سے اس زبان کے چلن میں آسانی ہوگی۔ چیرمین صاحب! سرکاری بورڈس' کارپوریشنس' اکیڈمیز اور کمیٹیز وغیرہ میں پہلے کی طرح صرف ایک مسلمان کو شامل کرکے اکتفاء نہ کریں بلکہ آبادی کے حساب سے ان کو نمائندگی دی جائے۔ وزیر اعظم پندرہ نکاتی پروگرام پر سختی کے ساتھ عمل کرے ضلعی واری سطح پر جو کمیٹیاں تشکیل دی جانے والی ہیں، میں ریاستی حکومت سے درخواست کرتا ہوں کہ وہ منڈل لیول پر بھی ایسی کمیٹیاں تشکیل دیں اور ان کو اقلیتوں اور اردو سے متعلق تمام اسکیمات و پروگرامس اور اس پر عمل آوری کا جائزہ لینے کی ذمہ داری سونپی جائے۔ محکمہ جات پنچایت راج میں اور شہری ترقیات کو مرکز اور بیرونی ممالک سے جو فنڈس ملتے ہیں ان کے اصراف میں اقلیتوں کو بھی شراکت دار بنایا جائے تا کہ وہ اس کا فائدہ اٹھا سکیں کیونکہ اکثر یہ دیکھا جارہا ہے کہ ان اسکیمات کا اقلیتوں کو پتہ تک نہیں چل رہا ہے جبکہ ان کی غربت کے خاتمہ کیلئے فنڈس مختص رہتے ہیں مگر اس کا lapse ہورہا ہے۔ چیرمین صاحب! ریاست میں برقی کی بھی سنگین صورتحال ہے۔ اس پر قابو پانا ضروری ہے کیونکہ دن بہ دن برقی طلب میں اضافہ ہوتا جارہا ہے جبکہ پیداوار اس کی ضرورت سے کم ہے' ہمیں اس پر توجہ دینا چاہئے جس کے لئے ہماری پارٹی حکومت کے ساتھ تعاون کرنے کیلئے تیار ہے۔ آسرا اسکیم میں اقلیتوں بالخصوص مسلمانوں کو اہمیت دینے کی ضرورت ہے۔ چیرمین صاحب! نارائن گوڑہ میں 2006 سے 120 بستروں والے یونانی دواخانہ کی تعمیر جاری ہے جس کا بجٹ ساڑھے تین کروڑ روپے مختص کیا گیا تھا مگر بجٹ کی کمی کی وجہ سے یہ کام رکا ہوا ہے۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ دواخانہ کے بجٹ میں اضافہ کرے۔ اسی طرح یونانی کا بجٹ بھی بڑھائے۔ فی الوقت آیوش محکمہ کے تحت راشٹریہ سوت پروگرام جاری ہے جو الوپیتھک کے زیر نگرانی ہے۔ اس کی ذمہ داری محکمہ یونانی کو دی جائے تا کہ تین سو یونانی کے ڈاکٹرس جو کام کے نہ ہونے سے خالی ہیں ان کو کام کا موقع ملے۔ یہ مرکز کی اسکیم ہے۔ افسوس کی بات ہے کہ گورنمنٹ صدر شفاء خانہ طبی یونانی نظامیہ چارمینار میں سرجن کا پوسٹ تین سال سے خالی پڑا ہوا ہے۔ اسی طرح نرسس کی 14 جائیدادیں خالی ہیں اور پیرامیڈیکل اسٹاف کا فقدان ہے۔ میں حکومت سے خواہش کرتا ہوں کہ ان جائیدادوں پر کسی تاخیر کے بغیر تقررات عمل میں لائے۔ میں حکومت سے یہ مانگ کرتا ہوں کہ وہ اقلیتی طلباء کیلئے جو اپنی مادری زبان اردو رکھتے ہیں' ان کو چاہئے وہ کسی بھی میڈیم میں تعلیم حاصل کررہے ہوں' اردو لازمی سبجکٹ بنائے۔ اسی طرح اردو میڈیم سے ساتویں جماعت کامیاب سرکاری ملازمین کو خصوصی انکریمنٹ دیا جائے۔ آخر میں میں امید کرتا ہوں کہ حکومت میری ان باتوں پر عمل کرنے کی کوشش کرے گی اور بجٹ کا ایک ایک پیسہ استعمال کرنے کو یقینی بنائے گی۔

میں حکومت کو توجہ دلانا چاہتا ہوں کہ ریاست کی تقسیم کے بعد تلنگانہ لیجسلیچر میں اقلیتی آفیسرس کی قلت تھی۔ ہماری نمائندگی پر حکومت نے اردو داں ارکان کونسل و اسمبلی کی مدد کے لئے تین ریٹائرڈ مسلم آفیسرس کا تقرر عمل میں لایا۔ ساتھ ہی غیر اقلیتی تین عہدیداروں کا بھی تقرر کیا گیا، بہت اچھی بات ہے۔ مگر اقلیتی عہدیداروں کو ایک قسم کا amount دیا جارہا ہے اور دوسروں کو الگ قسم کا amount مل رہا ہے، جبکہ ان سب کا رتبہ ایک ہی ہے، لیکن ان کی تنخواہ پر امتیاز کرنا سمجھ سے باہر ہے۔ میں اس غلطی کو درست کرنے کی حکومت سے مانگ کرتا ہوں۔ آنے والے چند دنوں میں کمیٹیوں کا قیام عمل میں آئے گا۔ اقلیتی عہدیداروں کے بھی کام میں اضافہ ہوگا۔ ان کے ساتھ انصاف کرنا ضروری ہے، ورنہ کام میں خلل اندازی ہوگی، ان کے معاوضہ میں دوسروں کی طرح اضافہ کیا جائے۔ قانون ساز کونسل کے 2007 میں قیام کے بعد عارضی طور پر چند نوجوانوں کا تقرر کیا گیا جو تعلیمی اعتبار سے قابل بھی ہیں۔ حکومت ان کی خدمات کو regular نہ کرنے سے وہ بھی الجھن کا شکار ہیں۔ میں چیرمین صاحب سے درخواست کرتا ہوں کہ وہ سکریٹری لیجسلیچر کو ہدایت دیں کہ وہ ان کے پاس موجود زیر غور فائل کو فوری حکومت کے پاس بھیجیں اور تمام امیدوار جو گزشتہ 7 سال سے کام کررہے ہیں ان کی خدمات کو regular کریں۔ شکریہ۔

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, తెలంగాణ ఉద్యమంలో విస్తృతంగా పోరాటం చేసి, పోరాటమే శరణ్యం, లేకపోతే అరణ్యం అని భావించి, తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి ప్రముఖమైన పాత్రని నిర్వహించి, గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన మిత్రుడు, ప్రజలకు సేవ చేయాలనే దృఢసంకల్పం, సదుద్దేశ్యంతో ఈ బడ్జెట్‌కి రూపశిల్పి అయిన పెద్దలు శ్రీ ఈటల రాజేందర్ గారితో పాటు, ప్రత్యేకంగా బడుగు వర్గాల సంక్షేమం కొరకు కృషి చేస్తున్నటువంటి మన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ కడియం శ్రీహరి గారికి, ప్రసంగ పాఠం మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు నా ప్రత్యేక ధన్యవాదాలు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత, గత సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏదైతే ఉన్నదో అది కేవలం నామమాత్రం. ఇది పూర్తి స్థాయి బడ్జెట్. మనం ఏ లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామో, ఆ లక్ష్యం అంతా ఇందులో ప్రతిబింబించే విధంగా 2015-16 సంవత్సరానికి బడ్జెట్ రూపకల్పన చేయడం జరిగింది. గౌరవ ఆర్థిక మంత్రిగారు ఏ వర్గాలకైతే సరిఅయినటువంటి న్యాయం చెయ్యాలనుకున్నారో ఆ వర్గాలకు సముచితమైన కేటాయింపులు చేసారు. ఇక రెండవ విషయానికి వస్తే, మనందరం గతంలో సాంప్రదాయబద్ధంగా ఉండే బడ్జెట్ ప్రసంగాలు విన్నాం. చాలామంది సీనియర్ సభ్యులంతా మాట్లాడుతూ వచ్చారు. గ్రామాలలో ఉండేటటువంటి ప్రణాళికలకు రూపకల్పన చేసారు. ఒక్క రోజులో సర్వే జరిపారు. ఏ వర్గాలకు చెందిన ప్రజలు ఎంతమంది ఉన్నారు, వారికి అనుగుణంగా నిధుల కేటాయింపులు జరుపుతూ వచ్చారు. వారిని ఉన్నత దశకు తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ బడ్జెట్‌కి రూపకల్పన చేసారు అధ్యక్షా.

**1.00 మ.** అది ప్రతిబింబించే విధంగా ఈరోజు వచ్చిన సమాచారాన్ని కూర్పు చేసి, దానికి అనుగుణంగా ఐదు సంవత్సరాలలో ఆ వర్గాలను ఉన్నత దశకి తీసుకపోవాలనే ఉద్దేశ్యంతో రూపకల్పన చేసిన బడ్జెట్ ఇది. కాబట్టి ప్రజలందరూ హర్షిస్తున్నారు. మొన్న నేను మాఊరికివెళ్లాను. ఈటల రాజేందర్‌గారి బడ్జెట్ ప్రసంగాన్ని వినడానికి ప్రజలు టివిలకు అతుక్కపోయి చూస్తున్నారు. అరే నా బిడ్డ ఈవిధంగా మాట్లాడుతున్నాడని ఎంతోమంది వయోవృద్ధులు ముక్కు మీద వేలు వేసుకునే ప్రసక్తి వచ్చింది. అటువంటి ప్రసంగం చేయబడిన ఈసభలో మేము ఉండడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాం.

(అంతరాయం)

మౌలికమైన అంశాల మీద ప్రసంగం చేయడం జరిగింది. కేవలం ప్రసంగం కొరకు ప్రసంగం చేయడం కాదు. అసలు దీంట్లో ఉన్న సారం ఏమిటో తెలుసుకోవలసిన అవసరం ఉంది. మీరెన్ని ఆరోపణలు చేస్తూ వచ్చారో, దేని గురించి మీరు ప్రస్తావిస్తూ వచ్చారో, ఆ అంశాల మీద సరైన వివరణ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాను. మామంత్రిగారు వివరణ ఇస్తారు. అయినప్పటికీ కూడా నాకు తోచినటువంటి రీతిలో, నా కోణంలో ఏ రకంగా ఆలోచన చేస్తున్నామో, ప్రజలు ఏవిధంగా భావిస్తూ వచ్చారో దానికి అనుగుణంగా వివరణ ఇస్తాం .

ఈరోజు మా ఆర్థికశాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెటు రూ.1,15,689 కోట్లు. గతంలో మాదిరిగా మావి ఏమైనా ఆశామాషీ లెక్కలనుకున్నారా? ఉన్నది ఉన్నట్లుగా, మా ముఖ్యమంత్రిగారు ఏమైతే చెబుతూ వచ్చారో, చేసేది చేసి తీరుతాం, చెసేదే చెబుతున్నాం, దాన్ని ఆచరణలో పెట్టే రీతిలో మా ప్రసంగం ఉంటుందని చెప్పారో, దాన్ని తు.చ.తప్పకుండా అమలు చేసే రీతిలో రూపకల్పన జరిగింది ఈ బడ్జెటు అని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, బడ్జెటులో ప్రణాళిక వ్యయం క్రింద సుమారు రూ.52383కోట్లు, ప్రణాళికేతర వ్యయం క్రింద 63366కోట్లు ఉంది. చాలా మంది మిత్రులు అన్నారు. అరే, బడ్జెటులో ఎక్కడైనా ప్రణాళికేతర వ్యయం ఎక్కువగా ఉంటుందా? అని అడిగారు. అయ్యా, మీకు తెలియంది కాదు. ఈ సంవత్సరం న భూతో న భవిష్యత్ అన్నట్లుగా ఉద్యోగులకు 43శాతం ఫిట్‌మెంటుతో 63శాతం డిఏ కలిపి మొత్తం 106శాతం ఉండే రీతిగా పే స్కేల్స్ రూపకల్పన జరుగుతున్నాయి. ఆవిధంగా వేతనాలు పెంచడం వల్ల కొద్దిగా ఆర్థిక భారమైన మాట వాస్తవం. అయినంత మాత్రాన పారిపోయే వాళ్లం కాదు. ఏవిధంగానైనా సర్దుబాటు చేయాలనే ఉద్దేశ్యంతో కొద్దిగా ప్రణాళికేతర వ్యయం పెరిగినా, వచ్చేసారి మాత్రం ప్రణాళిక ఖర్చు ఎలా ఉంటుందో ఒకసారి చూడమని విజ్ఞప్తి చేస్తున్నాను. మా మిత్రులు షబ్బీర్ అలీగారు సభలో లేరు. వారికి ఒక విషయం చెప్పాలి. 14వ ఆర్థిక సంఘం ఇచ్చిన నివేదికను ఒకసారి పరిశీలించమని కోరుతున్నాను. ఆ నివేదికలో ... దేశంలో కేవలం రెండే రెండు రాష్ట్రాలు మాత్రం ..

(అంతరాయం)

అధ్యక్షా, 14వ ఆర్థిక సంఘం ఛైర్మన్ శ్రీ వై.వి.రెడ్డిగారు. గతంలో మన ఆంధ్రప్రదేశ్‌లో ఒక జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. తెలంగాణాలో ఎన్ని వనరులుంటాయి, తెలంగాణ ఎలా అభివృద్ధి చెందుతుంది, తెలంగాణాని ఎలా దోచుకుపోయారనే విషయం మీద వారికి పూర్తి అవగాహన వుంది. అందుకే వారు ఇచ్చిన నివేదికలో తెలంగాణ రాష్ట్రం ఒక మిగులు రాష్ట్రంగా ఉంటుందని చెప్పారు. అంతే గాకుండా ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ నిధులు మళ్లింపుకి గురయ్యాయి, తద్వారా ఉద్దేశ్యపూర్వకంగా తెలంగాణ ఉసురు తీశారనే మాట వారి నివేదికలో స్పష్టంగా కనబడుతోంది. గౌరవ సభ్యులకు స్పష్టత ఇవ్వాలని నేను కొంచెం ప్రిపేర్ అయి వచ్చాను. నేను పంతులుగా పని చేశాను కదా అధ్యక్షా, నేను పాఠాలు ఎలా చెబుతాను? లెసన్ ప్లాన్ తయారుచేసి తదనుగుణంగా పాఠం చెబుతాను. బడ్జెట్ ప్రసంగం మీద మాట్లాడాలనే ఉదేశ్యంతో రాత్రి ఒంటి గంట వరకు కూర్చొని ప్రిపేరై వచ్చాను. ఒక్కొక్క అంశం మీద స్పష్టత ఇచ్చేలా తయారై వచ్చాను. ఇంత పెద్ద మొత్తంలో ఎందుకు కేటాయింపులు చేయవలసి వచ్చిందో చెబుతాను. మామిత్రులు చాలా మంది చెప్పారు, రైతుల రుణాలు ఏకమొత్తంలో మాఫీ చేస్తే బాగుంటుందనే మాట చెప్పారు. మాకు కూడా అలాగే ఉంది. ఎందుకంటే ఇది రైతుల ప్రభుత్వం, రైతుల శ్రేయస్సు గురించి ఆలోచించే ప్రభుత్వం ఇది. దానికి అనుగుణంగా ఈరోజు రైతులు ఇబ్బంది పడరాదనే ఉద్దేశ్యంతో చర్యలు చేపట్టాం. రాష్ట్రంలో 3556678 మంది రైతులున్నారు. వాళ్లందరూ కూడా ఈరోజు కెసిఆర్ మా దేవుడు అని పూజించే పరిస్థితి వచ్చింది. ఎందుకంటే వాళ్లకుండే పంట రుణాలు సుమారుగా 17వేల కోట్లను విడతల వారీగా మాఫీ చేస్తానని చెప్పారు. రైతుల మీద రుణ భారం పడకుండా చేస్తా, ఏదైనా వడ్డీ ఉంటే వడ్డీతో సహా చెల్లించే బాధ్యతని ప్రభుత్వం తీసుకుంటుందని, ఏ రైతు కూడా కన్నీరు పెట్టకుండా చూస్తానని మాముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు కాబట్టి ఈ రకమైన కార్యక్రమాలు తీసుకుంటున్నాం .

అధ్యక్షా, కొడుకులున్నా, బిడ్డలున్నా ఎవ్వరూ అక్కరకు వచ్చేలా లేరు. అందుకే వయోవృద్ధులను ఆదుకోవడానికి, వితంతువులను ఆదుకోవడానికి, వికలాంగులను ఆదుకోవడానికి పోయిన సంవత్సరం ఆసరా పింఛను పథకం పెట్టాం. 33,15,000 మంది నిరుపేదలందరికీ ఈ ఆసరా పెన్షన్లు చెల్లిస్తున్నాం. న భూతో న భవిష్యత్ అన్నట్లుగా రెండు వందల రూపాయలున్న పెన్షన్‌ని ఐదు రెట్లు పెంచి వెయ్యి రూపాయలు ఇస్తున్నాం. గతంలో వికలాంగులకు నెలకి రూ.500లుంటే నేడు రూ.1500 ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాం. తద్వారా 33.15లక్షల మంది ప్రయోజనం పొందుతున్నారు. గతంలో నేను మా ఊరికి పోతే అక్కడి ప్రజలు ఏమన్నారంటే - సార్, ఒకసారి సర్పంచు నా పేరు నమోదు చేశారు, ఇప్పుడేమో పెన్షన్ లేదని అంటున్నారని చెప్పారు. కానీ మా ముఖ్యమంత్రి గారు నేడు చాలా స్పష్టంగా చెబుతున్నారు. ఏవో కారణాల వల్ల మిస్ అయితే, మిస్ అయినట్లుగా బాధ పడకండి, సర్పంచు మరియు ఎమ్మార్వో ద్వారా వెళ్లి కలెక్టర్‌ని కలవండి, మీ పేరు నమోదైపోతుంది, మీకు పెన్షన్ వస్తుందని భరోసా ఇచ్చిన ముఖ్యమంత్రి గారు మా కెసిఆర్ గారని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ పెన్షన్ల వల్ల నేడు వయోవృద్ధులు, వితంతువులు, వికలాంగులు ఎంతో సంతృప్తికరమైన జీవనం గడుపుతున్నారు. విద్యార్థుల ఫీజుల బకాయిల గురించి చాలా మంది మిత్రులు అన్నారు. గత సంవత్సరం 11లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, మీరు పెట్టిపోయిన రూ.2045కోట్ల బకాయిలను తీర్చాం మేము, కనీసం ఆ కనికరం కూడా లేకుండా పోయింది మీకు. ఎన్నో కార్యక్రమాలు చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని మీరు ప్రశంసించి ఉండాలి. ఏదైనా తప్పుంటే స్వీకరించడానికి, దాన్ని సవరించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. తెలంగాణ రాష్ట్రం వచ్చింది, నా తెలంగాణ బిడ్డలకి ఫీజు రీయింబర్స్‌మెంటు ఇవ్వాలనే ఆలోచన చేశాం. కానీ మీ అందరూ ఏమన్నారు? హైదరాబాదులో ఉండే వాళ్లంతా తెలంగాణ వాళ్లే, వాళ్లే తెలంగాణవాదులన్నారు. వాళ్లకి కూడా ఇవ్వాలంటే దాన్ని సవరించుకుని, ఉదారంగా స్పందించి ఎంతైనా భరించే శక్తి మాకున్నదని అందరికీ ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలతో సహా చెల్లించే కార్యక్రమం చేస్తున్నాం.

తెలంగాణ రాష్ట్రాన్ని చూసి దేశంలోని ఇతర రాష్ట్రాలు స్ఫూర్తిని పొందుతున్నాయి. ప్రయోగాత్మకంగా బ్రహ్మాండమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం, ఇటు మిషన్ కాకతీయ కానీ, వాటర్ గ్రిడ్ కానీ, ఇతరత్రా కార్యక్రమాలు చేస్తున్నాం. దీన్ని ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాల వాళ్లు మన రాష్ట్రంలో పర్యటించి వారి వారి రాష్ట్రాలలో అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు.

ఇక విద్యా విషయానికి వస్తే - ఎక్కడా కూడా యూనివర్శిటీలకు ప్రత్యేకమైన గ్రాంటు ఇచ్చిన ఉదంతం లేదు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ నుంచి వచ్చే నిధులు రాకపోయినా, ఈరోజు మన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన బాధ్యత తీసుకుని దానికి అనుగుణంగా మన విద్యాశాఖని ప్రక్షాళన చేసే కార్యక్రమం చేపట్టాం, ఎంత దమ్ముంటే మా ముఖ్యమంత్రిగారు అలా చెబుతారు ! మొత్తం ప్రక్షాళన చేసి నూతన విద్యా వ్యవస్థకి రూపకల్పన చేస్తున్నాం. తద్వారా నాణ్యమైన విద్య అందుతుంది. మీరు మొత్తం ప్రైవేటైజ్ చేసి పోయారు. మా గవర్నమెంటు స్కూల్స్‌ని బలోపేతం చేయడానికి రూ.11216కోట్లు ఈరోజు బడ్జెటు కేటాయించడం జరిగింది. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి బ్లాక్ గ్రాంటు క్రింద రూ.238కోట్లు చెల్లించి ఆదుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం . వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఉద్యానవన విశ్వవిద్యాలయం, వెటర్నరీ యూనివర్శిటీలకు సుమారు రూ.261కోట్లు కేటాయించాం. మొన్న ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి గారు అన్ని యూనివర్శిటీల వైస్ ఛాన్సలర్స్‌తో, రిజిస్ట్రార్స్‌తో ఒక సమావేశం నిర్వహించి సమీక్ష చేస్తుంటే అందరూ అబ్బురపోయిన పరిస్థితి ఉంది. అక్రమ నియామకాలు చేశారు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ లేని పోస్టులను భర్తీ చేసి కూర్చున్నారు. దాని వల్ల నిధుల కొరత వచ్చింది. వాటిని ఆదుకుంటామని మా ఉప ముఖ్యమంత్రి మాకు భరోసా ఇచ్చారు.

అధ్యక్షా, ఈరోజు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల ఫలితంగా ప్రజలందరూ కూడా ఎంతో సంతోషంగా ఉన్నారు. ఒక గంటపాటు ఒక కాగితం చూడకుండా అలవోకగా పథకాలు ఏవిధంగా ఉన్నాయో మొన్న ముఖ్యమంత్రి గారు చెబుతుంటే మనమే ముక్కు మీద వేలు వేసుకునే పరిస్థితి వచ్చింది. ప్రజలందరూ సంతోషంగా ఉన్నారు. ఈ బడ్జెటు అందరికీ ఆమోదయోగ్యమైన బడ్జెటు . దీన్ని రూపకల్పన చేసిన మా మిత్రులు ఈటల రాజేందర్ గారికి మరొకసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ బడ్జెటులో ఇంకొక గొప్పతనం ఏమంటే - ఏ శాఖకి కేటాయించిన నిధులు దాని కొరకే నిర్దిష్టంగా ఖర్చు చేయకుండా, దానిలో వెసులుబాటు ఉండి, దేనికైతే ప్రాధాన్యతా క్రమంలో అవసరం ఉందో దానికి ఖర్చు పెట్టడానికి అవకాశం కల్పించారు. మా రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతా అంశాలలో ప్రత్యేకంగా సంక్షేమ రంగానికి ఎక్కువ ప్రాధాన్యతని ఇస్తున్నాం. వ్యవసాయ రంగానికి, పారిశ్రామిక రంగానికి, సర్వీసు రంగానికి సముచితమైన బడ్జెటు కేటాయింపులు చేశాం, అందరికీ ఆమోదయోగ్యమైన బడ్జెటు కాబట్టి దీన్ని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: సాధారణ బడ్జెటుపై శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు మాట్లాడి, చర్చని ముగించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, మీరిచ్చిన ఈ అవకాశానికి ముందుగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఎన్నికలు అయిపోయాయి. ఇది సాధారణ బడ్జెటు, full-fledged budget. గౌరవ ముఖ్యమంత్రిగారి మాటల్లోనే.. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు సూచనలు ఇవ్వాలి, ఆరు దశాబ్దాల కోరిక, బంగారు తెలంగాణ అనే కాన్సెప్ట్‌లో పోతున్న నేపథ్యంలో మీరందరూ కూడా సహరించాలని వారు చెప్పారు. ఎన్నికలో బరాబర్‌గా ఏదో అనుకుంటాం, అయిపోతుంది అంతటితో. ఈ బడ్జెటు ప్రవేశపెట్టిన నేపథ్యంలో, ఈవైపైనా ఆవైపైనా వచ్చే సూచనలు, విమర్శలను నిర్మాణాత్మకంగా తీసుకోవాలి, అల్టిమేట్‌గా ఎవరైనా, మేమైనా ప్రజల అవసరాల కొరకు, ప్రజల ఈతిబాధలను తీర్చడానికి పని చేసేవే పార్టీలు, ఆ పార్టీల ప్రజాప్రతినిధులు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని దాశరథి గారు అన్నారు. 60సంవత్సరాలలో రతనాలు రాళ్లయిపోయాయి. వీణకి ఉండే తంత్రులు తెగిపోయాయి. తెలంగాణ కోటి రాళ్ల దిబ్బగా మారడానికి ముఖ్య కారణం జల వివక్ష, అనేక రకాల అన్యాయాలు, ఇబ్బందులు. కాళోజీ గారి మాటల్లో ... వీర తెలంగాణ నాది, వేరు తెలంగాణ నాది, వేరై కూడా వీర తెలంగాణ ముమ్మాటికీ, ఇది మా సాంస్కృతిక అస్తిత్వ పోరాటం,తెలంగాణ వేరై నిలుచు భారతాన ముమ్మాటికీ, వీర తెలంగాణ వైనంతో భారత పౌరుడి ధీరత్వంతో ప్రజావాణి నా గొడవ మిన్న అని ప్రజా ప్రకటన చేస్తున్న స్ఫూర్తితో, ఇది మా సాంస్కృతిక అస్తిత్వ పోరాటం, మా జన్మ కొరకు ఉద్రేకం అనే నినాదంతో, అనేక మంది త్యాగాల ఫలితంగా 1200మంది అమరులైన త్యాగాల పునాదుల మీద, అనేక ఇబ్బందులు, అనేక వర్గాల పోరాటాలు, కవులు, రచయితలు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యవసాయదారులు, అందరికంటె ఎక్కువగా బలహీన వర్గాలు – అన్ని వర్గాల వాళ్లు సకల జనుల సమ్మె చేసిన ఉద్యమ స్ఫూర్తితో, ఒక తల్లి మనసుతో, ఒక ప్రక్క పొట్ట కోసుకొని కూడా, నష్టం జరుగుతుందని తెలిసీ కూడా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ సభలో చెప్పినట్లుగా, but for Smt. Sonia Gandhi, తెలంగాణ సాధ్యమైంది . కెసిఆర్ గారి పాత్ర కూడా ఎవరూ మరచిపోలేనదని మొదటి రోజే మా లీడర్ ఆఫ్ అపోజిషన్ చెప్పడం జరిగింది. కెసిఆర్ గారి పాత్ర కూడా గణనీయమైన పాత్ర అని చెప్పారు. కానీ వారితోబాటు అనేక మంది అనేక రకాలుగా త్యాగాలు చేశారు. నేడు కౌన్సిల్ ఛైర్మన్‌గా ఉన్న మీ కంట్రిబ్యూషన్ కూడా అందులో చాలా ఉంది. అయితే ఇప్పుడు నేను ఆ విషయాలలోకి పోవడం లేదు.

అధ్యక్షా, అసలు ఎక్కడి నుంచి మొదలు పెట్టాలి, రాజ్యాంగ ప్రతినిధితో ఈ ప్రభుత్వం – సర్వజన హితాయ, సర్వజన సుఖాయ అని చెప్పించింది. నాకు తెలిసి ఈ బడ్జెటులో సర్వజన హితాయ – కోరిక బ్రహ్మాండంగా ఉంది. గౌరవ రాజేందర్ గారు డక్కాముక్కలు తిని, ఉద్యమం నుంచి వచ్చిన వ్యక్తి. వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన వ్యక్తి, నాలాగ హాస్టల్‌లో పెరిగిన వ్యక్తి, మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి. వెయ్యి అడుగులు వేయాలంటే ఒక అడుగు పడాలనే స్పిరిట్‌తో బడ్జెటు ఉందా? లేకపోతే సర్వజన హితాయ, కొంతమంది సుఖాయ అనే రకంగా ఉన్నదా? అనే విషయాన్ని మీద్వారా గౌరవ సభ్యులకు, వినే ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. నాకైతే నాకు కొంచెం ఇష్టం, చాలా కష్టంగా ఉంది. ఈ బడ్జెటులో పాజిటివ్‌గా ఉన్న అంశాలను చెప్పడానికి కూడా ప్రయత్నం చేస్తాను. ఈ బడ్జెటులో చేసిన ప్రయత్నాన్ని తప్పనిసరిగా అభినందిస్తాం. చెప్పుకోదగ్గ అంశాలేమంటే, అంగన్‌వాడీ వర్కర్స్‌కి జీతాలు పెంచారు, సంతోషం. హాస్టల్ విద్యార్థులతో సన్నబియ్యం తినిపిస్తున్నారు, మంచిదే. యాదగిరిగుట్టకి నిధులు పెంచారు, సంతోషం. భద్రాచలానికి మొండి చెయ్యి చూపించారు.

**1.20 మ.** భద్రాచలానికి మొండిచెయ్యి చూపించారు. శ్రీరామునికి తలంబ్రాలు తీసుకువచ్చే సంస్కృతిలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి గారు తలంబ్రాలు తీసుకువస్తున్నారు. ఈ బడ్జెట్‌లో భద్రాచలం దేవాలయానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఎంత అన్యాయం అంటే, ఇంత చారిత్రాత్మక దేవాలయం. కంచర్ల గోపన్న నేలకొండపల్లి వాస్తవ్యుడు. భక్త రామదాసుగా ఆ దేవాలయం నిర్మాణం చేశారు. భద్రాచలానికి దక్షిణ ఆయోధ్యగా పేరుంది. భద్రాచలానికి రూ.150కోట్లు ఇచ్చి ఉంటే బాగుండేది. ఇకపోతే ఇది అంకెల గారడా? ఊహాజనిత బడ్జెటా? ఆశల సౌధమా? అనిపిస్తున్నది. బంగారు తెలంగాణ స్క్రిప్టుకు పోయేముందు ఇది సినిమాని తలపిస్తుందా?

ముఖ్యంగా కోటీ ముప్పయి ఒకటి లక్షలతో వచ్చింది. సామాన్యుడి భాషలతో, గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా చెప్పింది కొంత మేము అర్థం చేసుకుంటాం, చేసుకోలేమని కాదు. తెలంగాణ వస్తే వీరికి జీతాలుండవు, వీరు ఏమీ నడుపుకోలేరు, ఆగమైపోతారు అనే దానికి ధనిక రాష్ట్రం అయిందని చెప్పారు. ఈరోజు కేంద్ర ప్రభుత్వం మనకు ప్రత్యేక ప్రతిపత్తి ఇచ్చే పరిస్థితుల్లో ఈ ఫిగర్స్ అసలే లేవు. ఎందుకంటే ఫైనాన్షియల్ డిపార్టుమెంట్ ఏమని ఇచ్చిందంటే, నాకున్న లెజిస్లేచర్ అనుభవంతో బడ్జెట్ ఎస్టిమేషన్స్, రివైజ్డ్ ఎస్టిమేషన్స్ సేమ్. ముక్కికి ముక్కీ అనే సామెత ఉన్నట్లుగా ఉంది ఈ బడ్జెట్. First of its kind in this first Budget of Telangana

State. దీనిలో 15శాతం కూడా ఎస్సీ/ఎస్టీ ఉపప్రణాళిక కోసం ఖర్చు పెట్టలేదు. ఖర్చుల వివరాలు కూడా పెట్టలేదు. దీంట్లో ఒకటి, రెండు పేజీల్లో గత బడ్జెట్‌లో ఇంత ఖర్చు అయింది, ఇంత మిగులు ఉంది, ఇంత అప్పు ఉంది, ఇన్ని అప్పులు తెచ్చామని చెప్పి ఉంటే బాగుండేది.

ప్రభుత్వం వారు ఇచ్చినటువంటి డాక్యుమెంట్‌లో చూస్తే రూ.61,711.50లక్షలు అప్పులున్నాయి. ఇంకా అంకెల గారడి వ్యవహారంలో రూ.531కోట్లు మిగులు బడ్జెట్. పేరుకు ధనిక రాష్ట్రం. మెర్సర్ లాంటి సర్వే సంస్థ చెప్పినట్లు హైదరాబాద్ బ్రహ్మాండమైన నగరం. కానీ, ఇప్పుడు ఎక్కడినుండి నిధులు రావాలి? గౌరవ ముఖ్యమంత్రి గారు అందరం కలిసి పోదామని అంటున్నారు, వారు లీడ్ చేస్తానని అంటున్నారు. కానీ, 14వ ఆర్థిక సంఘం ఇచ్చినటువంటి వ్యవహారం ఈ విధంగా ఉన్నది. ఒకవైపు గొప్ప చెప్పుకునే భాగంగా అసలుకే మోసం జరిగే అవకాశం ఉంది. 42శాతం టాక్సులు వచ్చే కార్యక్రమంలో వచ్చే గ్రాంట్లు తగ్గిపోయాయి. దానితో ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులున్నాయి. చాలా యాంబీషియస్ బడ్జెట్ పెట్టారు. నా స్పీచ్ వింటున్నటువంటి ఆర్థిక అధికారులకు కూడా బడ్జెట్ పుస్తకంలో ఎందుకు రెండు పేజీలకు స్థానం లేకుండా పోయిందో గుర్తించాలి. ఇది ప్రజా ధనం. నా జేబులోదో, ఇంకెవరి జేబులోదో కాదు. కాబట్టి దానికి జవాబుదారిగా ఉండాల్సిన అవసరం ఉంది.

Evaluation Authority for the State of Telangana (EAST) అనేటువంటి కార్యక్రమం ఫైనాన్షియల్ డిపార్టుమెంటుపై అనేక దఫాలుగా గతంలో ఒకసారి, అంతకుముందు మరోసారి, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) అక్షింతలు వేసిన నేపథ్యంలో, ఇది అవసరం అని టాస్క్ ఫోర్స్ వివిధ రాష్ట్రాల్లో చూపించిన నేపథ్యంలో Evaluation Authority for the State of Telangana అనేది ప్రభుత్వం ఆలోచన చేస్తుంది, we welcome it. ఆ రకంగానైనా వచ్చేసారి చేయండి.

ఏదైనా త్రికరణ శుద్ధితో చేయాలి. అంటే మనసా, వాచా, కర్మణా చేయాలి. చెప్పింది అమలు చేయాలి. బడ్జెట్‌లో ఇన్ని కోట్లు ఎక్కడనుండి వస్తాయి. మీరు నిజంగా సర్వజన హితాయగా చేస్తే, నిజంగా మెచ్చుకుంటాము. మేము నిలబడి నీరు త్రాగాలని అంటున్నాము. మీరు పరుగెత్తి పాలు తాగిపిస్తాము అంటున్నారు. మాకు మంచినీరు ఇవ్వమని చెబుతున్నాము. కాంటిన్‌జెన్సీ ప్లాన్ లేదు. ఆర్‌డబ్ల్యూఎస్ డిపార్టుమెంటు అంతా వాటర్ గ్రిడ్ వెనుక ఉంది. భూగర్భ జలాలు దాదాపుగా 19మీటర్ల లోతుకు వెళ్లిపోయాయి. ఊపర్ శర్వాణీ, అందర్ పరేషాని అని గౌరవ ముఖ్యమంత్రి గారే చెప్పారు. నేను వేరే రకంగా అనడం లేదు. అది అనొచ్చో లేదో తెలియదు గాని. అట్లా ఉండొద్దు అనేది నా కోరిక.

వ్యవసాయానికి నామ మాత్రపు బడ్జెట్ పెట్టారు. ఏ రకంగా సరిపోతుంది. అసలు అడ్మిట్ చేయడానికి కూడా సిద్ధంగా లేరు. అధ్యక్షా, ఈ డ్యాకుమెంటరీ నేను చేసింది కాదు. District Crime Record Bureau (సభలో ఆర్‌టిఐ ద్వారా పొందినటువంటి డ్యాకుమెంటరీ పుస్తకాన్ని చూపించడం జరిగింది). ఆర్‌టిఐ ద్వారా సంపాదించినటువంటిది. 748మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితి. అసలు ఆ కుటుంబాల్ని ఎలా ఆదుకుంటున్నారు? వ్యవసాయానికి ఇంత ఇచ్చామని, ఋణమాఫీ ఇంత చేశామని చెబుతున్నారు. 7లక్షల మంది రైతులకి రీషెడ్యూల్ కాలేదు. కొత్త ఋణాలు వచ్చే అవకాశం లేదు. నిన్న వ్యవసాయ శాఖా మాత్యులు కూడా సరిగా సమాధానం చెప్పలేదు. ఇంతమంది ఆత్మహత్యలు చేసుకుంటే మీరు 60 నుండి 80మంది వరకు ఆత్మహత్యలు చేసుకున్నారని పార్లమెంటుకు చెబుతారా? దీనిని ఏరకంగా వెల్‌కమ్ చేయాలి. మాకేం కడుపుమంట, ఈర్ష్య లేదు. ఉన్న వాస్తవాలు మీముందు ఉంచుతున్నాము. ఎంక్వైరీ చేసి ఆ రైతు కుటుంబాల్ని ఆదుకోండి. లక్షా పదిహేను వేల బడ్జెట్ పెట్టి రైతాంగాన్ని ఆదుకోనే కార్యక్రమం చేయకపోతే ఎలా?

ఎస్సీ/ఎస్టీ ఉపప్రణాళికను గతంలోనే ప్రవేశ పెట్టారు. దానిపై అసలు పూర్తిగా ఖర్చు పెట్టలేదు. కాంగ్రెస్ పార్టీ ఏమి చేయలేదని, కాంగ్రెస్ వారు పెట్టిన దరిద్రమంతా మేము కడుగుతున్నామని, ఇంకేదో రకరకాల మాటలన్నారు. అవి చాలా అన్యాయమైనటువంటి మాటలు. మేము ఉచిత విద్యుత్ ఇచ్చింది వాస్తవం కాదా? ఫీజు రీఇంబర్స్‌మెంట్ ఇచ్చింది, ప్రస్తుతం కంటిన్యూ అవుతున్నది వాస్తవం కాదా? ఒక రూపాయికి కిలో బియ్యం ఇచ్చింది వాస్తవం కాదా? అనేక సంక్షేమ కార్యక్రమాలు, మహిళా కార్యక్రమాలు ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్‌కి చట్టబద్ధత తెచ్చింది ఎవరు అధ్యక్షా? వాటిని ఇప్పుడున్న ప్రభుత్వం వారు కొనసాగింపు చేయమనండి మేము కాదని అనడం లేదు. మేము తెలంగాణ ఇచ్చినప్పటికీ, ప్రజలు మీకు అధికారం ఇచ్చారు. మీలో చాలామంది మంచి మాటకారులు, మాస్టర్స్ ఉన్నారు. ఉపన్యాసం బాగా ఇస్తారు.

తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన ముఖ్యాంశాలైన కేజీ నుండి పీజీ వరకు విద్య, రెండు బెడ్ రూముల

పథకం చాలా పాపులర్ అని అనుకున్నారు, ఈ వాటర్ గ్రిడ్ కార్యాక్రమంతోపాటు అవన్నీ వెనక్కు వెళ్లిపోయాయి. అంతకుముందు వీటికి కేటాయించిన నిధులు కాగితాలు కొనడానికి కూడా సరిపోదని నేను ముందే చెప్పాను. కేజీ నుండి పీజీ పథకానికి రూపాయి లేదు అధ్యక్షా.

(తాము తెచ్చుకున్న పుస్తక ప్రతిని సభలో చూపించారు)

అక్షరాస్యత రేటు ఎంత తగ్గిపోయిందో ఈ డాక్యుమెంటులో చూస్తే తెలిసిపోతుంది. ఈ ప్రభుత్వం దానిమీద తీసుకుంటున్న చర్యలు ఏమిటి? విద్యకు ఎంత కేటాయించారు? యుపిఏ ప్రభుత్వం సమాచార హక్కు చట్టం, పనికి ఆహార పథకం, రైతు ఋణ మాఫీ తెచ్చింది. ఆహార భద్రతా చట్టం తెచ్చింది. ఇన్ని కార్యక్రమాలు తీసుకువచ్చి ఇంత చేస్తే, ఈనాడు మీరేం చేశారని అంటున్నారు. చివరికి తెలంగాణ ఇచ్చింది. కనీసం అదైనా అడ్మిట్ చేశారు, సంతోషం. ఇంత చేస్తే, విద్యకు మీరు కేటాయింపులు ఏం చేశారు?

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (మైకు లేకుండా): మీరన్నట్లుగా అంకెలకు పోదామంటే.........

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: నేను ఈల్డ్ కావడం లేదు. ఈ రకంగా వారు ఇంటర్‌ఫియర్ అవడం సభా మర్యాద కాదు.

మిస్టర్ ఛైర్మన్: సుధాకర్ రెడ్డి గారు మీరు మిగతా మంత్రులు కూడా ఇక్కడ ఉన్నారు. వారు ఎక్కడైనా పొరపాటు గాని చెప్పి ఉంటే నోట్ చేసుకోండి రేపు చెప్పే సమాధానంలో చెప్పండి.

శ్రీ డి.శ్రీనివాస్ (శాసనసభ నియోజకవర్గం): ప్రజాస్వామ్య బద్ధంగా ఒక ఫైనాన్షియల్ డ్యాకుమెంట్ మీద చర్చ జరుగుతోంది. దానికి సంబంధిత మంత్రి జవాబు చెబుతారు. అత్యవసర పరిస్థితి ఏమైనా ఉంటే ఇంకెవరైనా మంత్రి రియాక్ట్ అవుతారు. అపోజిషన్‌కి ప్రెజెంట్ చేసే అధికారం కూడా లేకుండా ఈరకంగా ఇంటరప్షన్స్ వస్తూ ఉండడం కరెక్ట్ కాదు. దయచేసి ఆయన చెప్పదలచుకున్నది చెప్పనివ్వండి. చెప్పిన తరువాత మీరు జవాబు చెప్పేటప్పుడు చెప్పండి. (addressing Sri Paturi Sudhakar Reddy) You are not competent. Basically, none of us are competent to interfere and it is only the Government that is competent to interfere in the matter.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : గౌరవ ప్రతిపక్ష నాయకులు చెప్పింది అది డెమోక్రటిక్ స్పిరిట్. యూజీసీ recognitionకు కూడా ఇబ్బంది ఉంది. ఉస్మానియా విశ్వ విద్యాలయానికి, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయానికి ఇంతింత కేటాయించామని చెబుతున్నారు. కానీ, ఏ రకంగా చూసినా కూడా ఈరోజు ఖాళీలు, మౌళిక వసతులు, వైస్ చాన్స్‌లర్స్‌కు సంబంధించిన విషయాలలో ఎక్కడా సరిగ్గా లేదు. వాస్తవానికి దూరంగా ఉందనేది చెప్పాలనేది నా ప్రయత్నం.

బిసీలు 52శాతం ఉన్నారు. వారికి గతంలో రూ.831కోట్లు కేటాయించారు. ఇప్పుడు రూ.2,200కోట్లు కేటాయించారు. పోయినసారి ఎన్నికల హామీలో రూ.25వేల కోట్లు కేటాయిస్తామని అన్నారు. రూ.50వేల కోట్లు ఎస్సీలకు కేటాయిస్తామని అన్నారు. ఆ స్పిరిట్ ఎక్కడకు పోయింది. బిసిలకు కూడా సబ్ ప్లాన్ తీసుకురండి, we are proposing. Enactment తీసుకురమ్మనండి. ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్ మీద నోడల్ ఏజెన్సీని పెడతామన్నారు, ఎందుకు పెట్టలేదు? దానిమీద Special Chief Secretary స్థాయి అధికారిని పర్యవేక్షణకు ఎందుకు పెట్టలేదు? ఎందుకు నిధులు ఖర్చు చేయడం లేదు, ఎందుకు డైవర్షన్ జరుగుతోంది? ప్రభుత్వం వాటిపై శ్రద్ధ పెట్టవలసిన అవసరం ఉంది.

ప్రణాళికా బడ్జెట్ 50శాతం కంటే ఎక్కువగా ఉంటే నిజంగా అభివృద్ధికి బాటలు వేసేదిగా ఉండేది. కానీ, ప్రణాళిక బడ్జెట్ 50శాతం కంటే తక్కువగా ఉంది. కాబట్టి అప్పులకు పోవాలి. అప్పులకు పోవాలంటే FRBM allow చేయాలి. మూడు శాతమే FRBM allow చేస్తుంది. ఈరోజు అప్పులున్నటువంటి పరిస్థితి ఉంది.

KG to PG కి నిధులు ఎక్కడనుండి వస్తాయి? భూముల క్రమబద్ధీకరణ అని బూస్టప్ చేశారు. ఇప్పుడు బూం లేదు, భూములు అమ్మమని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. ప్రభుత్వానికి వచ్చింది నామ మాత్రం రూ.1,011కోట్లు, కానీ, రూ.6,500కోట్లు వస్తాయని చెబుతారా? కేంద్ర ప్రభుత్వం నుండి స్పెషల్ స్టేటస్ వస్తుంది, రూ.5వేల కోట్లు వస్తుందని అన్నారు. మళ్లీ రూ.3వేల కోట్లు, రూ.4వేల కోట్లు వస్తుందని చెబుతున్నారు. ఇది వాస్తవానికి దూరంగా ఉందా, దగ్గరగా ఉందా అనేది ప్రభుత్వమే చెప్పాలి.

ఒకవైపు ధనిక రాష్ట్రమని చెబుతున్నారు. కేంద్రం నుండి నిధులు ప్రక్క రాష్ట్రానికి ఎలా వస్తున్నాయో, ఇక్కడకు కూడా అలా రావాలి. విద్యుత్‌లో Demand and supply వ్యత్యాసం ఉంది. 6,500మెగావాట్లకి నిధులు ఎక్కడ నుండి తెస్తారు? Power Finance Corporation రూ.15వేల కోట్లు ఇస్తుందని చెబుతున్నారు. వచ్చే విద్యుత్తు ప్రక్క రాష్ట్రం నుండి రాదు. ఈరోజు

మణుగూరుకు క్లియరెన్స్ వచ్చే పరిస్థితి లేదు. మణుగూరు ప్లాంట్‌కి అటవీ పర్యావరణ అనుమతుల్లో అనేక అడ్డంకులున్నాయి. మేమంతా మంచి కోరుతున్నాము. మన విద్యుత్ అవసరాలు తీరాలి. కానీ ఆచరణలో సాధ్యం కానీ యాంబీషియస్ బడ్జెట్ పెడుతున్నారు.

త్రాగునీటికి ఇబ్బందులున్నాయి. కరువు మండలాలను నిర్ణయించలేదు. కరువు మండలాలు నిర్ణయిస్తే కేంద్ర ప్రభుత్వం నుండి మనకి వచ్చే నిధులు వస్తాయి. ఈ బడ్జెట్‌లో కరువు మండలాల గురించి ఒక్క పదం కూడా లేదు. ఈ రాష్ట్రంలో 70శాతం కరువు మండలాలున్నాయి. వర్షాలు పడే పరిస్థితులు లేవు. భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. బడ్జెట్ ఎస్టిమేషన్స్, రివైజ్‌డ్ ఎస్టిమేషన్ ఫిగర్స్ సమానంగా ఇస్తారా? మేమైతే కనీసం convince కావాలి కదా. ప్రభుత్వం వారు మాట్లాడేటప్పుడు వాస్తవాలు మాట్లాడండి దానికి కూడా మేము సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని చెబుతున్నాము.

దాదాపు 456 పాఠశాలల్లో జీరో అటెండెన్స్ ఉంది. పది, ఇరవైమంది పిల్లలున్న పాఠశాలలు అయితే 2774 మాత్రమే ఉన్నాయి. ఉన్నత విద్యకు నిధులు లేవు. ఈ బడ్జెట్‌లో సరస్వతీ దేవికి లక్ష్మీ కటాక్షం లేదు.

తెలంగాణా ఉద్యమంలో యువత ఎంతోమంది త్యాగం చేశారు. అమర వీరులను 454మందిగా చేర్చారు. గౌరవ హోం మంత్రి గారు ఇక్కడున్నారు, ఒక్క రోజులో assessment తీసుకోవచ్చు. శ్రీకాంతాచారి కన్న తండ్రిని మూడు సంవత్సరాల క్రితం పార్లమెంటులో శ్రీమతి సోనియా గాంధీ గారికి కల్పించినప్పుడు ఆమె you do something అంటే, నాయొక్క మూడు మాసాలు జీతం శ్రీకాంతాచారి కుటుంబానికి ఇచ్చాను. ఈ తెలంగాణా ఉద్యమంలో చనిపోయిన పిల్లల కన్నతల్లుల గర్భశోకం ఎలా ఉంటుందో ఆరోజు ఆమె ముఖంలో చూశాను. శ్రీకాంతాచారి రోడ్డుకి నిధులిచ్చాను. నాది చిన్న ప్రయత్నమే కావచ్చు. ప్రభుత్వానికి ఇది పెద్ద సమస్యనే కాదు. మీరు ఇచ్చిన హామీలేంటి? అమరవీరులను ప్రక్కకు పెట్టి 1200మంది కాదు 450మంది అని చెప్పుకుంటే ఎట్లా అధ్యక్షా? పది లక్షల ఆర్థిక సహాయమే కాకుండా, ఒక ఉద్యోగం మరియు ఇల్లు నిర్మించండి.

ఉస్మానియా యూనివర్సిటీకి రూ.238కోట్లు కేటాయించారు. 10.89శాతం నిధులిచ్చారు. అది సరిపోదు. క్రీడలకి మంచిగానే ఇచ్చారు. దానిని నేను అప్రిషియేట్ చేస్తున్నాను. పర్యాటక శాఖకు చాలా నామ మాత్రపు నిధులిచ్చారు. ఇలా ఇస్తే యువత నైపుణ్యం ఏరకంగా సంపాదిస్తుంది?

నైపుణ్యాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? Telangana Skill Development Academyని పెట్టండి. దానిలో నైపుణ్యం సంపాదించేటట్లుగా చేయండి. అవన్నీ చెప్పకుండా మొత్తం బడ్జెట్ రూ.1,15,689కోట్లు పెట్టామని అంటున్నారు.

ఇప్పుడు ఎలక్ట్రిసిటీ యాక్ట్‌ని మార్పు చేసే కార్యక్రమం చేస్తున్నారు. ఎందుకంటే, కేంద్ర ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలు ఇచ్చింది. తప్పనిసరిగా 6,800మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తే, కొంత రేషియోగా రెనెవబుల్ విద్యుత్ చేయాల్సి ఉంటుంది. దానికి బడ్జెట్ కావాలి, అది కూడా చూపించలేదు. 6,800మెగావాట్లకి కేంద్ర ప్రభుత్వ కొత్త నియమ నిబంధనలు సరిపోతున్నాయా? లేదా? దయచేసి మీరే వెరిఫై చేసుకోండి. బ్యాలన్సింగ్ చేసి చూపించాల్సిన అవసరం ఉంది. దానికి అధికారులు తలలు పట్టుకుంటున్నారు. దాదాపుగా 800, 900మెగావాట్లు బ్యాలెన్స్ చేయాల్సిన అవసరం ఉంది. అప్పుడే మీకు అనుమతులు వస్తాయి. దానికి ఏరకంగా చేస్తారు. అలాంటి కార్యక్రమాలు చేయండి.

ఆరోగ్య రంగాన్ని చూస్తే, ఎన్నికల్లో హెలికాప్టర్‌లో మెబైల్ టెలీ సర్వీసెస్ ఇస్తామని చెప్పారు. మా ఏజెన్సీ ప్రాంతంలో అనేక ఇబ్బందులున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకి బడ్జెట్ నామ మాత్రంగా ఉంది.

**1.40 మ.** శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ఈ బడ్జెట్‌లో ఏజెన్సీ ఏరియాలలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకి కేటాయింపు నామమాత్రంగా ఉంది. వీటిని బలోపేతం చేసే కార్యక్రమాలు ఎక్కడ చేసారు? ఆరోగ్యశ్రీ ఏ రకంగా అమలు చేస్తున్నారు? ఏమైనా లోపాలు, లొసుగులు ఉంటే కంట్రోల్ చెయ్యండి. చర్యలు చేపట్టండి. నామమాత్రపు నిధులిచ్చి, ఆరోగ్య శాఖను బలోపేతం చేస్తామని చెప్పుకుంటే ఎలా అధ్యక్షా? మిషన్ కాకతీయ. ఇది మంచి కార్యక్రమమే. మేము స్వాగతిస్తున్నాము. కాదనటం లేదు. కాకపోతే కొత్త పేరు పెట్టారు. గతంలో ఏమీ జరగలేదు, పట్టించుకోలేదు అని చెప్పడం అన్యాయం. నేను ఇదే సందర్భంలో ఒక తెలంగాణ బిడ్డగా, నవ తెలంగాణ నిర్మాణంలో పాలుపంచుకుంటూ, నాకు వచ్చే ఒకనెల జీతాన్ని నా ఊరి చెరువు రిపేర్లకి గాని, గుర్రపు డెక్కను తీసివేయడానికి గాని, నా ఊరి చెరువు బాగుపడడానికి అందచేస్తున్నానని ప్రకటిస్తున్నాను. మన ఊరు, మన ప్రణాళిక అని పెట్టారు. ఇందులో ఎక్కడ ఉంది అధ్యక్షా? సర్వేలు చేసారు. ఎంత డబ్బు ఖర్చయింది?

అలాగే మిషన్ కాకతీయ అంటే MK దానిని MKT అంటే మిషన్ కబ్జాల తొలగింపు. అనేది కూడా అనుబంధంగా ఉంటే, అప్పుడు మీరు కొత్తగా పన్నులు వెయ్యక్కర్లేదు. త్వరలో ప్రజలకు కరెంటు షాక్ ఇవ్వడానికి రెడీ అవుతున్నారు. Discom వారు ప్రపోజల్స్‌తో సిద్దంగా ఉన్నారు. మీరు ఇచ్చినటువంటి రెవిన్యూ రూ.3,200కోట్లు తేడా చూపిస్తున్నది. రూ.1889కోట్ల పన్ను పోటుకి సిద్దంగా ఉంది. మేము కొత్త పన్నులు ఏవీ విధించం అని చెబుతున్నారు. కాని ఈ బడ్జెట్ సమావేశాల తరువాత చార్జీల పెంపుమీద ERC ఇప్పటికే చర్చలు జరుపుతున్నది. మీరు కొత్తగా పన్నులు వేసే అవసరం ఉండదు అని చెబుతున్నాము. అక్రమ మైనింగ్ అరికట్టండి. డబ్బులు వస్తాయి. అక్రమ ఇసుక రవాణా ఆపండి. ప్రభుత్వానికి చాలా ఆదాయం లభిస్తుంది. ఫిలింనగర్ సొసైటీల మీద గట్టిగా దృష్టి పెట్టి, వయోలేషన్స్ ఉన్న చోట్ల పెనాల్టిలు వేయండి. ఎనిమిది నుంచి పదివేల కోట్ల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉంది. నాలాల కబ్జాలని అరికట్టండి. అలాగే మా ఖమ్మం పట్టణంలో లక్కారం చెరువు కబ్జాకి గురయింది. నేను కంప్లయిట్ ఇచ్చిన మీదట, చర్యలు చేపట్టడం జరిగింది. ఏడున్నర ఎకరాల విలువైన స్థలం అది. దాని విలువ వంద కోట్లకి పైనే. నేను ఇంతకు ముందు చెప్పినట్లు మిషన్ కబ్జాల తొలగింపు కార్యక్రమం చేపట్టండి. ఆ రకంగా మీరు చేసినట్లయితే పన్నులు వేసే అవసరమే ఉండదు. మా సలహాలు తీసుకోండి. అపోజిషన్ అంటే కేవలం విమర్శించుకోవడమే కాదు. అందరం తెలంగాణ బిడ్డలమే. మీకంటే ఎక్కువగా తెలంగాణ రావాలని కోరుకున్నాం. ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నాము. నేను MLC పదవికి రాజీనామా చేసి, ఖమ్మం నడిరోడ్డుమీద నిరాహార దీక్షచేసాను అధ్యక్షా.

ఇరిగేషన్ గురించి చెప్పుకోవలసి వస్తే ముందుగా ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు. దాని డిజైన్ మారుస్తున్నారు. మరి పోలవరం ఏం పాపం చేసింది అధ్యక్షా. అక్కడి ప్రజలు గగ్గోలు ఎత్తుతున్నారు. ఆ డిజైన్‌లో మార్పు చెయ్యండి, భద్రాచలం దేవాలయం మునిగిపోతుంది, ఏడు మండలాలలో ముంపు నివారించవచ్చు, బ్యారేజీలు కట్టండి అని ప్రజలు విన్నవించుకుంటుంటే, అక్కడ ఎందుకు జాయింట్ సర్వే చెయ్యరు? కేంద్ర ప్రభుత్వం, జాతీయ ప్రాజెక్టు, పక్క రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రిగారు, ఈ రాష్ట్రప్రభుత్వం ముగ్గురు కలిసి ఎందుకు జాయింట్ సర్వే చెయ్యరు? మమ్మల్ని ముంచి, పోలవరం కడతారా? ఖమ్మం జిల్లా ఈ రకంగా అన్యాయమైపోవాలా? ఎగువ సీలేరు పోయింది, ఇందిరా సాగర్ పోయింది. మా హక్కులు కాలరాసే ప్రయత్నం ఇది. మమ్మల్ని ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకి రావాలి. నాగార్జున సాగర్ టెయిల్ ప్రాజెక్ట్, దుమ్ముగూడెం నిరుపయోగ మైన ప్రాజెక్టుగా మారింది. అప్పుడు కూడా నేను కంప్లయింట్ చేసాను. ప్రాజెక్ట్. కంట్రాక్టర్ మేము రూ.732 కోట్ల పనులు చెసామని బిల్లులు పెట్టారు. మొబిలైజేషన్ అడ్వాన్సు క్రింద రూ.430 కోట్లు ఇచ్చారు. ఈ లోపాలన్నీ మీరు సరిచెయ్యండి. మరమ్మత్తులలో కుంభకోణం జరిగింది. బ్లాక్ లిస్ట్‌లో ఉండి, జైలుకి పోవలసిన కంట్రాక్టర్లు దొడ్డిదారిన వచ్చి, పనులు చేయించుకుంటున్నారు. తెలంగాణని వ్యతిరేకించిన వారు, విజిలెన్సు కేసులు పెండింగ్‌లో ఉన్నవారు కూడా నిరాటంకంగా పనులు చేయించుకుంటున్నారు. ఈ రకంగా ఆదాయం మరియు వ్యయం మధ్యన వ్యత్యాసం చాలా ఉన్నది.

అలాగే మహిళా సంక్షేమం. వారి భద్రత కోసం కొత్తగా She Teams ని ఏర్పాటు చేసారు. సంతోషం. కాని క్లబ్బులు యధేచ్ఛగా నిర్వహించబడుతున్నాయి. అలాంటి వాటి మీద దాడులు జరిపి, అనుమతులు రద్దు చెయ్యండి. నొవాటెల్ హోటల్ వారు Play Boy Club నిర్వహిస్తున్నారు. ఎవరి హయాంలో దానికి అనుమతులు ఇచ్చినా, తక్షణం దానిని రద్దు చెయ్యండి. ప్రజలు ఏమనుకుంటారు? ఎలాంటి మెస్సేజ్ పోతుంది జనంలోకి? కొంచెం ఆలోచించండి.

రోడ్లు రహదారుల అభివృద్ధి కోసం మంచి కార్యక్రమాలు చేపట్టారు. నిధులు కూడా కేటాయించారు. సంతోషం. మా జిల్లా నుంచి ఈ శాఖకు మంత్రివర్యులు అయినారు. మాజీముఖ్యమంత్రిగారి కుమారుడు ఒక్కరే ఒరిజినల్ టి.ఆర్.ఎస్. పార్టీ నుంచి గెలిచారు. సరే ఆ వివరాల లోతుల్లోకి నేను వెళ్లను. మంత్రిగారు చాలా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇది ప్రజా సంరక్షణ బడ్జెట్ అధ్యక్షా. కొన్నికొన్ని విషయాలు తప్పకుండా అభినందించాలి. పోలీస్ స్టేషన్ల నిర్వహణలో ఎన్నో కొత్త మార్పులు తీసుకువచ్చారు. I Welcom it. ప్రతి పోలీస్ స్టేషన్‌కి వనరులు సమకూర్చారు. అలాగే లంచాలు, వగైరా వాటిమీద నిఘా పెట్టండి. అనేక సైబర్ నేరాలు జరుగుతున్నాయి. గౌరవ హోం శాఖ మంత్రిగారు రిప్లై కూడా ఇచ్చారు. కాని మీరు ఇచ్చిన హామీలను అమలుపరచే విధంగా ఈ బడ్జెట్ లేదు అధ్యక్షా.

చివరగా ఒక్కమాట. బంగారు తెలంగాణ అంటున్నారు. మంచిదే. కాని ఆశల పల్లకిలో, హెలీకాప్టర్‌లో నడుస్తున్నటువంటి బడ్జెట్ ఇది. భూమి మీదకు దిగి, తాగునీరు లేని ప్రజలను, అర్థాకలితో ఉన్న ప్రజలను చూడండి. కట్టుకోవడానికి బట్టలు లేకుండా, గుడిసెలలో ఇబ్బందులు పడుతున్న ప్రజలను చూడండి. ఉద్యోగాల

కోసం పాదయాత్రలు చేస్తున్న ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటి విద్యార్థులను చూడండి. అలాగే ఉద్యోగస్థులకి PRC బ్రహ్మాండంగా ప్రకటించి, యిలకి బాండ్లు ఇస్తారట. మేము 32% ఇచ్చాము, మీరు 43% ఇచ్చారు. మంచిదే. కావి బకాయిలు అకౌంట్‌లో వేస్తామని మాటిచ్చి, బాండ్లు ఇస్తామంటే ఎవరికి కావాలి? అలాగే వారికి హెల్త్ కార్డులు ఇచ్చారు. కాని వాటిని ఏ కార్పొరేట్ హాస్పిటల్ ఆక్సెప్ట్ చెయ్యడం లేదు. ఉద్యోగస్తులంతా సకల జనుల సమ్మెలో పాల్గొన్నారు. అధ్యక్షా, మీరు ఆ సమ్మెని లీడ్ చేసినటువంటి వ్యక్తి. ఇవన్నీ వాస్తవాలు. కాదంటే చెప్పమనండి. నేను చెప్పింది తప్పయితే ఉపసంహరించుకుంటాను. రాబోయే రోజులలో కరెంటు షాకులివ్వడమో, మంచినీరు లేకుండా చేయడమో, లేక దాని కోసం అయిదు కిలోమీటర్లు వెళ్లే పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోండి. ఇది అప్పుల తెలంగాణ కాకూడదు, లేకపోతే నేను అనకూడదు కాని, మన స్థానాలు తారుమారు అయ్యే పరిస్థితి వస్తుంది. నాకిచ్చినటువంటి అవకాశానికి ధన్యవాదాలు చెబుతూ ముగిస్తున్నాను, జైహింద్.

మిస్టర్ ఛైర్మన్: మార్చి 18, ఉదయం పది గంటలకు తిరిగి సమావేశం అయ్యేందుకు సభను వాయిదా వేయడమైంది.

(The House, then adjourned at 1.50p.m. to meet again at 10.00 a.m. on Wednesday, the 18th March, 2015)

* * *

“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”